ప్రతి నిత్యం తాజా సమాచారంతో నిజాలు నిగ్గు తేలుస్తూ, సమకాలీన అంశాలను విశ్లేషిస్తూ ముస్తాబయి మీ ముందుకు వస్తున్న అక్షరం తెలుగు దినపత్రిక

ప్రకటనలకు (అడ్వర్టైస్‌మెంట్) కొరకు సంప్రదించండి

Publisher&Editor: 9391690609,Office :7893003409

aksharamtsnews@gmail.com https//www.facebook.com/aksharamnewspaper/

www.aksharamtelugudaily.com

సుఖ

అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

శనివారం 27 ఏప్రిల్ 2024 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా

పేజీలు : 12 సంపుటి : 07 సంచిక : 36 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

CIRCULATED BY : ADILABAD,, ASIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

ట్రిలియన్ డాలర్లకు తెలంగాణ ఆర్థికం

జహీరాబాద్‌కు ఫార్మా సిటీ తెస్తాం..

ఉద్యోగాలు ఇస్తాం : రేవంత్

నాడు తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ 25 లక్షల ఇందిరమ్మ ఇళ్లు ఇస్తే ఆ ఇళ్లు డబ్బాలు అన్న కేసీఆర్ ఇన్నేళ్లలో ఇచ్చిన డబుల్ బెడ్రూంలు ఎన్ని అని ప్రశ్నించారు. కేసీఆర్ తన బిడ్డ కోసం బీజేపీని గెలిపించాలనుకుంటున్నారని.. నరేంద్ర మోదీ ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వస్తే రిజర్వేషన్లు రద్దు చేస్తుందని హెచ్చరించారు. మోదీ, అమిత్ షాలు కలిసి రిజర్వేషన్లను రద్దు చేయాలని నిర్ణయించుకున్నారన్నారు. రిజర్వేషన్ల రద్దు బీజేపీ విధానం అన్నారు.

సంగారెడ్డి, ఏప్రిల్ 27 (అక్షరం న్యూస్)

సంగారెడ్డి జిల్లాలో కాంగ్రెస్ ప్రచార సభకు సీఎం రేవంత్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూకాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది అంటే అది కార్యకర్తల కష్టం గొప్పతనమే అని కొనియాడారు. భుజం కాయలు కాసేలా కార్యకర్తలు పార్టీ జెండాను మోశారన్నారు. తెలంగాణ రాష్ట్రం ఇస్తే ఆంధ్రాలో రాజకీయంగా నష్టపోతామని తెలిసినా సోనియాగాంధీ తెలంగాణ ఇచ్చారని రేవంత్ రెడ్డి అన్నారు. సోనియమ్మ రాష్ట్రాన్ని ఇచ్చిన తర్వాత పదేళ్లు కేసీఆర్ చేతుల్లో తెలంగాణ కూరుకుపోయిందన్నారు.

తెలంగాణ వస్తే ఉద్యోగాలు వస్తాయని రాష్ట్ర యువత ఉద్యమం చేసిందని ఈ పదేళ్లలో కేసీఆర్ ఏనాడూ పేదల ఉద్యోగాల గురించి పట్టించుకోలేదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే ఎల్బీ స్టేడియంలో 25వేల మందికి నియామక పత్రాలు ఇచ్చామన్నారు. జహీరాబాద్‌కు ఫార్మా సిటీని తీసుకువచ్చి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తామన్నారు. సోనియా గాంధీ ఆరు గ్యారెంటీలు ఇచ్చారని మనం అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే ఐదు గ్యారెంటీలను అమలు చేశామన్నారు.

బీఆర్ఎస్‌ను దెబ్బతీసేందుకు బీజేపీ, కాంగ్రెస్ కుట్ర

మహబూబ్‌నగర్, ఏప్రిల్ 27 (అక్షరం న్యూస్)

రెండు జాతీయ పార్టీలు ఏకమై ప్రాంతీయ పార్టీ బీఆర్ఎస్‌ను దెబ్బతీసేందుకు కుట్ర జరుగుతుందని కేసీఆర్ మండిపడ్డారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో జరిగిన రోడ్‌షోలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 'ఇవాళ బీజేపోడు వస్తడు.

మంత్రి కొండా సురేఖకు ఈసీ వార్నింగ్..

హైదరాబాద్, ఏప్రిల్ 27 (అక్షరం న్యూస్)

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై మంత్రి కొండా సురేఖ చేసిన వ్యాఖ్యలను కేంద్ర ఎన్నికల కమిషన్ తీవ్రంగా తప్పుపట్టింది. కొండా సురేఖ ఎన్నికల నియామవళిని ఉల్లంఘించారని ఈసీ పేర్కొంది. ఎన్నికల కోడ్ ముగిసే వరకు జాగ్రత్తగా మాట్లాడాలని కొండా సురేఖను హెచ్చరించింది. ఇతర పార్టీలను, నేతలు విమర్శించేటప్పుడు కాంగ్రెస్ పార్టీ స్టార్ క్యాంపెయినర్‌గా, మంత్రిగా మరింత బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఈసీ స్పష్టం చేసింది. ఈనెల 1న వరంగల్‌లో మీడియా సమావేశంలో కొండా సురేఖ మాట్లాడుతూ.. అధికారం లేకనే కేసీఆర్, కేటీఆర్ కొత్త డ్రామాలకు తెర తీశారని పేర్కొన్నారు. కేటీఆర్ ఫోన్ ట్యాపింగ్‌లతో ఎంతోమంది హీరోయిన్లను బ్లాక్ మెయిల్ చేశాడని మంత్రి కొండా సురేఖ ఆరోపించారు. ఎంతో మంది అధికారులను బలిచేసి వారు ఉద్యోగాలు కోల్పోయి జైలుకు వెళ్లేలా చేశారని అన్నారు. ఎన్నికలు దగ్గరకు వస్తున్నాయని అందువల్లే కేసీఆర్ ఫాంహౌస్ నుంచి బయటకు వచ్చాడే తప్పా, రాష్ట్రం సర్వనాశనం అయిపోతున్న ఏనాడు బయటకు రాలేదని ఆమె విమర్శించారు. మంత్రి కొండా సురేఖ కేటీఆర్, బీఆర్ఎస్‌పై చేసిన ఆరోపణలపై ఆ పార్టీ నేతలు కర్నె ప్రభాకర్, దాసోజు శ్రవణ్ ఇసి ఫిర్యాదు చేశారు. దీనికి స్పందించిన ఎన్నికల కమిషన్%ఠ% మంత్రి కొండా సురేఖ చేసిన వ్యాఖ్యలను పరిశీలించిన ఆమెకు హెచ్చరికలు జారీ చేసింది. ఇలాంటి నిరాధార ఆరోపణలు ప్రతిపక్ష పార్టీ, నేత ప్రతిష్టకు భంగం కలిగించేలా, ఎన్నికల ప్రక్రియకు అంతరాయంగా ఉన్నాయని ఈసీ వెల్లడించింది. ఇది ఎన్నికల కోడ్ ఉల్లంఘనేనని, ఇక ముందు జాగ్రత్తగా ఉండాలని మంత్రిని ఇసి హెచ్చరించింది.

కరీంనగర్ లో 20 మంది అభ్యర్థుల నామినేషన్ల తిరస్కరణ

కరీంనగర్, ఏప్రిల్ 27 (అక్షరం న్యూస్)

కరీంనగర్ పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో అభ్యర్థులు దాఖలు చేసిన నామినేషన్ల పరిశీలన ప్రక్రియ శుక్రవారం పూర్తైంది. కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో అభ్యర్థులు, వారి తరఫున హాజరైన ప్రతినిధుల ముందు ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, పార్లమెంట్ ఎన్నికల సాధారణ పరిశీలకులు, ఐఏఎస్ అధికారి అమిత్ కటారియా నామినేషన్ పత్రాలను క్షుణ్ణంగా పరిశీలించారు. కాగా, పార్లమెంటు స్థానానికి మొత్తం 53 మంది అభ్యర్థులు 94 నామినేషన్లు దాఖలు చేశారు. అందులో వివరాలు సరిగా లేని 20 మంది నామినేషన్లను తిరస్కరించినట్లు జిల్లా కలెక్టర్ వెల్లడించారు. 33 మంది అభ్యర్థుల నామినేషన్లను ఆమోదించినట్లు పేర్కొన్నారు. తిరస్కరణకు గురైన అభ్యర్థులకు సంబంధించిన సెక్యూరిటీ డిపాజిట్ అమౌంట్ ను తిరిగి చెల్లిస్తామని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఎందుకు నామినేషన్ తిరస్కరణకు గురైందో అందుకు సంబంధించిన వివరాలను కూడా అభ్యర్థులకు అందిస్తామని పేర్కొన్నారు. ఈ నెల 29వ తేదీ వరకు ఎవరైనా అభ్యర్థులు నామినేషన్ ఉపసంహరించుకునే అవకాశం ఉందని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి వెల్లడించారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల ప్రకారం శనివారం, ఆదివారం సెలవు ఉంటుందని%ఠ% సోమవారం ఉదయం నుంచి మధ్యాహ్నం మూడు గంటల్లోగా నామినేషన్లను అభ్యర్థులు ఉపసంహరించుకోవచ్చని పేర్కొన్నారు.

ఫోన్ ట్యాపింగ్ కేసులో కొనసాగుతున్న విచారణ

హైదరాబాద్ సీపీ కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి

హైదరాబాద్, ఏప్రిల్ 27 (అక్షరం న్యూస్)

ఫోన్ ట్యాపింగ్ కేసులో చాలా సీరియస్‌గా దర్యాప్తు చేస్తున్నామని హైదరాబాద్ సీపీ కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఇవాళ ఆయన మీడియాతో మాట్లాడుతూ.. కేసులో కీలక నిందితుడైన అప్పటి ఇంటలిజెన్స్ చీఫ్ ప్రభాకర్ రావును పట్టుకోవడం లేదనే వాదన తప్పు అని ఆయన తెలిపారు. ప్రభాకర్‌ను ఇండియాకు రప్పించే యత్నం చేస్తున్నామని స్పష్టం చేశారు. అదేవిధంగా ప్రభాకర్ రావుపై రెడ్ కార్నర్ నోటీసులు ఇవ్వలేదని, లుక్ అవుట్ నోటీసులు మాత్రం జారీ చేశామని వెల్లడించారు. ఫోన్ ట్యాపింగ్ కేసు విషయంలో అంతర్జాతీయ దర్యాప్తు సంస్థ ఇంటర్‌పోల్‌ను సంప్రదించలేదని సీపీ క్లారిటీ ఇచ్చారు. ట్యాపింగ్ ఏ స్థాయిలో జరిగిందనే విషయం త్వరలోనే తేలుస్తామన్నారు. సమయం వచ్చినప్పుడు కేసుకు సంబంధం ఉన్న రాజకీయ నాయకుల వ్యవహారంపై కూడా స్పందిస్తామని సీపీ శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు.

రాజీనామాతో రెడీ

గన్ పార్క్‌కు వచ్చిన హరీశ్‌రావు

హైదరాబాద్, ఏప్రిల్ 27 (అక్షరం న్యూస్)

బీఆర్ఎస్ కీలక నేత, మాజీ మంత్రి హరీశ్ రావు తన రాజీనామా పత్రంతో ఇవాళ ఉదయం హైదరాబాదులోని గన్ పార్క్ కు చేరుకున్నారు. రైతుల రుణమాఫీపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని హరీశ్ రావు సవాల్ చేసిన విషయం తెలిసిందే. రైతు రుణమాఫీపై నేతలు సవాళ్లు, ప్రతిసవాళ్లు విసురుకున్నారు. ఆగస్టు 15 లోగా రైతుల రుణాలు (రూ.2 లక్షల లోపు) మాఫీ చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. దీనిపై హరీశ్ రావు స్పందిస్తూ.. ఈ హామీ నిలబెట్టుకుంటే తాను ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తానని, రుణమాఫీ చేయకుంటే ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేస్తారా అంటూ ఛాలెంజ్ చేశారు. ఈ ఛాలెంజ్ కు రేవంత్ రెడ్డి కౌంటర్ ఇస్తూ.. రాజీనామా పత్రం జేబులో పెట్టుకుని తిరగాలంటూ హరీశ్ రావుకు సూచించారు.

ఈ విషయంపై గన్ పార్కు వద్ద తేల్చుకుందాం, రాజీనామా లేఖతో రావాలని హరీశ్ రావు సీఎం రేవంత్ రెడ్డికి సవాల్ విసిరారు. ఇందులో భాగంగా శుక్రవారం ఉదయం తన రాజీనామా పత్రంతో హరీశ్ రావు గన్ పార్క్ కు చేరుకున్నారు. ఆయన వెంట తలసాని శ్రీనివాస్ యాదవ్ కూడా ఉన్నారు. మాజీ మంత్రికి మద్దతుగా భారీ సంఖ్యలో

భయంతో మోదీ వణుకుతున్నారు!

స్టేజీపైనే కన్నీళ్లు కూడా పెడతారేమో

ప్రధానిపై రాహుల్‌గాంధీ సంచలన వ్యాఖ్యలు

తాము అధికారంలోకి వస్తే..'అగ్నివీర్' రద్దు, జీఎస్టీలో మార్పులు చేస్తామని హామీ

ట్రిలియన్ డాలర్లకు తెలంగాణ ఆర్థికం

2047 నాటికి చేరుకుందంటున్న సీఐఐ తెలంగాణ చైర్మన్ సాయి డీ ప్రసాద్

హైదరాబాద్, ఏప్రిల్ 26: తెలంగాణ రాష్ట్రం అన్ని విభాగాల్లోనూ రాణిస్తున్నది. ఐటీ, ఫార్మా, వ్యవసాయ రంగంలో అంచనాలకుమించి రాణిస్తున్న రాష్ట్రం..అటు ఆర్థికంలోనూ పెద్ద రాష్ట్రాలను తలదన్నేలా దూసుకుపోతున్నది. ఇదే క్రమంలో 2047 నాటికి రాష్ట్ర ఆర్థిక రంగం ట్రిలియన్ డాలర్లు లేదా రూ.85 లక్షల కోట్లకు చేరుకునే అవకాశాలున్నాయని భారత పరిశ్రమల సమాఖ్య(సీఐఐ) తెలంగాణ చైర్మన్ సాయి డీ ప్రసాద్ తెలిపారు. 2023-24 ఆర్థిక సంవత్సరంలో రూ.14.49 లక్షల కోట్ల స్థాయిలో ఉన్నదన్నారు. నూతన రాష్ట్రం ఏర్పడినప్పుడు రూ.5 లక్షల కోట్లుగా ఉన్న రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ..సరాసరి 10 శాతం వృద్ధిని సాధించిందని ఆయన చెప్పారు. ఈ లక్ష్యానికి చేరుకోవాలంటే పెట్టుబడులు, ఉద్యోగ కల్పన, హెల్త్‌కేర్, సంక్షేమ పథకాలపై ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఉన్నదన్నారు. ఆర్థిక ఇబ్బందులతో మూతపడుతున్న ఎంఎస్ఎంఈలను ఆదుకోవడానికి ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేస్తున్నట్లు, ఇందుకోసం ప్రత్యేక కమిటీని సైతం ఏర్పాటు చేయబోతున్నట్లు ప్రకటించారు. ఈ విషయంపై రాష్ట్ర ప్రభుత్వంతో కూడా చర్చలు జరిపినట్లు తెలిపారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయలపై మరింత ప్రచారం చేయాల్సిన అవసరం ఉన్నదని, అప్పుడే దేశవ్యాప్తంగా రాష్ట్రానికి ప్రత్యేక గుర్తింపు రానున్నదన్నారు. అలాగే వ్యవసాయ రంగంతోపాటు తయారీ, ఇన్‌ఫ్రా, రియల్ ఎస్టేట్, విద్యా, టూరిజం రంగాలను ప్రోత్సహించడానికి పలు చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు.

వచ్చే ఏడాది వృద్ధి 6.5 శాతమే

వచ్చే ఏడాది భారత వృద్ధి 6.5 శాతానికి పరిమితం కానున్నదని సీఐఐ అంచనావేస్తున్నది. ఈ ఏడాదిలో 6.8 శాతంగా ఉంటుందని అంచనా వేసిన..సీఐఐ ఆ మరుసటి ఏడాది మాత్రం వృద్ధిలో కోత విధించింది. ప్రపంచ దేశాల ఆర్థిక పరిస్థితులు నిరాశాజనకంగా ఉండటం ఇందుకు కారణమని వెల్లడించింది. ఈ కార్యక్రమంలో సీఐఐ వైస్ చైర్మన్ ఆర్ఎస్ రెడ్డి మాట్లాడుతూ..ప్రస్తుతం సీఐఐ తెలంగాణలో 300 మంది సభ్యులు ఉన్నారని, ఈ ఏడాది మరో 50 మందిని చేర్చుకుంటున్నట్లు చెప్పారు.

భయంతో మోదీ వణుకుతున్నారు!

బెంగళూరు/బళ్లారి, ఏప్రిల్ 26): ఇటీవల మోదీ ప్రసంగాలను గమనిస్తే ఆయన భయంతో వణుకుతున్నట్లుందని, రాబోయే రోజుల్లో ఆయన స్టేజీపైనే కన్నీళ్లు కూడా పెడతారేమోనంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. శుక్రవారం కర్ణాటక రాష్ట్రంలోని విజయపురలో జరిగిన ఎన్నికల ప్రచార సభలో ఆయన ప్రసంగించారు. ప్రస్తుతం దేశంలో పేదరికం, నిరుద్యోగం, ధరల పెరుగుదల వంటి ప్రధాన సమస్యలు ఉన్నాయని చెప్పారు. మోదీ తన మాటలతో వాటినుంచి ప్రజల దృష్టిని మళ్లిస్తున్నారని ఆరోపించారు.

'కొన్నిసార్లు చైనా, పాకిస్థాన్ అంటారు. కొన్నిసార్లు పళ్లేలు కొట్టి శబ్దం చేయమంటారు. ఇంకోసారి మీ మొబైల్ ఫోన్లలో టార్చ్‌లైట్ ఆన్ చేయమని అడుగుతారు' అని రాహుల్ ధ్వజమెత్తారు. కాంగ్రెస్ మాత్రమే నిరుద్యోగాన్ని రూపుమాపగలదని, ధరల పెరుగుదలను అరికట్టగలదని, ప్రజలకు తమ వంతు వాటా ఇవ్వగలదని ఆయన స్పష్టం చేశారు. మోదీ హయాంలో నిరుద్యోగం కొవిడ్ వ్యాపించినట్లు పెరిగిపోయిందన్నారు. తమ పార్టీ అధికారంలోకి వస్తే అగ్నివీర్ పథకాన్ని రద్దు చేస్తామని యువతకు రాహుల్ హామీ ఇచ్చారు. దేశ చరిత్రలో మొదటిసారిగా ఒక పార్టీ, ఒక వ్యక్తి రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని నాశనం చేయాలని చూస్తున్నారని రాహుల్ ఆరోపించారు.

శ్రీమంతుల సొమ్మును రైతులకు పంచుతాం

ప్రధాని మోదీ శ్రీమంతులకు ఇచ్చిన సొమ్మును రైతులకు పంచడమే తమ పథకమని రాహుల్ అన్నారు. గడిచిన పదేళ్లలో బిలియనీర్లకు మాత్రమే మోదీ మద్దతు ఇచ్చి పోషించారని విమర్శించారు. అదానీకి పెద్ద ప్రాజెక్టులు కట్టబెట్టారని, పేదలకు ఏమిచ్చారని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం కర్ణాటకలో ఇచ్చిన ఐదు గ్యారంటీలతో పేదలకు ఎంతో ప్రయోజనం చేకూరుతోందని చెప్పారు.

బీజేపీ చెంబు పార్టీ: రాహుల్

బీజేపీ అంటే భారతీయ చెంబు పార్టీ అని, కరువు సాయంగా కర్ణాటకకు రూ.18వేల కోట్లు రావాల్సి ఉండగా, ఆ రాష్ట్రానికి ఖాళీ చెంబు మాత్రమే దక్కిందని రాహుల్ గాంధీ విమర్శించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన బళ్లారి మున్సిపల్ కాలేజీ మైదానంలో శుక్రవారం జరిగిన బహిరంగ సభలో ప్రసంగించారు. 'దేశ సంపదను తమకు అనుకూలమైన 22మంది సంపన్నులకు బీజేపీ పంచింది.పూర్వం రాజులు వారి సామ్రాజ్యాన్ని ఇష్టారాజ్యంగా పరిపాలించారు. అలాంటి వారినుంచి దేశాన్ని రక్షించుకునేందుకు కాంగ్రెస్ పోరాడు తోంది" అని ఆయన పేర్కొన్నారు. తాము అధికారంలోకి రాగానే దేశంలో పేదల జాబితాను తయారు చేసి, ప్రతి ఒక్కరి ఖాతాలో ఏడాదికి రూ.లక్ష వేస్తామని, రైతుల రుణాలను మాఫీ చేస్తామని చెప్పారు.

బీఆర్ఎస్‌ను దెబ్బతీసేందుకు

బీజేపీ, కాంగ్రెస్ కుట్ర

కాంగ్రెసోడు వస్తడు. బీఆర్ఎస్‌కు బీజేపీ బీ-టీమ్ అంటడు. వాడువీనికి.. వీనికి వాడు అంటడు. కానీ, మొన్న భోనగిరిలో ఏం జరిగింది ? భోనగిరి మున్సిపాలిటీలో బీజేపీ, కాంగ్రెస్ ఇద్దరు కలిసి బీఆర్ఎస్ మున్సిపల్‌ను తీసేసి ఇవాళ కాంగ్రెస్ మున్సిపల్ చైర్మన్, బీజేపీ వైస్ చైర్మన్ ఇది జరుగుతున్నది. ఈ రెండు పార్టీలు ఏకమై ప్రాంతీయ పార్టీని దెబ్బతీసి ఇక్కడ ప్రాబల్యం పెంచుకునే ప్రయత్నం చేస్తున్నరు. ఈ ముఖ్యమంత్రిని హామీలు అమలు చేస్తలేవంటే.. కేసీఆర్ గుండ్లపీకి గోళీలు ఆడుకుంట.. కేసీఆర్ నీ పేగులు తీసి మెడలో వేసుకుంట.. నీ ముడ్డిమీదున్న చెడ్డిగుంజుకుంట.. నిన్నుకొంచవోయి చర్లపల్లి జైలులో వేస్తా అంటున్నడు. ఇది మర్యాదనా?' అంటూ ప్రశ్నించారు.

ఒట్ల రాజకీయాలను నమ్ముతారా?

'15 సంవత్సరాలు అన్నం తిన్నమో.. అటుకులు బుక్కినమో అందరం కలిసి కొట్లాడి తెలంగాణ తెచ్చి.. దానికి నాయకత్వం వహించింది నేను. తెలంగాణ కోసం ప్రాణాలు పణంగా పెట్టి తొగవడి పోరాడింది నేను. నన్నుపట్టుకొని ఇన్ని మాటలు మాట్లాడడమా? పది సంవత్సరాల పాలన ఎట్లా ఉండే ? కరెంటు ఎట్ల ఉండే? ఇవాళ వస్తుందా? మరి ఏం దుర్మార్గం ఇది. చేతనైత లేదా? ఒకడు ఏమో, ఒక పార్టీయేమో దేవుడి పేరు చెప్పుకొని ఓట్లు అడుగుతది. ఇంకో పార్టీ ఇవాళ ఏం చేస్తుంది ? దేవుడిపై ఒట్లుపెట్టి ఓట్లు అడుగుతుంది. యాడికిపోతే అడ దేవుడు మొక్కాలి. ముఖ్యమంత్రి పోయి యాదగిరి నర్సన్న మీద ఒట్టు.. జోగులాంబ అమ్మవారి మీద ఒట్టు.. బాసరపోయి సరస్వతి అమ్మవారి మీద ఒట్టు. ఈ ఓట్ల రాజకీయాలను నమ్ముతరా ఎవడైనా? నీకు చేసే దమ్ముంటే అప్పుడే చేయాలి కదా?' అని ప్రశ్నించారు.

నీ అయ్య జాగీరా..?

'మహబూబ్‌నగర్ జిల్లాలో 25-30 ఎకరాలున్న రైతులు హైదరాబాద్‌కు వచ్చి ఆటోలు నడిపారు. గొడగొడ ఏడ్చిర్రు. ఉద్యమం జరిగే సమయంలో నాకే కలిశారు. అలాంటి వారిని ఆదుకోవాలని రైతుబంధు పెట్టాం. ఇవాళ దాన్ని మూడెకరాలకే వేస్తాం. ఐదెకరాలకే వేస్తాం. ఐదెకరాలు దాటితే ఇవ్వం.. నీ అయ్య జాగీరా? రైతులు తెలంగాణ బిడ్డలు కాదా? ఐదెకరాలు ఉన్నోడికి బంద్‌పెడితే.. ఆరో ఎకరమోడు ఎక్కడికి పోవాలి. వాడు ఏమైనా కోటీశ్వరుడు. 25 ఎకరాలు దాటాక బంద్ పెడితాంటే ఒక లెక్క. నేను గ్యారంటీగా చెబుతున్నా.. వీళ్లు రైతుబంధు ఉంచుతరో.. ఊడగొడుతరో నమ్మకం లేదు. రైతుబీమా ఉంటదో.. ఉండదో తెలియదు. అందుకోసం రాబోయే రోజుల్లో రైతాంగం, మన యువత అందరం ఏకమై కులమతాలకు అతీతంగా ఈ ప్రభుత్వం మెడలు వంచాలి. మెడలు వంచాలంటే బీఆర్ఎస్‌కు బలం కావాలి. బీఆర్ఎస్‌కు మీరిచ్చేదే బలం. ఇక్కడ శ్రీనివాస్‌రెడ్డి గెలిస్తే మహబూబ్‌నగర్ బీఆర్ఎస్‌కు బలం వస్తుంది. బీఆర్ఎస్‌కు మీరిచ్చే శక్తి.. మీ శక్తే.. మీకే ఉపయోగపడుతుంది. నేను వచ్చిన ఈ సందర్భంలో అపురూపంగా.. గతంలో నేను వచ్చిన రానటువంటి పద్ధతిలో బ్రహ్మాండంగా ఊరేగింపు తీసి.. అద్భుతమైన సమావేశం పెట్టినందుకు ధన్యవాదాలు తెలుపుతున్న'నన్నారు.

రాజీనామాతో రెడీ

బీఆర్ఎస్ నేతలు గన్ పార్క్ వద్దకు చేరుకున్నారు. దీంతో గన్ పార్క్ వద్ద పెద్ద సంఖ్యలో పోలీసులను మోహరించారు.

ఈసందర్భంగా గన్ పార్క్ లో అమరవీరుల స్థూపానికి హరీశ్ రావు పూలతో నివాళులర్పించారు. అనంతరం తన రాజీనామా లేఖను స్థూపం ముందుంచారు. ఎన్నికల కోడ్ అమలులో ఉండడంతో 144 సెక్షన్ అమలులో ఉందని, నిబంధనల ప్రకారమే తాము ఐదుగురమే ఇక్కడ ఉన్నామని హరీశ్ రావు చెప్పారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి హరీశ్ రావు సవాల్ ను స్వీకరించి రాజీనామా పత్రంతో గన్ పార్క్ వద్దకు వచ్చానని హరీశ్ రావు చెప్పారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేసే విషయంలో రేవంత్ రెడ్డి ప్రజలను మరోసారి మోసం చేయడానికి ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. ఇందుకోసం రేవంత్ రెడ్డి దేవుళ్లను కూడా వాడుకుంటూ, దేవుళ్లపై ప్రమాణం చేస్తున్నారని విమర్శించారు. రుణమాఫీ, ఆరు గ్యారంటీల అమలు విషయంలో ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే రేవంత్ రెడ్డి తన రాజీనామా లేఖతో గన్ పార్కుకు రావాలని ఛాలెంజ్ చేశారు. ఇద్దరి రాజీనామాలను ఇక్కడికి వచ్చిన మేధావులకు అందజేసి వెళదామన్నారు. ఆగస్టు 15 నాటికి హామీలు అమలు చేయకుంటే మీ రాజీనామాను గవర్నర్ కు, చెప్పినట్లే అమలు చేస్తే నా రాజీనామా లేఖను స్పీకర్ కు పంపిద్దామని హరీశ్ రావు చెప్పారు.

గెస్ట్, కాంట్రాక్టు లెక్చరర్ల డెమోను పరిశీలించిన ఐటీడీఏ పి ఓ



భద్రాద్రి కొత్తగూడెం /భద్రాచలం/ ఏప్రిల్ 26/ అక్షరం న్యూస్ : గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నడపబడుతున్న బీఈడీ కాలేజీలో గెస్ట్ మరియు కాంట్రాక్ట్ లెక్చరర్లను అకాడమిక్ ఇయర్ వారి యొక్క పర్ఫార్మెన్స్ పై సమీక్ష వారిని కొనసాగించడానికి డెమో ద్వారా వారి యొక్క బోధనను పరిశీలించడం జరిగిందని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి ప్రతిక్ జైన్ అన్నారు.శుక్రవారం నాడు ఐటీడీఏ కాన్ఫరెన్స్ హాలులో బిఈడి కళాశాలలో పనిచేయుచున్న గెస్ట్ మరియు కాంట్రాక్టు లెక్చరర్ల డెమోను కమిటీ సభ్యుల సమక్షంలో ఆయన పరిశీలించారు. బీఈడీ కళాశాలలో చదువుతున్న విద్యార్థినీ, విద్యార్థుల విద్యాభివృద్ధి కోసం లెక్చరర్లు విద్యార్థులకు వారికి అర్థమయ్యే రీతిలో విద్యాబోధన ఏ విధముగా విద్యార్థులకు బోధిస్తున్నది పరిశీలించడానికి సబ్జెక్టుల వారిగా ఒక్కొక్కరిని పిలిచి వారి యొక్క డేమోను పరిశీలించడం జరిగిందని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని మణెమ్మ, డీఈవో వెంకటేశ్వర చారి, బీఈడీ కళాశాల ప్రిన్సిపాల్ వీరు నాయక్, డైట్ కళాశాల ప్రిన్సిపాల్ భవాని, ఏసీఎంవో రమణయ్య ,ఏ టి డబ్ల్యూ నరసింహారావు, మరియు లెక్చరర్లు పాల్గొన్నారు.

ఘనంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సరెళ్ళ నరేష్ జన్మదిన వేడుకలు.

భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం /ఏప్రిల్ 26 /అక్షరం న్యూస్ : కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సరెళ్ళ నరేష్ జన్మదినం సందర్భంగా మాజీ గ్రంథాలయ చైర్మన్ బోగల శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు నిర్వహించడం జరిగింది. ఈ జన్మదినం వేడుకలకు భద్రాచల శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు హాజరై మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సరెళ్ళ నరేష్ తోదగ్గర ఉండి కేక్ కట్ చేయించి జన్మదిన వేడుకలు నిర్వహించడం జరిగింది.ఈ జన్మదిన వేడుకలలో...

టిపిసిసి సభ్యులు బుడగం శ్రీనివాస్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బలుసు నాగ సతీష్, ఎన్ ఎస్ యు ఐ నియోజకవర్గ అధ్యక్షులు సరెళ్ళ వెంకటేష్, ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షులు రాసమల్ల రాము,కాంగ్రెస్ నాయకులు ఆలీ పాషా, దుద్దుకూరు సాయిబాబా,రాగం సుధాకర్,నర్రా రాము,ఎండి నవాబ్, అన్నెం రామిరెడ్డి,అన్నెం వెంకటేశ్వర రెడ్డి,మహిళా కాంగ్రెస్ పట్టణ అధ్యక్షురాలు వసంతాల రాజేశ్వరి, తుమ్మల రాణి, ఒంపోలు దేవకి,కట్ట కళ్యాణి, రూపా దేవి, పద్మ ప్రియ తదితరులు పాల్గొన్నారు.

అత్యధిక మెజారిటీతో కాంగ్రెస్ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావు ను గెలిపించండి.

బీసీ సంక్షేమ,రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్.

కరీంనగర్/చిగురుమామిడి/ఏప్రిల్ 26(అక్షరం న్యూస్)

అత్యధిక మెజారిటీతో కరీంనగర్ పార్లమెంటు అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావు ను గెలిపించాలని రాష్ట్ర బీసీ సంక్షేమ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కోరారు.కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండల కేంద్రంలోని గాంధీ చౌరస్తాలో స్వీట్ కార్నర్ మీటింగ్ లో మాట్లాడారు.ప్రజల ఆకాంక్షల మేరకు ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికే మహిళల ఉచిత బస్సు ప్రయాణం, ఫ్రీ గ్యాస్, 10 లక్షల ఆరోగ్యశ్రీ, వడ్డీ లేని రుణాలు వంటి పథకాలు అమలు చేసినట్లు తెలిపారు. 10000 అధికారంలో పదేళ్లు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం 7 లక్షల కోట్ల అప్పు చేసిందని తెలిపారు.బిజెపి దేశంలో మతవిద్వేషాలు రెచ్చగొడుతుందని.. 15 లక్షల కోట్ల ప్రజా ధనాన్ని అంబానీ ఆదానులకు మోడీ కట్టబెట్టాలని అన్నారు.రెండు కోట్ల ఉద్యోగాలు ఎక్కడ అని ప్రశ్నించారు.కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఆస్తులు లూటీ చేస్తుదాని మోడీ అనడం సరికాదని అన్నారు.ఇందిరాగాంధీ దేశం కోసం ప్రాణ త్యాగం చేసిన త్యాగమూర్తి అని అన్నారు.హుస్నాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యేగా ప్రతి కార్యకర్తకు అండగా ఉంటానని భరోసా ఇచ్చారు.చిగురుమామిడి మండలం నుంచి అధిక మెజారిటీ ఇచ్చి ఎంపీ అభ్యర్థినీ గెలిపించాలని ఓట్లను కోరారు.ఎంపీ అభ్యర్థి వెలిచాల రాజేశ్వరరావు మాట్లాడుతూ చివరి శ్వాస వరకు ప్రజాసేవలో ఉంటానని గెలిపించి పార్లమెంటుకు పంపించాలని కోరారు. మానకొండూరు ఎమ్మెల్యే కవంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ ఆరు గ్యారంటీలతో ప్రజలకు మేలు జరిగిందన్నారు. భారత కమ్యూనిస్టు పార్టీ కాంగ్రెస్ పార్టీకి తెలిపినందుకు రాష్ట్ర నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు కంది తిరుపతిరెడ్డి, జడ్పీ ఫ్లోర్ లీడర్ గీకురు రవీందర్, దాసరి ప్రవీణ్ కుమార్, కర్ణ కంటి మంజులారెడ్డి,

చిట్టి మల్ల రవీందర్, పోలు స్వప్న,భారతి దేవి, మాచమల్ల రమణయ్య, మల్లికార్జున్ రెడ్డి, సత్యం రెడ్డి, వంశీ, నరేష్,కిషోర్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు , తదితరులు పాల్గొన్నారు.

రైతులకు నాణ్యమైన మొక్కలను అందించాలి

రాష్ట్ర ఉద్యానవన పరిశ్రమ శాఖ సంచాలకులు కే.అశోక్ రెడ్డి

కరీంనగర్/ చిగురుమామిడి/ఏప్రిల్ 26(అక్షరం న్యూస్)

రైతులకు నాణ్యమైన మొక్కలను అందించాలిరాష్ట్ర ఉద్యానవన పరిశ్రమ శాఖ సంచాలకులు కే.అశోక్ రెడ్డి అన్నారు.చిగురుమామిడి మండల కేంద్రంలోని ఆయిల్ ఫామ్ నర్సరీ (లోహియా ఎడిబుల్ ఆయిల్స్ ప్రైవేట్ లిమిటెడ్) ను సందర్శించారు.వారు మాట్లాడుతూ అయిల్ పామ్ మొక్కలకు నీటి కొరత లేకుండా ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టి రైతులకు న్యాయమైన మొక్కలను అందించాలని ఆదేశించారు.పలు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యానవన పరిశ్రమ శాఖ అధికారి బి శ్రీనివాస్ చిగురుమామిడి ఉద్యానవన శాఖ అధికారిని బి మంజువని , లోహియా అధికారి రోహిత్, ఆయిల్ ఫామ్ కన్సల్టెంట్ రంగనాయకులు, మేనేజర్ భరత్ నర్సరీ ఇన్చార్జిలు ఫీల్డ్ ఆఫీసర్లు మ్యాదార వెని ప్రవీణ్ పాల్గొన్నారు.

సదశయా ఫౌండేషన్ ఆధ్వర్యంలో వడదెబ్బ నివారణకు హెూమియో మందు పంపిణి.

పెద్దపల్లి/ కమాన్పూర్/ ఏప్రిల్26/ అక్షరం న్యూస్: మండల కేంద్రంలో శుక్రవారం ఉపాధి హామీ కూలీలకు వడదెబ్బ నివారణకు హెూమియో మందును లయన్స్ క్లబ్ ఆఫ్ కమాన్పూర్, సదాశయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పంపిణీ చేయడం జరిగింది. ఈ హెూమియో మందును గోదావరిఖనికి చెందిన హెూమియో డాక్టర్. రమేష్ బాబు గారి సౌజన్యంతో అందించడం జరుగింది. వడ దెబ్బ తగలకుండా నివారణ లాగా ఒకసారి వేసుకున్నట్లయితే నెల రోజుల వరకు రక్షణ ఉంటుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ కమాన్పూర్ అధ్యక్షుడు సానా రామకృష్ణారెడ్డి, కార్యదర్శి నల్లవెల్లి శంకర్, సదాశయ ఫౌండేషన్ జాతీయ ప్రధాన కార్యదర్శి చోడవరపు లింగమూర్తి, వార్డ్ మెంబర్ గసికంటి అజయ్ పాల్గొన్నారు. వడదెబ్బ నివారణకు హెూమియో మందు పంపిణీ చేసినందుకు ఫీల్డ్ అసిస్టెంట్ మల్యాల కుమార్ పాల్గొని అభినందించారు.

లిటిల్ ఫ్లవర్స్ విద్యార్థినులను అభినందించిన ఐటీడీఏ పీవో

భద్రాద్రి కొత్తగూడెం /భద్రాచలం /ఏప్రిల్ 26/ అక్షరం న్యూస్ : గురువారం ప్రకటించిన జేఈఈ ఫలితాలలో ఉత్తమ ప్రతిభను కనబరిచి ర్యాంకులు సాధించిన లిటిల్ ఫ్లవర్స్ బాలికలను ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి ప్రతీక్ జైన్ శుక్రవారం నాడు తన చాంబర్లో ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా పిఓ మాట్లాడుతూ సాహితీ నిహారికలు భద్రాచలం ఖ్యాతిని పెంచారని కొనియాడారు. ఏజెన్సీలో విద్యని అభ్యసిస్తున్న ప్రతి విద్యార్థి ఉన్నత శిఖరాలను అవరోధించాలని ఆకాంక్షించారు. ఇంటర్ ఫలితాలతో పాటు జేఈఈ ఫలితాలలో కూడా ర్యాంకులు సాధించిన లిటిల్ ఫ్లవర్స్ విద్యాసంస్థలను ఈ సందర్భంగా పిఓ ప్రత్యేకంగా అభినందించారు. భవిష్యత్తులో లిటిల్ ఫ్లవర్స్ విద్యాసంస్థలు మరెన్నో విజయాలను అందుకోవాలని కోరారు. ఏజెన్సీలో విద్యాభివృద్ధి కోసం ఐటిడిఏ అన్ని రకాల సహాయ సహకారాలను అందిస్తుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో లిటిల్ ఫ్లవర్స్ విద్యా సంస్థల డైరెక్టర్ మాగంటి రమేష్ బాబు విద్యార్థినుల తల్లిదండ్రులు తోపాటు కళాశాల అధ్యాపకులు బషీర్ పాల్గొన్నారు



క్రికెట్ బెట్టింగ్ నిర్వహిస్తున్న వ్యక్తి అరెస్టు

సుల్తాన్‌బజార్, ఏప్రిల్ 26 : ఆన్‌లైన్‌లో ఐపీఎల్ క్రికెట్ బెట్టింగ్ నిర్వహిస్తున్న వ్యక్తిని కుల్సుంపురా పోలీసులు అరెస్టు చేశారు. ఎస్ఐ కృష్ణవేణి కథనం ప్రకారం.. కార్వాన్ బంజారావాడికి చెందిన అంబటి శ్రీకాంత్(36) ప్రైవేట్ ఉద్యోగి. కాగా సులువుగా డబ్బు సంపాదించాలనే ఆలోచనతో శుక్రవారం కోల్‌కతాలో జరుగుతున్న కోల్‌కతా నైట్ రైడర్స్, పంజాబ్ కింగ్స్ ఐపీఎల్ మ్యాచ్ బెట్టింగ్‌ను ఆన్‌లైన్‌లో నిర్వహిస్తున్నట్లు అందుకున్న సమాచారం మేరకు పోలీసులు శ్రీకాంత్ ఇంటికి చేరుకున్నారు.

ఆన్‌లైన్‌లో క్రికెట్ బెట్టింగ్ నిర్వహిస్తున్నట్లు గుర్తించారు. పూర్తి స్థాయిలో శ్రీకాంత్‌ను విచారించిన అనంతరం క్రికెట్ బెట్టింగ్ నిర్వహిస్తున్నానని అంగీకరించడంతో అతడ్ని అదుపులోకి తీసుకున్నారు. అతడి వద్ద నుంచి 22 వేల 900 నగదుతో పాటు ఒక ఎంఐ 11 ఎక్స్ మొబైల్‌ను స్వాధీనం చేసుకున్నారు. ఎస్సై ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

నాది ధర్మ పోరాటం

ఈ పోరాటంలో నాదే విజయం..నామ నాగేశ్వరరావు
కార్యకర్తలను కాపాడుకుంటా..
ప్రజలతో ఏకం కావాలి..
కార్యకర్తలే పార్టీ రథసారథులు ..
ములకలపల్లి లో ఉత్సాహంగా జరిగిన రోడ్డు షోలో ఎంపీ అభ్యర్థి నామ నాగేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యే లు మెచ్చా నాగేశ్వరరావు, తాటి వెంకటేశ్వర్లు, రేగా కాంతారావు

ఖమ్మం/ తల్లాడ ఏప్రిల్ 26 (అక్షరంన్యూస్)
ఈ ఎన్నికల్లో ధర్మానికి, అధర్మానికి మధ్య యుద్ధం జరుగుతుందని, ప్రజలు మాత్రం కేసీఆర్ కు మద్దతుగా నిలవాలని నిశ్చయించు కున్నారని బీఆర్ఎస్ ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి నామ నాగేశ్వరరావు పేర్కొ న్నారు .శుక్రవారం సాయంత్రం ములకలపల్లిలో కార్యకర్తల ఉత్సాహ పూరిత వాతావర ణంలో జరిగిన రోడ్ షోలో రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, ,మాజీ ఎమ్మెల్యేలు మెచ్చా నాగేశ్వరావు ,తాటి వెంకటేశ్వర్లు ,భద్రాద్రి కొత్తగూ డెం జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు తో కలిసి నామ నాగేశ్వరరావు రోడ్ షో లో పాల్గొని మాట్లా డారు .కార్యకర్తలే బీఆర్ఎస్ పార్టీకి రథసారథులు అని , వారికి అన్ని విధాలుగా అండగా ఉండి ,కడుపులో పెట్టుకొని కాపాడుకుంటానని, తనను మంచి మెజారిటీతో గెలిపించాలని అన్నారు.కాంగ్రెస్ మోసాన్ని ప్రజల్లో ఎండగట్టి ఆ పార్టీకి తగిన గుణపాఠం నేర్పాలని పిలుపునిచ్చారు. ప్రజల్లోకి వెళ్లి కాంగ్రెస్ మోసాన్ని తెలియజేసి పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో కెసిఆర్ నేతృత్వంలో జరిగిన అభివృద్ధి , సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించి ,చైతన్య పరచాలని అన్నారు .ప్రజలతో మమేకమై ఎన్నికల్లో ముందుకు సాగాలని చెప్పారు .కార్యకర్తల ఉత్సా హం చూస్తుంటే తాను మంచి మెజారిటీతో గెలుపొందడం ఖాయమని స్పష్టమవుతుందని చెప్పారు. ఇదే ఉత్సాహంతో గ్రామాల్లో గడప గడపకు తిరిగి ప్రజలను కలిసి వారి ఆలోచ నలతో ఏకమై పనిచేయాలని అన్నారు.తెలంగాణా ప్రయోజ నాలు నెరవేలాలంటే బీఆర్ఎస్ ఎంపీ లు గెలిచి పార్లమెంట్ కు పోవాలన్నారు. జిల్లా వాణిని పార్లమెంట్ లో బలంగా విని పించాలంటే తాను పార్లమెంట్ లో ఉండాలన్నారు. ఈ కార్య క్రమంలో మండల, వివిధ గ్రామాల నాయకులు, జెట్పీటీసీ, ఎంపీటీసీ, మాజీ సర్పంచ్ లు తదితరులు పాల్గొన్నారు.

గడపగడపకు బీజేపీ అభ్యర్థి తాండ్ర వినోద్ రావు గెలుపే లక్ష్యంగా బిజెపి కార్యకర్తలు ఇంటికి ప్రచారం..

ఖమ్మం/తల్లాడ ఏప్రిల్ 26 (అక్షరంన్యూస్)
భారతీయ జనతా పార్టీ ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గ అభ్యర్థి తాండ్ర వినోద రావు గెలుపే లక్ష్యంగా శుక్రవారం తల్లాడ మండలంలోని వివిధ గ్రామాలలో మిట్టపల్లి ముద్దునూరు కుర్నవల్లి గ్రామాలలో ఇంటింటి ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ ప్రచార కార్యక్రమములో జిల్లా కార్యదర్శి మున్నా మిశ్రా మండల అధ్యక్షుడు ఆపతి వెంకట రామారావు పాల్గొని ఓటర్లను ఓట్లు అభ్యర్థిస్తూ మీ ఓటు తాండ్ర వినోద్ రావు కి వేయాలని దేశంలో నరేంద్ర మోడీ పాలన రావాలంటే మన పార్లమెంట్ అభ్యర్థి శ్రీ వినోద్ రావు ని గెలిపించాలని వినోద్ రావు పేద ప్రజల పక్షపాతి మన జిల్లాలోని ఆదివాసుల నిరుపేదల కోసం వారి అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేయుచున్న మహా వ్యక్తి తాండ వినోద రావు వారికి ఓటు వేసి గెలిపించాలని దేశంలో మరోసారి మోడీ సర్కార్ రావడం ఖాయం అయిందని ఇక్కడ కూడా మన పార్లమెంట్లో మన అభ్యర్థి వినోద రావు ని గెలిపిస్తే అత్యధికంగా మన ఖమ్మం జిల్లాకు నిధులు తెచ్చి విద్య, వైద్య, వ్యవసాయ, పారిశ్రామిక రంగాలను ఇతోదికంగా అభివృద్ధికి కృషి చేస్తాడని మన జిల్లాలో అన్ని పార్టీలకు ప్రజలు పట్టం కట్టారని ఒక్కసారి అభివృద్ధిని ఆలోచించి నరేంద్ర మోడీ సైనికుడైన శ్రీ వినోద రావు ని గెలిపించాలని విజ్ఞప్తి చేస్తూ ఓటర్లను ఓట్లు అభ్యర్థిస్తూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ఆపద వెంకట రామారావు మండల ప్రధాన కార్యదర్శి గాదె కృష్ణారావు,
యువ మోర్చా అధ్యక్షుడు ఎల్లంకి సుధాకర్ కట్కూరి రవితేజ, కొమ్మినేని రామారావు, నాయకులు సాయిచంద్, పుల్లారెడ్డి,
తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా గంగాదేవి కళ్యాణ మహోత్సవం

జనగామ జిల్లా/రఘునాథపల్లి/(అక్షరం న్యూస్) ఏప్రిల్ 26:
మండలములోని వెల్ది గ్రామంలో యాదవ సంఘం ఆధ్వర్యంలో శ్రీ గంగాదేవి విగ్రహ ప్రతిష్ట మహోత్సవములో భాగంగా చివరి రోజు శుక్రవారం గంగాదేవి కళ్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమములో రఘునాథపల్లి ఎస్సై దూదిమెట్ల నరేష్ యాదవ్ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు కార్యక్రమములో యాదవకుల సంఘ పెద్దలు రాపాక వెంకటయ్య, నక్కల ఆశయ్య, అధ్యక్షులు ఇలబోని ఐలయ్య, రాపాక శ్రీనివాస్, జక్కుల శ్రీనివాస్, జక్కుల అశోక్, ఎలబోని సారయ్య, నక్కల ఉపేందర్, జక్కులరాజు,నక్కల యాదగిరి,

మంత్రి పొంగులేటి తో కలిసి రఘురాంరెడ్డి పర్యటన

ఖమ్మం/తల్లాడ ఏప్రిల్ 26 (అక్షరంన్యూస్)
ఖమ్మం రూరల్/ ఖమ్మం: రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తో కలిసి కాంగ్రెస్ ఖమ్మం లోక్ సభ అభ్యర్థి రామసహాయం రఘురాం రెడ్డి శుక్రవారం ముమ్మరంగా పర్యటించారు. పోలిశెట్టి గూడెంలో కోదండ శ్రీ రామాలయం, రాంక్యాతండాలో శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయ ప్రాణ ప్రతిష్ట వేడుకలకు హాజరై.. ప్రత్యేక పూజలు చేశారు. హరిత గార్డెన్స్ లో కైకొండాయి గూడెం కు చెందిన నాగటి ఉపేందర్ కుమార్తె వివాహానికి హాజరై దీవించారు. శ్రీ లక్ష్మీ చంద్ర గార్డెన్స్ లో కొత్తకొండ కొండల్ రావు కుమార్తె, లక్ష్మీ గార్డెన్స్ లో గుండా దామోదర్ రెడ్డి కుమారుని వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. దానవాయిగూడెంలో చిన్నారి శుభకార్యానికి వెళ్లి దీవించారు.

గొల్లపూడి వృద్ధాశ్రమంలో అల్పాహారం విత్తరణ..

వృద్ధులకు చేయుత అందించాలి:గ్రంది ప్రవీణ్

ఖమ్మం/ వైరా ఏప్రిల్ 26 (అక్షరంన్యూస్)
వైరా మున్సిపాలిటీ పరిధిలోని టీచర్స్ కాలనీకి చెందిన గ్రంధి ప్రవీణ్ కుమార్ శుక్రవారం తన పుట్టినరోజు సందర్భంగా కుటుంబ సభ్యులతో కలిసి వైరా మండలం గొల్లపూడి గ్రామంలోని వృద్ధాశ్రయానికి వెళ్లి అక్కడ ఉన్న వృద్ధులకు అల్పాహారాన్ని ప్రవీణ్ కుటుంబ సభ్యులు స్వయంగా అందించారు. ఈ సందర్భంగా గ్రంధి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఏదో ఒక రూపంలో సేవా కార్యక్రమాల్లో భాగస్వాములై వృద్ధులకు చేయూతను అందించాలని ఆయన అన్నారు. తన పుట్టినరోజు గొల్లపూడి వృద్ధాశ్రమంలో జరుపుకోవడం ఎంతో సంతోషంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంజలి, రజిని ,పద్మ తదితరులు పాల్గొన్నారు.

కౌంటింగ్ కేంద్రాన్ని సందర్శించిన..సాధారణ పరిశీలకులు డా.సంజయ్

ఖమ్మం/తల్లాడ ఏప్రిల్ 26 (అక్షరంన్యూస్)
లోకసభ సాధారణ ఎన్నికలు-2024 పురస్కారించుకొని ఖమ్మం రూరల్ మండలం పొన్నెకల్ గ్రామంలోని శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కళాశాలలోని రిసెప్షన్ మరియు కౌంటింగ్ కేంద్రాన్ని ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గ సాధారణ పరిశీలకులు డా. సంజయ్ గేంద్రాజ్ కోట్లే, పోలీస్ పరిశీలకులు చరణ్ జీత్ సింగ్ తో పాటు జిల్లా కలెక్టర్ వీపీ.గౌతమ్,పోలీస్ కమిషనర్ సునీల్ దత్ సంయుక్తంగా సందర్శించారు.ఈ సందర్భంగా కళాశాలలోని అన్ని బ్లాకుల గదులను పరిశీలించారు. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల మేరకు ఏర్పాట్లకు గాను గదుల విస్తీర్ణాన్ని పరిశీలించారు. పోలింగ్ అనంతరం ఈవీఎం లు భద్రపర్చడానికి స్ట్రాంగ్ రూమ్, కౌంటింగ్ హాళ్లు పరిశీలించారు.భద్రతా తదితర అన్ని చర్యలు పకడ్బందీగా ఉండేట్లు ఏర్పాట్లు చేయాలన్నారు. కార్యక్రమంలో ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ ఆదర్శ్ సురభి, అదనపు కలెక్టర్ సత్యప్రసాద్, యువరాజ్, ట్రైనీ ఏఎస్పీ మౌనిక, రూరల్ ఏసీపీ తిరుపతిరెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

తీర్మానాలు, చర్చలు లేకుండానే మండల సభ వాయిదా

జనగామ జిల్లా /రఘునాథపల్లి,/(అక్షరం న్యూస్) ఏప్రిల్ 26:
ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రతి మూడు నెలలకోసారి జరగాల్సిన మండల సభ రఘునాథపల్లిలో తూతూ మంత్రంగా ముగిసింది. మండల ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో శుక్రవారం జరిగిన మండల సర్వసభ్య సమావేశానికి ఎంపీపీ మేకల వరలక్ష్మి అధ్యక్షత వహించి మాట్లాడారు. మండల సమగ్రాభివృద్ధికి ప్రజాప్రతినిదు లతో పాటు అధికారులు అంకిత భావంతో పని చేయాల్సిన అవసరం ఉందన్నారు. అంతకు ముందు ఉదయం 11 గంటలకు ప్రారంభం కావాల్సిన మండల సభ గంట 20 నిమిషాల ఆలస్యంతో 12 గంటల 20 నిమిషాలకు ప్రారంభమైంది. సమావేశం ప్రారంభమైన కేవలం 40 నిమిషాలోనే ఎలాంటి తీర్మానాలు.. చర్చలు లేకుండానే మండల సభను మమ అనిపించారు. ఎలక్షన్ కోడ్ ఉండడంతో సభను వాయిదా వేసినట్లు ఎంపీపీ మేకల వరలక్ష్మి తెలిపారు కార్యక్రమంలో ఎంపీడీవో గార్లపాటి శ్రీనివాసులు, తాసిల్దార్ యుగంధర్, వ్యవసాయ అధికారి శ్రీనివాస్ రెడ్డి, ఆర్డబ్ల్యూఎస్ లక్ష్మీపతి, ఎంపీఈఓ వెంకటేశ్వర్లు, ట్రాన్స్కో సబ్ ఇంజనీర్ వినయ్ కుమార్, ఎంపీటీసీలు పేర్ని ఉష, దేవేందర్ రెడ్డి, రంగమ్మ, శిరీష, అల్లిబిల్లి కృష్ణ, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు

నూతన జ్యువెలర్స్ షాప్ ను సందర్శించిన మంత్రి పొంగులేటి, రఘురాం రెడ్డి



ఖమ్మం/తల్లాడ ఏప్రిల్ 26 (అక్షరంన్యూస్)
సత్తుపల్లి: స్థానికంగా నూతనంగా ప్రారంభమైన శ్రీ శ్రీనివాస జ్యువెలర్స్ షాపును రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కాంగ్రెస్ ఖమ్మం లోక్ సభ అభ్యర్థి రామసహాయం రఘురాంరెడ్డి శుక్రవారం సాయంత్రం సందర్శించారు. స్థానిక ఎమ్మెల్యే మట్టా రాగమయితో కలిసి వెళ్లి..పరిశీలించి శుభాకాంక్షలు తెలిపారు. వ్యాపారం దినదినాభివృద్ధి చెందాలని, మంచి ఆదరణ తో పేరు గడించాలని నిర్వాహకులు బీ.శ్రీనివాసరావు కు సూచించారు. సత్తుపల్లి లో స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు మంత్రిని కలవగా..ఖమ్మం ఎంపీగా రఘురాం రెడ్డిని భారీ మెజారిటీ తో గెలిపించుకుందాం అని పిలుపునిచ్చారు.

కాంగ్రెస్‌ను ఖతం చేయాలీ, బిజెపిని బొంద పెట్టాలి

-ప్రశ్నించే గొంతు వినోద్ కుమార్‌ని గెలిపించాలి
-చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్

చొప్పదండి/ కరీంనగర్, ఏప్రిల్ 26 (అక్షరం న్యూస్)
చొప్పదండి పట్టణంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బిఆర్ఎస్ నాయకులతో కలిసి చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకే రవి శంకర్ విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈ లోక్ సభ ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థి బోయినపెల్లి వినోద్ కుమార్ ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.కరీంనగర్ లోక్ సభ పరిధిలో స్మార్ట్ సిటీ ప్రతి గ్రామానికి అత్యధిక నిధులు ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా కృషి చేసిన ఘనత వినోద్ కుమార్ కి దక్కుతుందన్నారు. తెలంగాణ ప్రజల ఆకాంక్ష మేరకు కొట్లాడి తెలంగాణను సాధించిన వినోద్ కుమార్ ని ఈసారి ఎంపీగా గెలిపిస్తే ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రజా గొంతుకగా మారి ప్రజావాణిని చట్టసభల్లో వినిపించనున్నారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీల పేరుతో అనేక అబద్దాలను ప్రగల్పాలను చెప్పి ప్రజలను మోసం చేసి రాష్ట్రంలో అధికారాన్ని కైవసం చేసుకున్నారని ఆరోపించారు. అధికారంలోకి వచ్చి నాలుగు నెలలు గడుస్తున్నా ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో కాంగ్రెస్ ప్రభుత్వం దారుణంగా విఫలమైందని విమర్శించారు. రైతు రుణమాఫీ చేయకుండా ఈ ఎన్నికల్లో లబ్ధి పొందేందుకు అలాగే స్థానిక సంస్థల ఎన్నికలు త్వరగా పూర్తిచేసి వాటిలో సైతం లబ్ధి పొందేలా కాంగ్రెస్ ప్రభుత్వం ఎత్తుగడలు వేసిందని అన్నారు. ఎన్నికల కోడ్ ముగిసిన తక్షణమే రుణమాఫీని ప్రక్రియను ప్రారంభించాలని కోరారు. బిజెపి నాయకుడు బండి సంజయ్ కుమార్ కరీంనగర్ అభివృద్ధికి చేసింది శూన్యమని విమర్శించారు. బిజెపి నాయకుడు బండి సంజయ్ మతం పేరుతో రాజకీయాలు చేయడం తప్ప కరీంనగర్ లోక్ సభ నియోజకవర్గ పరిధిలో ఒక్క రూపాయి కూడా నిధులు తీసుకురాలేదని అన్నారు. కేటీఆర్ రోడ్ షోకు అత్యధికంగా ప్రజలు తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు.ఈ సమావేశంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

రఘురాంరెడ్డికి భారీ మెజారిటీతో సోనియమ్మకు కానుకిద్దాం..

అశ్వారావుపేట కాంగ్రెస్ నియోజకవర్గ స్థాయి సమావేశంలో మంత్రి పొంగులేటి ప్రజా సేవకే రఘు రాం రెడ్డి పోటీ చేస్తున్నారు.. మంత్రి తుమ్మల

ఖమ్మం/తల్లాడ ఏప్రిల్ 26 (అక్షరంన్యూస్)

అశ్వారావుపేట: కాంగ్రెస్ పార్టీ ఖమ్మం లోక్ సభ అభ్యర్థి రామ సహాయం రఘు రాం రెడ్డిని భారీ మెజారిటీ తో గెలిపించి.. సోనియమ్మ కు కానుక అందజేద్దాం అని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. శుక్రవారం రాత్రి దమ్మపేట మండలం ముష్టిబండ వద్ద ఏర్పాటు చేసిన అశ్వారావుపేట నియోజకవర్గ స్థాయి కాంగ్రెస్ ముఖ్య నాయకుల ఆత్మీయ సమావేశం లో మాట్లాడారు. ఉత్కంఠ తర్వాత టికెట్ ను అధిష్టానం పరిపరి విధాల ఆలోచించి అభ్యర్థిని ఎంపిక చేసిందని తెలిపారు. అన్ని నియోజక వర్గాల్లో ముగిశాక మండల స్థాయిలో కూడా కీలక సమావేశాలు పెడతామని అన్నారు. దేశ సమైక్యత కోసం, రాహుల్ గాంధీనీ ప్రధాని చేసేందుకు..తెలంగాణ లోని అన్ని స్థానాల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించుకుందాం అన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు కర్రు కాల్చి కే సీ ఆర్ కు వాత పెట్టారని, లోక్ స ఎన్నికల్లో నూ అదే గతి పడుతుందని ఎద్దేవా చేశారు.రఘు రాం రెడ్డి కోసం అంతా శ్రమించాలని కోరారు.

రఘు రాం రెడ్డి కుటుంబానిది సేవా గుణం.. తుమ్మల

రామ సహాయం రఘు రాం రెడ్డి తండ్రి సురేందర్ రెడ్డి గతంలో నాలుగు సార్లు ఎం పీ గా, నాలుగు సార్లు ఎమ్మెల్యే గా ఎంతో సేవ చేశారని రాష్ట్ర వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. ఖమ్మం జిల్లా ప్రజలకు తనవంతుగా సేవ చేసేందుకే పోటీ చేస్తున్నారని తెలిపారు.

నేను ఔటర్ కాదు..లోకల్: రఘురాం రెడ్డి

కాంగ్రెస్ లోక్ సభ అభ్యర్థి రామ సహాయం రఘు రాం రెడ్డి మాట్లాడుతూ.. తనది కూసుమంచి మండలం చేగొమ్మ స్వగ్రామం అని, రాజకీయ ప్రత్యర్థులు అంటున్నట్లు ఔటర్ కాదు అని..నేను లోకల్ అని తెలిపారు. ప్రజా సేవకే ఈ జీవితం అంకితం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే జారే ఆదినారాయణ, రాష్ట్ర నాయకులు మువ్వా విజయ్ బాబు, కాంగ్రెస్ మండల అధ్యక్షులు, జెడ్పీ టీసీలు, ఎంపీ టీసీ లు, ఇతర ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

జాబ్ మేళాలో సత్తా చాటిన చొప్పదండి శ్రీ చైతన్య విద్యార్థులు

ప్రముఖ ఎంఎస్ఎన్ ఫార్మా కంపెనీ నిర్వహించిన జాబ్ మేళాలో చొప్పదండి పట్టణానికి చెందిన శ్రీ చైతన్య జూనియర్ కళాశాల విద్యార్థులు ఉద్యోగం సాధించినట్లు కళాశాల డైరెక్టర్ అండ్ ప్రిన్సిపాల్ గుండెటి వెంకటరమణ తెలిపారు. ఐదు రౌండ్లు చేదించి ఉద్యోగం సాధించిన విద్యార్థులను వారు అభినందించారు. ఇందులో ఎంపిక అయినటువంటి విద్యార్థులు ఉద్యోగంతో పాటు బిట్స్ పిలానీలో ఉచిత డిగ్రీ అవకాశం కంపెనీ యాజమాన్యం కల్పిస్తుందని జాబ్ మేళా నిర్వహించిన హెచ్ఆర్ జయ ప్రకాష్ , శేఖర్ లు విద్యార్థులకు తెలియజేశారు. ఈ జాబ్ మేళాలో సుమారు 100 మంది వివిధ ప్రాంతాలకు చెందిన విద్యార్థులతో పాటు కళాశాల గణిత ఉపాధ్యాయుడు ఆంజనేయులు పాల్గొన్నారు.

కాంగ్రెస్, బీజేపీ పార్టీలవి బూటకపు హామీలు:చల్లా ధర్మారెడ్డి.

హన్మకొండ జిల్లా /పరకాల నియోజకవర్గం /అక్షరం న్యూస్ :

కాంగ్రెస్,బీజేపీ పార్టీలవి బూటకపు హామీలను,ఆ పార్టీలను నమ్మి మళ్ళీ మోసపోవద్దని,వరంగల్ బీఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి డాక్టర్ మారెపల్లి సుధీర్ కుమార్ కారు గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు.శుక్రవారం దామెర మండలం కొగిల్వాయి, వెంకటాపూర్,సింగరాజుపల్లి, పులుకుర్తి, ల్యాదెళ్ల, దామెర,ఒగ్లాపూర్, దమ్మన్నపేట, తక్కళ్లపాడ్,ముస్త్యాలపల్లి,పసరగొండ, ఊరుగొండ,దుర్గంపేట,సీతారాంపురం గ్రామాలలో బిఆర్ఎస్ కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే మహిళలకు 2500, ఉచిత విద్యుత్తు ఎక్కడని ప్రశ్నించారు. ఆరు గ్యారంటీల పేరుతో అబద్ధపు హామీలు ఇచ్చిన కాంగ్రెస్ వాటిని అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందన్నారు. వృద్ధులు, వితంతువులు , వికలాంగులకు, ఆసరా పెన్షన్లు, పేదింటి ఆడబిడ్డ పెళ్లికి లక్ష రూపాయల నగదు తో పాటు తులం బంగారం ఇస్తామని మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చాక వాటిని అమలు చేయడం లో విఫలము అయ్యారని ఆ ఆడపిల్లల ఉసురు తగులుతుందని అన్నారు. రైతులకు రైతుబంధు, రైతు రుణమాఫీ ఎక్కడని ప్రశ్నించారు.పదేళ్లు కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి తెలంగాణ రాష్ట్రానికి చేసింది ఏమీలేదని విమర్శించారు.తెలంగాణాకు తీరని ద్రోహం చేసిన పార్టీలుగా బిజెపి,కాంగ్రెస్ పార్టీలు చరిత్రలో నిలిచిపోతాయన్నారు. ఈ ఎన్నికలలో కాంగ్రెస్,బిజెపి పార్టీలకు చెంపచెల్లుమనేలా ప్రజలు బిఆర్ఎస్ పార్టీ కారు గుర్తుకు ఓటు వేసి స్పష్టమైన తీర్పు ఇవ్వాలని కోరాడు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు,బిఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

భద్రాచలం నియోజకవర్గంలో ముమ్మరంగా కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారం....

రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలు అమలు చేసిన విధంగానే కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఇచ్చిన హామీలను తప్పనిసరిగా నెరవేరుస్తుంది.

భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు

మహబూబాబాద్ పార్లమెంట్ గడ్డపై ఎగిరేది కాంగ్రెస్ జెండా నే. అభివృద్ధి కోసం పరితపించే పోరిక బలరాం నాయక్ ని ప్రజలు అత్యధిక మెజారిటీతో గెలిపిస్తారు.

మాజీ గ్రంథాలయ చైర్మన్ బోగల శ్రీనివాస్ రెడ్డి

భద్రాద్రి కొత్తగూడెం /భద్రాచలం /ఏప్రిల్ 26/ అక్షరం న్యూస్ :

పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా మహబూబాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ విజయాన్ని కోరుకుంటూ మాజీ గ్రంథాల చైర్మన్ భోగల శ్రీనివాసరెడ్డి నేతృత్వంలో భద్రాచలం నియోజకవర్గ కాంగ్రెస్ శ్రేణులు ముమ్మరంగా ఎన్నికల ప్రచారాన్ని నిర్వహిస్తున్నారు. నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావు ఎన్నికల ప్రచారంలో పాల్గొంటూ, కాంగ్రెస్ నాయకులను కార్యకర్తలను ఉత్తేజపరుస్తూ ప్రచారాన్ని నిర్వహిస్తున్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా భద్రాచల శాసనసభ్యులు తెల్లం వెంకటరావు ప్రజలతో మమేకమై మాట్లాడుతూ..గత పది సంవత్సరాలుగా భద్రాచల నియోజకవర్గ అభివృద్ధి కొంటుపడిందని, మళ్లీ ఇంకో ఐదు ఏళ్ళు అభివృద్ధిలో వెనక్కి పోకుండా ఉండేందుకు కాంగ్రెస్ పార్టీతోనే భద్రాచల నియోజకవర్గ అభివృద్ధి సాధ్యమవుతుందని ఆలోచించి, నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసేందుకు కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగిందని.

రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది కాబట్టి, మహబూబాబాద్ పార్లమెంట్ అభ్యర్థిగా బరిలో ఉన్నటువంటి పోరిక బలరాం నాయక్ ని కూడా అత్యధిక మెజారిటీతో ఆశీర్వదించి పార్లమెంట్ కు పంపించి కాంగ్రెస్ పార్టీ కేంద్రంలో కూడా అధికారంలోకి విచ్చే విధంగా ప్రజలు దీవించాలని. భద్రాచల నియోజకవర్గ ప్రజలు ఆలోచన చేసి కాంగ్రెస్ పార్టీ ఎన్నికల గుర్తు హస్తం గుర్తుపై ఓటు వేసి బలరాం నాయక్ ని గెలిపించుకోవడం ద్వారా, ఎమ్మెల్యే నిధులు,ఎంపీ నిధులు తెచ్చుకుని భద్రాచలాన్ని సర్వాంగ సుందరంగా అభివృద్ధి చేసుకునే గొప్ప అవకాశం ఉందని. ఉమ్మడి ఖమ్మం జిల్లా నుంచి రాష్ట్ర ప్రభుత్వంలో ఉప ముఖ్యమంత్రిగా మల్లు బట్టి విక్రమార్క , రెవిన్యూ శాఖ మంత్రివర్యులుగా పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి , వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రాతినిధ్యం వహిస్తున్నందున, వారి ముగ్గురు సహకారంతో భద్రాచలం నియోజకవర్గని వేగంగా అభివృద్ధి చేసే అవకాశం ఉందని ఎన్నికల అయన ప్రచారంలో ప్రజలకు వివరించారు. ప్రజలతో మాజీ గ్రంథాల చైర్మన్ భోగాల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ. దక్షిణాయోధ్యగా పేరుగాంచినటువంటి భద్రాచల శ్రీ

సీతారామచంద్ర స్వామి వారి దేవాలయాన్ని, కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం కానీ, పదియేలు తెలంగాణను పరిపాలించిన టిఆర్ఎస్ ప్రభుత్వం కానీ అభివృద్ధి పై ఆలోచన లేకుండా భద్రాచల రామాలయాన్ని విస్మరించారని. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ భద్రాచల అభివృద్ధికి కట్టుబడి ఉందని, కేంద్రంలో కూడా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఆంధ్రాలో విలీనమైన ఐదు గ్రామపంచాయతీలను తిరిగి భద్రాచలంలో కలిపి భద్రాచలాన్ని అభివృద్ధి చేసి తీరుతుందని. పోరిక బలరాం నాయక్ ని అత్యధిక మెజారిటీతో గెలిపించుకోవడం ద్వారా, తిరుమల తిరుపతి , యాదాద్రి తరహాలో గొప్ప ఆధ్యాత్మిక దేవాలయం లాగా రామాలయాన్ని అభివృద్ధి చేసుకోవచ్చని ఆయన ప్రజలకు వివరించారు. ఎన్నికల ప్రచారంలో.టిపిసిసి సభ్యులు బుడగం శ్రీనివాస్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బలుసు నాగ సతీష్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సరెళ్ళ నరేష్, ఎన్ ఎస్ యు ఐ నియోజకవర్గ అధ్యక్షులు సరెళ్ళ వెంకటేష్, ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షులు రాసమల రాము,రాగం సుధాకర్, ఆలీ పాషా, నర్రా రాము,దుద్దుకూరు సాయిబాబా, గండేపల్లి హనుమంతరావు, ఎండి నవాబ్, అన్నెం రామిరెడ్డి,అన్నెం వెంకటేశ్వర రెడ్డి, మహిళా కాంగ్రెస్ పట్టణ అధ్యక్షురాలు వసంతాల రాజేశ్వరి,తుమ్మల రాణి,ఒంగోలు దేవకి, కట్టా కళ్యాణి, పద్మప్రియ, రూపా దేవి ,కాంగ్రెస్ పార్టీ నాయకులకు కార్యకర్తలు అధ్యక్షులు పాల్గొన్నారు.

ఆడబిడ్డలకు ఆశ చూపి మోసం చేసిన చరిత్ర కాంగ్రెస్‌దే.

-జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధూకర్.

పెద్దపల్లి/ కమాన్పూర్/ ఏప్రిల్26/ అక్షరం న్యూస్: అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఆడబిడ్డలకు పథకాల ఆశ చూపి మోసం చేసిన చరిత్ర కాంగ్రెస్ పార్టీ దేనని పెద్దపల్లి జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధూకర్ అన్నారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో బాగంగా బీఆర్ఎస్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్‌కు మద్దతుగా శుక్రవారం కమాన్ పూర్ మండలం రొంపికుంట, నాగారం గ్రామాల్లో జరుగుతున్న ఉపాధి హామీ ప్రదేశాల్లో ఆయన పర్యటించి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికలు వస్తేనే కాంగ్రెస్సోళ్లకు పథకాలు గుర్తుకు వస్తాయని, ఎన్నికల తర్వాత పథకాల అమలును వాయిదాలు వేస్తారని ఆయన అన్నారు. అసెంబ్లీ ఎన్నికల నుంచి మొదలు పార్లమెంట్ ఎన్నికల వరకు ఆరు గ్యారెంటీ పథకాల పేరుతో ఓట్లు దండుకోవాలని కాంగ్రెస్ కుట్రలు చేస్తోందని, నాడు పథకాల పేరుతో అగం చేసినోళ్లే మళ్లా ఆగం చేసేందుకు వస్తున్నారని, అసెంబ్లీ ఎన్నికల సమయంలో తాము అధికారంలోకి వచ్చిన వెంటనే అనేక పథకాలు అమలు చేస్తామని డిసెంబర్ 3న ఎన్నికల ఫలితాల్లో కాంగ్రెస్ విజయం సాధిస్తే డిసెంబర్ 9న రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చిన ముఖ్యమంత్రి ఆ రుణమాఫీని పార్లమెంట్ ఎన్నికల్లో వాడుకుంటూ అగస్టు 15కి వాయిదా వేశాడని ఆయన ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లో ఆరు గ్యారెంటీ పథకాలను అమలు చేస్తామని చెప్పి ఇప్పటి వరకు ఏ ఒక్కటి పూర్తిస్థాయిలో అమలు చేయలేదన్నారు. గత ప్రభుత్వం అందించిన పథకాలనే కొనసాగిస్తున్నారని అన్నారు. మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం అమలు చేసి కొట్లాటలు పెట్టిస్తున్నారని, ఇటీవలి కాలంలో అనేక సంఘటలు ఇందుకు నిదర్శనమన్నారు. పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజాసంక్షేమాన్ని కోరుకుందని, ఏనాడు ప్రజలకు పథకాల ఆశ చూపలేదని, ప్రజల అవసరాలను గుర్తించి పథకాలకు రూపకల్పన చేసిన చరిత్ర గత ప్రభుత్వందేనని ఆయన అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్‌కు అధికారం ఇచ్చి అరిగోసపడుతున్నామని, మళ్లీ పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ఓటు వేస్తే ఆగమైపోతామని అన్నారు. పెద్దపల్లి పార్లమెంట్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్‌ను ఆశీర్వదించాలని, గతంలో మంత్రిగా ఈ ప్రాంతానికి ఎనలేని సేవలు చేశారని, పేద వర్గాలకు అండగా నిలచే నాయకుడు కొప్పుల ఈశ్వర్ అని ఆయన అన్నారు. వారసత్వ రాజకీయాలకు స్వస్తి చెప్పాలని, మనస్సున్న మారాజు కొప్పుల ఈశ్వర్‌కు అండగా నిలిచి బారీ మెజార్టీతో గెలిపించుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో బీ. ఆర్. ఎస్ నాయకులు రాచకొండ రవి, ఉప్పరి శ్రీనివాస్ యాదవ్, మేకల సంపత్ యాదవ్, బాద్రపు మల్లేష్, కొట్టె భూమయ్య, కొయ్యడ రవి, చిందం తిరుపతి, తాటికొండ శంకర్, కొండ వెంకటేష్, ఆకుల గట్టయ్య, నీలం శ్రీనివాస్, ఎద్దు రాజయ్య, నడిగొట్టు సంపత్, పెండ్లి నారాయణ, బొమ్మగాని అనిల్ గౌడ్ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదంలో గాయపడ్డ భార్యా భర్తలకు ఆర్థిక సహాయం

-సహాయము చేసిన శ్రీ లక్ష్మీ నర్సింహాస్వామి స్వచ్ఛంద సంస్థ, సంస్థ ద్వారా ఇతర దాతలు



చొప్పదండి /కరీంనగర్, ఏప్రిల్ 26 (అక్షరం న్యూస్)

శుక్రవారం రోజున కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం లోని రామడుగు మండలం గోపాల్ రావు పేట గ్రామానికి చెందిన ఏ గోలపు మల్లేశం -భారతమ్మ లు వృత్తిరీత్యా గీతా కార్మికుడు. వృత్తి తప్ప ఏమి భూమి జాగలు లేవు.ఇటీవలే బైక్ పై కరీంనగర్ వైపు వెళ్తుండగా గుండి గ్రామ శివారు నందు ఎదురుగా వస్తున్న లారీ ఢీ కొట్టి భార్య భర్తలు ఇద్దరికీ తీవ్రంగా గాయాలపాలై భార్య భర్తలు ఇద్దరూ చాలా సీరియస్ గా ఉన్నారని,వీరి సమాచారం తెలిసిన వెంటనే వారి కుటుంబ సభ్యుల చికిత్స నిమిత్తం కరీంనగర్ ప్రైవేటు హాస్పిటల్ నందు అడ్మిట్ చేశారు. అక్కడ పరిస్థితి విషమించి సీరియస్ ఉండడంతో హైదరాబాద్ నిమ్స్ హాస్పిటల్ తరలించారు. స్థానిక శ్రీ లక్ష్మీనరసింహస్వామి స్వచ్ఛంద సేవా సంస్థ వారి ఆధ్వర్యంలో దాతల సహకారంతో బాధిత కుటుంబ సభ్యులు ఏగోలపు కొమురయ్య గౌడ్ కి నగదు 12500 రూపాయలు ను స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులు ఇచ్చారు.వారిది చాలా బీద కుటుంబం రేక్కడితే కానీ డొక్కాడని పరిస్థితి. ఇప్పటివరకు చాలా వరకు డబ్బులు ఖర్చు అయినట్లు బాధిత కుటుంబ సభ్యులు తెలిపారు. బాధిత కుటుంబం వద్ద డబ్బు లేక చాలా ఇబ్బంది పడుతున్నారు ఇంకెవరైనా దాతలు మానవతా దృక్పథంతో ఆర్థిక సహాయం చేసే దాతలు ఉంటే తమ తమ స్థాయికి తగ్గట్లు గూగుల్ పే %డ%ఫోన్ పే సెల్ నెం.9676256354 స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు దాసరి కనకయ్య కి పంపించినచో వారికి వెంటనే అందిస్తామని సేవా సంస్థ యజమాన్యం విజ్ఞప్తి చేశారు.ప్రార్థించే పెదవుల కన్నా సహాయం చేసే చేతులు మిన్న అని సంస్థ సభ్యులు వేడుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ లక్ష్మీనరసింహస్వామి స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు దాసరి కనుకయ్య, ప్రధాన కార్యదర్శి దాసరి రవి శాస్త్రి, గౌరవ అధ్యక్షులు ఒద్దుల హనుమంత రెడ్డి, కోశాధికారి దాసరి మల్లేశం, ఉపాధ్యక్షులు మేక సాయికుమార్, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ దాసరి సంపత్, తడగొండ మల్లేశం, సంస్థ సభ్యులు పల్లెర్ల శేఖర్, ముదుగంటి మధు సార్, ఏపూరి పరుశురాం గౌడ్, ఇరెల్లి శశికుమార్, దాసరి శంకర్, నేచర్ యూత్ క్లబ్ అధ్యక్షులు కాసారాపు పరుశురాం గౌడ్, ప్రధాన కార్యదర్శి బుర్ర శ్రీకాంత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

గుడుంబా స్థావరాలపై మూకుమ్మడి దాడులు

మహబూబాబాద్/పాఖాల కొత్తగూడ /ఏప్రిల్ 26/అక్షరం న్యూస్:-

ఎక్సైజ్ అధికారులు గూడూరు మండలం లక్ష్మణ్ తండా నాజీ తండా, బొటిమీది తండాల్లో ఎక్సైజ్ అధికారులు శుక్రవారం గుడుంబా స్థావరాలపై మూకుమ్మడి దాడులు నిర్వహించారు.

వరంగల్ ఎన్ఫోర్స్మెంట్, టాస్క్ ఫోర్స్ వరంగల్, నర్సంపేట ఎక్సైజ్ ,గూడూరు ఎక్సైజ్ స్టేషన్ సిబ్బంది కలసి సంయుక్తంగా మూకుమ్మడి దాడులు నిర్వహించారు .ఈసందర్భంగా ఎక్సైజ్ అసిస్టెంట్ కమిషనర్ నాగేందర్ మాట్లడుతూ ఈ దాడులలో 14 కేసులు నమోదు చేసి, 9 మందిని అరెస్టు చేయడం జరిగింది, 175 లీటర్ల నాటు సారా మరియు 30 %ఎస్డం% చెక్కెర స్వాధీనం చేసుకొని, 5900 లీటర్ల చెక్కెర పానకాన్ని ధ్వంసం చేయడం జరిగిందని తెలిపారు.

ఈ దాడులలో అసిస్టెంట్ కమిషనర్ నాగేందర్ రావు, ఎన్ఫోర్స్మెంట్ సి ఐ నాగేశ్వర్ రావు, టాస్క్ ఫోర్స్ సి ఐ రమేష్ చందర్, గూడూరు సి ఐ భిక్షపతి, నర్సంపేట సి ఐ నరేష్ రెడ్డి, ఎస్సై లు శార్వాణి, రాజేశ్వరి, శిరీష మరియు సిబ్బంది పాల్గొన్నారు.

పూరి గుడిసె దగ్ధం..

20వేల నగదు తో పాటు నిత్యావసర వస్తువులు దగ్ధం.

పెద్దపల్లి/ కమాన్పూర్/ ఏప్రిల్26/ అక్షరం న్యూస్:

మండల కేంద్రంలోని క్రాస్ రోడ్డు వద్ద జరిగిన అగ్నిప్రమాదంలో పూరిగుడిసె దగ్ధమైంది. బాపూజీ నగర్ పరిధి లో గల కామెర లక్ష్మయ్య కు చెందిన పూరిగుడిసె శుక్రవారం మధ్యాహ్నం షార్ట్ సర్క్యూట్ తో దగ్ధమైనట్లు తెలుస్తోంది. నిరుపేద అయిన లక్ష్మయ్య ఇంట్లో ఒకేసారి మంటలు లేవడంతో ఆయన అరవడంతో చుట్టుపక్కల వారు వచ్చి మంటలు ఆర్పే ప్రయత్నం చేయగా సరైన సమయంలో నీరు అందక మంటలు వ్యాపించాయి ఇంటిలో ఉన్న 20వేల నగదు తో పాటు నిత్యవసర వస్తువులు బట్టలు పూర్తిగా దగ్ధమయ్యాయి. కాగా సంఘటన స్థలానికి తహసిల్దార్ ఆరిపోద్ది న్ చేరుకొని పరిస్థితిని పరిశీలించారు వివరాలు అడిగి తెలుసుకున్నారు. పెద్దపల్లి నుండి ఫైర్ స్టేషన్ అధికారి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఫైర్ ఇంజన్ వచ్చి మంటలను ఆర్పారు. మండల అర్ ఐ సముధాని పంచనామా చేసి తహసిల్దార్ కు సమర్పించారు. నిరుపేద అయిన కామెర లక్ష్మయ్య ను ఆదుకోవాలని గ్రామస్తులు కోరారు.

పట్టభద్రుల స్థానం నుంచి తీన్మార్ మల్లన్నకు చాన్స్

హైదరాబాద్, ఏప్రిల్ 26 ((అక్షరం న్యూస్

నల్గొండ, ఖమ్మం, వరంగల్ గ్రాడ్యుయేట్ స్థానం ఎమ్మెల్సీ ఎన్నిక షెడ్యూల్ విడుదలైంది. మే 2వ తేదీన నోటిఫికేషన్, మే 2వ తేదీ నుంచి 9వ తేదీ వరకు నామినేషన్ల స్వీకరిస్తారు. 13న నామినేషన్ల ఉపసంహరణకు అవకాశం ఉంటుంది. 27న పోలింగ్, జూన్ 5వ తేదీన కౌంటింగ్ ఉంటుందని ఎన్నికల సంఘం అధికారికంగా ప్రకటించింది. జనగామా నియోజకవర్గం నుంచి పల్లా రాజేశ్వర్ రెడ్డి ఎమ్మెల్యేగా ఎన్నిక కావడంతో తన గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేశారు. దీంతో ఎన్నిక అనివార్యమైంది. ఇప్పటికే ఎన్నికల సంఘం పట్టభద్రుల ఓటరు నమోదు ప్రక్రియను ప్రారంభించింది. ఈ ఎన్నికల్లో పోటీ చేసేందుకు జర్నలిస్టు తీన్మార్ మల్లన్నకు కాంగ్రెస్ టికెట్ కేటాయించింది. యూత్, గ్రాడ్యుయేట్లలో మంచి ఫాలోయింగ్ ఉన్నందున తీన్మార్మల్లన్నకు చాన్స్ వచ్చింది. తీన్మార్ మల్లన్న అలియాస్ చింతపండు నవీన్ కుమార్ .. తెలంగాణ రాజకీయల్లో పరిచయం లేని వ్యక్తి. ఇప్పుడు ఆయన కాంగ్రెస్ కు సపోర్టుగా ఉన్నారు. ఆయన పేరును కరీంనగర్ లోక్ సభకు కూడా పరిశీలించారు. అసెంబ్లీ టిక్కెట్ కోసం కూడా ప్రయత్నించారు. అయితే ఇప్పుడు ఆయనకు పాత అవకాశమే కొత్తగా వచ్చింది. అదే ఎమ్మెల్సీ. ఎమ్మెల్యేగా

గెలిచిన పల్లా రాజేశ్వర్ రెడ్డి రాజీనామా చేయడంతో వచ్చిన పట్టభద్రుల ఎమ్మెల్సీకి కాంగ్రెస్ అభ్యర్థిగా తీన్మార్ మల్లన్నను ప్రకటించారు.నిజానికి ఈ స్థానానికి 2021లో ఎన్నికలు జరిగినప్పుడు మల్లన్న ఇండిపెండెంట్ గా పోటీ చేశారు. తెలంగాణ ఉద్యమ నేత కోదండరాంను కూడా దాటేసి రెండో స్థానంలో నిలిచారు. 2021లో జరిగిన నల్లగొండ, ఖమ్మం, వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో టీఆర్ఎస్ అభ్యర్థి పల్లా రాజేశ్వర్ రెడ్డికి గట్టి పోటీ ఇచ్చారు. అప్పట్లో బీఆర్ఎస్ అధికారంలో ఉంది. పల్లా రాజేశ్వర్ రెడ్డి విద్యా సంస్థల అధినేత. ఆయన తన నెట్ వర్క్‌ను ఉపయోగించుకుని పట్టభద్రుల ఓట్లను పెద్ద ఎత్తున ఎన్‌రోల్ చేయించారు. పకడ్బందీగా పోల్ చేయించుకోగలిగారు. అయినా రెండో స్థానంలో నిలిచారు నవీన్ కుమార్.రాజకీయంగా ఎదగాలనే ఆకాంక్ష ఉన్న ఆయన తరచూ ఎన్నికల్లో పోటీ చేస్తూ ఉంటారు. అంతకు ముందు హుజూర్ నగర్ ఉపఎన్నికల్లో కూడా పోటీ చేశారు. అయితే కనీస ప్రభావం కూడా చూపించలేదు. ఇ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేసి.. రెండో స్థానంలో ఉన్నారు. ఉద్యమ నేతగా అందరి ప్రశంసలు పొందిన కోదండరాం కూడా ఆ ఎన్నికల్లో పోటీ చేశారు. కానీ మల్లన్న తర్వాత స్థానంలోనే ఉండిపోయారు. ఇప్పుడు కాంగ్రెస్ మద్దతుతో పోటీ చేస్తున్నందున గెలుపొందుతామన్న నమ్మకంతో ఉన్నారు. బీఆర్ఎస్ , బీజేపీ తమ అభ్యర్థుల్ని ప్రకటించాల్సి ఉంది. ఇప్పటికే మహబూబ్ నగర్ స్థానిక సంస్థ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ జరిగింది. కోడ్ కారణంగా కౌంటింగ్ వాయిదా పడింది.

లోకసభ తర్వాత స్థానిక సమరం

జూన్ నెలలో స్థానిక సంస్థల ఎన్నికలు

హైదరాబాద్, ఏప్రిల్ 26 అక్షరం న్యూస్

లోక్‌సభ ఎన్నికల అనంతరం తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు రాష్ట్ర ఎన్నికల సంఘం సమాయత్తం అవుతోంది. ఇందుకు ఏర్పాట్లు చేస్తోంది. ఈ ఎన్నికలను ఈవీఎంలతో కాకుండా బ్యాలెట్ బాక్సులతో నిర్వహించాలని ఈసీ నిర్ణయించింది. ఈమేరకు బ్యాలెట్ బాక్సులకు సంబంధించిన సీళ్లు, చిరునామా ట్యాగ్‌లను మే 15లోగా ముద్రించాలని పంచాయతీరాజ్ కమిషనర్‌ను ఎస్ఈసీ ఆదేశించింది.తెలంగాణలో సర్పంచుల పదవీకాలం గత ఫిబ్రవరి 1వ తేదీతో ముగిసింది. మండల, జిల్లా పరిషత్ ప్రాదేశిక నియోజకవర్గ సభ్యులు పదవీకాలం జూలై 3వ తేదీతో ముగియనుంది. ఈ నేపథ్యంలో స్థానిక సంస్థల ఎన్నికల కోసం ఎస్ఈసీ కసరత్తు మొదలు పెట్టింది. గ్రామ పంచాయతీ ఎన్నికలు వాయిదా పడడంతో ప్రత్యేక అధికారుల పాలన కొనసాగుతోంది. లోక్‌సభ ఎన్నికల తర్వాత స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు రాష్ట్ర ప్రభుత్వం సంకేతాలు ఇచ్చింది. ఈ నేపథ్యంలో ఎన్నికల సంఘం ఏర్పాట్లు స్పీడప్ చేసింది.ఇక, పంచాయతీలు, మండల, జిల్లా పరిషత్‌లకు సంబంధించిన రిజర్వేషన్ల వివరాలను కూడా రాష్ట్ర ఎన్నిల సంఘం ఇప్పటికే సేకరించింది. తాజాగా బ్యాలెట్ బాక్సులను సిద్ధం చేస్తోంది. రాష్ట్రంలో మొదటి నుంచి పంచాయతీ ఎన్నికలను బ్యాలెట్ బాక్సులతోనే నిర్వహిస్తోంది. ఈసారి కూడా అదే రీతిలో జరిపించాలని రాష్ట్ర ఎన్నికల సంఘం నిర్ణయించింది. ఈ బ్యాలెట్ బాక్సులకు కాగితపు సీళ్లు, చిరునామా ట్యాగ్‌లు అంటించాల్సి ఉంది. దీనికోసం వాటి ముద్రణ చేపట్టాలని నిర్ణయించింది. పేపర్ సీళ్లతోపాటు పోలింగ్ కేంద్రం, గ్రామం, మండలం, జిల్లాలను సూచించే ట్యాగ్‌లను ఆంగ్ల, తెలుగు భాషల్లో ముద్రించాలని నిర్ణయించింది. వీటిని హైదరాబాద్‌లోని ప్రింటింగ్ ప్రెస్‌లో ముద్రించాలని పంచాయతీరాజ్ కమిషనర్‌కు సూచించింది.లోక్‌సభ ఎన్నికల ప్రక్రియ జూన్ నాలుగో తేదీతో ముగుస్తుంది. అనంతరం స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించే వీలుంది. తేదీలపై రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాల్సి ఉంది. ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లపై స్పష్టత రావాల్సి ఉంది. బీసీ కమిషన్ చైర్మన్ వకుళాభరణం కృష్ణమోహన్ నేతృత్వంలో ఇప్పటికే స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్లపై కసరత్తు చేపట్టింది. రాష్ట్ర ప్రభుత్వం అనుమతి ఇస్తే జూన్‌లో ఎన్నికల కోడ్ ముగిసిన తర్వాత రెండు మూడు నెలల వ్యవధిలో అభిప్రాయ సేకరణ చేసి నివేదిక సమర్పించే అవకాశం ఉంది. దీనిని ప్రభుత్వం ఆమోదించి రిజర్వేషన్లు ఖరారు చేసి ఎన్నికల సంఘానికి తెలియజేయాల్సి ఉంటుంది.

మహిళా ఐక్య వేదిక కార్యవర్గ సమావేశం

కర్నూలుఏప్రిల్ 26 (అక్షరం న్యూస్

స్థానిక బి క్యాంపులో గల యస్సీ యస్టీ బిసి మైనార్టీ మహిళా ఐక్య వేదిక ప్రధాన కార్యాలయంలో కార్యవర్గ సమావేశం మహిళా ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షురాలు నంది విజయలక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా మహిళా ఐక్య వేదిక వ్యవస్థాపక అధ్యక్షురాలు పట్నం రాజేశ్వరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా పట్నం రాజేశ్వరి మాట్లాడుతూ కమిటీ సభ్యులు అందరూ కలిసికట్టుగా శ్రమించి మహిళా ఐక్య వేదికను మరింత బలోపేతం చేయాలని ఆమె ఉమ్మడి జిల్లాల కార్యవర్గ సభ్యులను కోరారు. కర్నూలు జిల్లా మరియు నంద్యాల జిల్లాలోని అన్ని మండలాల్లో మహిళా ఐక్య వేదిక కమిటీ నిర్మాణాలు చేపట్టాలని, ఆమె కమిటీ సభ్యులకు తెలిపారు. మహిళ తన ఆత్మగౌరవం, హక్కులకై నిరంతరం పోరాడాల్సిన పరిస్థితి ప్రస్తుత సమాజంలో ఉందని ఆమె అన్నారు. మహిళలపై జరుగుతున్న అత్యాచారాలకు, హత్యలకు, దాడులకు, వ్యతిరేకంగా మహిళలంతా ఏకమై పోరాటాలకు సిద్ధం కావాలని ఆమె మహిళా ఐక్య వేదిక కార్యవర్గానికి పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ముడియం సునీత, హుస్సేన్ బీ, కటికె భాను, పెద్దక్క, ఆకుతోట పద్మావతి,దస్తగిరమ్మ, ఖాసింబీ, లక్ష్మేశ్వరి, షేకున్ బీ, అమీనాబీ, ప్రభావతి , మరియమ్మ, తదితరులు పాల్గొన్నారు.

శ్రీవారిని దర్శించుకున్న భారత ఉప రాష్ట్రపతి జగదీప్ ధనఖడ్

తిరుమలఏప్రిల్ 26 అక్షరం న్యూస్

తిరుమల శ్రీ వేంకటేశ్వరస్వామివారిని శుక్రవారం ఉదయం భారత ఉప రాష్ట్రపతి జగదీప్ ధనఖడ్ కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకున్నారు.ఉప రాష్ట్రపతి శుక్రవారం ఉదయం తిరుమలలోని రచన విశ్రాంతి భవనంకు చేరుకున్నారు. అక్కడి నుంచి శ్రీవారి ఆలయానికి చేరుకున్న ఉప రాష్ట్రపతి టీటీడీ ఈవో ఏవి.ధర్మారెడ్డి సాదరంగా అహ్వానించగా, అర్చక బృందం ఆలయ మర్యాదలతో ఇస్తికఫాల్ స్వాగతం పలికారు. ఆలయంలో ధ్వజస్తంభానికి నమస్కరించిన అనంతరం ఉప రాష్ట్రపతి శ్రీవారిని దర్శించుకున్నారు. అనంతరం భారత ఉప రాష్ట్రపతి జగదీప్ ధనఖడ్

మీడియాతో మాట్లాడుతూ, దేశంలోని ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని శ్రీవారిని ప్రార్థించినట్లు తెలిపారు. తిరుమల క్షేత్రం ప్రాచీన భారతీయ సంస్కృతి, నాగరికతలో మహోన్నతమైనదని చెప్పారు. టీటీడీ పరిపాలన, భక్తులకు అందిస్తున్న సేవలు అన్ని మతాలకు ఆదర్శంగా నిలుస్తోందన్నారు. ఈ భూమ్మీద నివసించే మానవాళిలో 1/6 వంతు భారతీయులని, పురాతన నాగరికతకు భారత భూమి జన్మస్థానమని వివరించారు. అనంతరం రంగనాయకుల మండపంలో ఉప రాష్ట్రపతికి వేదాశీర్వచనం చేశారు. ఈవో శ్రీవారి శేష వస్త్రాన్ని, తీర్థప్రసాదాలను, ఉప రాష్ట్రపతి శ్రీ జగదీప్ ధనఖడ్కు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ డిప్యూటీ ఈఓ లోకనాథం, ఇతర అధికారులు పాల్గొన్నారు.

ట్రాక్టర్ బోల్తా..ఒకరి మృతి

మన్యం ఏప్రిల్ 26అక్షరం న్యూస్ ట్రాక్టర్ బోల్తా పడిన ఘటనలో మన్యం జిల్లా బలిజిపేట మండలం పెదపెంకికి చెందిన యాకల సత్తమ్మ దుర్మరణం చెందగా నాలుగేళ్ల చిన్నారితో సహా మరో 15 మంది తీవ్రంగా గాయపడ్డారు. పెదపెంకి, గళావల్లి గ్రామాలకు చెందిన వారితో పాటు, తెర్లాం మండలం కాలంరాజుపేటకు చెందిన వారు వంగర మండలం పటువర్ధనంలో జరిగిన ఓ వివాహానికి వచ్చారు. ట్రాక్టర్‌లో తిరిగి ప్రయాణిస్తుండగా గ్రామ సమీపంలో బోల్తా పడింది. దీంతో పెదపెంకికి చెందిన సత్తమ్మ ట్రాక్టర్ ట్రక్కు కింద పడి దుర్మరణం చెందింది. పడాల లక్ష్మి, పడాల సత్యం, ముగడ పైడమ్మ, నాగళ్ళ పారమ్మ, యకల సన్యాసి, యాకల లీలతోపాటు మరికొందరికి గాయపడ్డారు. స్థానికులు 108కి సమాచారం అందించడంతో ఘటనా స్థలానికి చేరుకున్న వంగర, బలిజి పేట అంబులెన్స్‌లు రాజాంలో గల ఓ ప్రైవేట్ ఆసుపత్రికి క్షత గాత్రులను తరలించారు. విషయం తెలుసుకున్న వంగర ఎస్ఐ వైవి జనార్దన్ ఘటన స్థలానికి చేరుకుని కేసు దర్యాప్తు చేస్తున్నారు. రాజాం రూరల్ సిఐ ఎస్ శ్రీనివాస్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రుల వద్దకు వెళ్లి పరిశీలించి వివరాలు నమోదు చేశారు.

మాట తప్పితే రీకాల్ చేయాల్సిందే

- **సుజనా నోట దమ్మున్నమాట**
- **పశ్చిమలో ఎక్కడ చూసినా ఇదే చర్చ**

విజయవాడఏప్రిల్ 26 అక్షరం న్యూస్

ఇచ్చిన హామీలు అమలు చేయని పక్షంలో ప్రజా ప్రతినిధులను రీ కాల్ చేసే విధానం రావాలని పశ్చిమ నియోజక వర్గ బీజేపీ అభ్యర్థి యలమంచిలి సత్యనారాయణ చౌదరి (సుజనా చౌదరి) అభిప్రాయపడుతున్నారు. దేశంలో ప్రస్తుతం ఈ విధానం లేకపోయినా రీకాల్ విధానాన్ని అమలు చేయాలని కోరుతున్నారు.

సహజంగా రాజకీయ నాయకులు రీకాల్ విధానాన్ని అంగీకరించరు. అయితే ఈ విధానాన్ని అమలు చేయడం అవసరమేనని సుజనా చౌదరి అభిప్రాయపడుతున్నారు.ఎన్నికల సమయంలో నాయకులు ఆచరణ సాధ్యం కాని హామీలు గుప్పిస్తుంటారు. ఎన్నికల్లో గెలిచాక ప్రజల గురించి పట్టించుకోకుండా మొహం చాటేస్తుంటారు. ఇలాంటి నేతలు మరోసారి ప్రజల్లోకి రాకుండా ఉండాలంటే రీకాల్ చేయాలన్నది సుజనా చెబుతోన్న మాట... మాట తప్పే నాయకులను వెనక్కు రప్పించే విధానం వస్తే ప్రజలకు మేలు జరుగుతోందని ఇప్పుడు జరుగుతోన్న చర్చ.. ఇదే జరిగితే ప్రజా ప్రతినిధులు ప్రజల కోసం తప్పనిసరిగా పని చేసే పరిస్థితులు ఏర్పడతాయి. ఈ విధానం ఇప్పటి రాజకీయ వ్యవస్థలో ఉండాల్సిందేనని సుజనా గట్టిగా విశ్వసిస్తున్నారు. కొద్దిరోజులుగా పశ్చిమలో జరుగుతున్న ఎన్నికల ప్రచారం లో సుజనా ఇదే అంశాన్ని ప్రస్తావిస్తున్నారు. దీనిపై రాజకీయ వర్గాల్లో ఆసక్తికర చర్చ సాగుతోంది. రీకాల్ విధానం గనుక అమలు జరిగితే అందుకు తాను సైతం సిద్ధమేనని సుజనా ధీమాగా చెబుతున్నారు. ఎంతో ఆత్మ విశ్వాసంతో సుజనా రీకాల్ అంశాన్ని ప్రస్తావిస్తున్న విధానాన్ని ప్రజలు హర్షిస్తున్నారు.

రిమాండ్ ఖైదీ ఆత్మహత్య

నెల్లూరుఏప్రిల్ 26 అక్షరం న్యూస్

నెల్లూరు జిల్లా జైలులో కలకలం చెలరేగింది. దుర్గా అనే ఖైదీ ఉరేసుకుని జైలులో ఆత్మహత్య చేసుకున్నాడు. దాంతో జైలు అధికారులు ఖైదీ కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చారు. ఇటీవల భర్త హత్య కేసులో జైల్లో రిమాండ్ ఖైదీగా దుర్గ వున్నాడు.అధి కారులు దుర్గ డెడ్ బాడీని నెల్లూరు ప్రభుత్వ ఆసుపత్రిక తరలించారు.

నల్గొండ బీఆర్ఎస్‌లో పొలిటికల్ ఫైట్

గాదరి కిషోర్‌పై గుత్తా వర్గీయల ఎటాక్

నల్గొండ, ఏప్రిల్ 26((అక్షరం న్యూస్

లోక్‌సభ ఎన్నికల వేళ నల్గొండ జిల్లా రాజకీయాలు చాలా వేగంగా మారుతున్నాయి. గుత్తా సుఖేందర్ రెడ్డి ఫ్యామిలీ, బీఆర్ఎస్ మధ్య ఏర్పడిన గ్యాప్ మరింత పెరుగుతోంది. ఆయన పార్టీ మారడం ఖాయమని భావించిన బీఆర్ఎఎస్ విమర్శల దాడి పెంచింది. వాస్తవాలు చెప్పిన తన నేతపై అనవసరంగా దాడి చేస్తున్నారని గుత్తాసుఖేందర్ రెడ్డి వర్గం అదే స్థాయిలో కౌంటర్ అటాక్ మొదలైంది. పార్టీ మారుతున్నట్టు ఎక్కడా చెప్పకపోయినా గుత్తా సుఖేందర్ రెడ్డి... ప్రస్తుతం తాను ఉన్న పార్టీపై తీవ్ర విమర్శలు చేశారు. పార్టీలో ఉన్న లోపాలు ఎత్తి చూపారు. తను పార్టీ లోకి ఎలాంటి హామీ ఇచ్చి తీసుకు వచ్చారో కూడా వివరించారు. ఓటమికి కారణాలపై కూడా తన విశ్లేషణ తెలిపారు. తన వారసుడి విషయంలో ఏం జరిగిందో పేర్కొన్నారు. గుత్తాసుఖేందర్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు బీఆర్ఎస్‌లో కలకలం రేపాయి. పార్టీని వీడి వెళ్లేందుకు సిద్ధమైన గుత్తా తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ విరుచుకుపడ్డారు. గాదరి చేసిన వ్యాఖ్యలపై గుత్తా సుఖేందర్ రెడ్డి వర్గీలు అదే స్థాయిలో రియాక్ట్ అవుతున్నారు. జిల్లా పరిషత్ వైస్ ఛైర్మన్ ఇరిగి పెద్దులు మాట్లాడుతూ "40 ఏళ్ల సుదీర్ఘ రాజకీయ అనుభవం కలిగిన గుత్తా సుఖేందర్ రెడ్డిని విమర్శించే స్థాయి గాదరి కిషోర్‌కు లేదు. ఒక ఉపాధ్యాయుని కొడుకై ఉండి కనీసం వయసులో తన తండ్రి కన్నా పెద్దవాడిని గౌరవించే సంస్కారం లేని వ్యక్తి కిశోర్. ఉస్మానియా యూనివర్సిటిలో వేల మంది చేసిన ఉద్యమాలను తన ఖాతాలో వేసుకొని స్నేహితులను ముంచారు. ఉద్యమకారుడి కోటాలో ఓఒం టికెట్ తెచ్చుకొని తుంగతుర్తి ప్రాంతానికి చేసింది ఏమి లేదు.ఇసుక దందానీ వృత్తిగా మార్చుకొని వందల కోట్లు సంపాదించారు. తెలంగాణ ఉద్యమం టైంలో చందాలు వసూలు చేసి సొంతానికి వాడుకున్నారు. అని విమర్శించారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో పార్టీ పతనానికి ప్రధాన కారుకుడు కిషోర్ అని గుత్తా వర్గీయుల నుంచి వస్తున్న ప్రధాన విమర్శ. దొంగ నోట్ల కేసులు, ఇసుకదందాలు, భూ కబ్జాలు, బ్లాక్ మెయిల్ చేసి పార్టీ పరిస్థితిని దిగజార్చాలని ఆరోపించారు. స్థాయి మరిచి చిన్నా, పెద్దా తేడా లేకుండా మాట్లాడితే ప్రజలు తరిమి కొడతారని వార్నింగ్ ఇచ్చారు. మరోసారి గుత్తా సుఖేందర్ లాంటి వ్యక్తిపై మాట్లాడితే నాలుక కోస్తామని వార్నింగ్ ఇచ్చారు. ఎన్నికల టైంలో బీఆర్ఎస్‌లో నేతల మధ్య మాటల యుద్ధం కొత్త చర్చకు దారి తీసింది

మానేరు బ్రిడ్జి కూల్చివేతపై యాక్షన్ షురూ

కాంట్రాక్టర్ దగ్గర నుంచి పైసల వసూల్

కరీంనగర్, ఏప్రిల్ 26 ((అక్షరం న్యూస్

పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలం ఓడేడు వద్ద పెనుగాలులకు కుప్పకూలిన మానేర్ బ్రిడ్జి పై ప్రభుత్వం చర్యలు చేపట్టింది. కాంట్రాక్టర్ ను ఇప్పటికే బ్లాక్ లిస్టులో పెట్టిన ప్రభుత్వం, కూలిన బిడ్జికి అయ్యే ఖర్చును కాంట్రాక్టర్ నుంచే వసూలు చేయాలని నిర్ణయించింది. పిల్లర్లు(పియర్స్) కూడా నాణ్యత లోపంతో ఉన్నట్లు తేలితే క్రిమినల్ చర్యలు చేపట్టేందుకు సిద్ధమయ్యింది.మొన్న వీచిన పెనుగాలులకు పెద్దపల్లి-జయశంకర్ భూపాలపల్లి జిల్లాలను కలుపుతు ఓడేడు-గరిమిళ్ళపల్లి గ్రామాల మధ్య మానేర్ పై 49 కోట్ల వ్యయంతో 2016లో చేపట్టిన బ్రిడ్జి కుప్పకూలింది. బ్రిడ్జి కి సంబంధించిన మూడు గడ్డర్ లు కూలీపోవడంతో ఆర్ అండ్ బి సీఈ మోహన్ నాయక్ పరిశీలించారు. పేను గాలులకు కూలిన గడ్డర్ లను తనిఖీ చేశారు. గడర్స్ ల నిర్మాణానికి వాడిన సామాగ్రిని, రాడ్ల నాణ్యతను, పిల్లర్లను పరిశీలించి పడిపోయిన గడర్లను తొలగించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పనుల్లో జాప్యం.. నాణ్యత లోపం వల్ల శ్రీ సాయి కన్స్ట్రక్షన్ కాంట్రాక్టర్ ను గత జనవరిలో తొలగించామని స్పష్టం చేశారు. 2016లో 49 కోట్ల వ్యయంతో చేపట్టిన బ్రిడ్జి ఇప్పటి వరకు 40 శాతం పనులు పూర్తయ్యాయని చెప్పారు. అనుకున్న సమయానికి పనులను పూర్తి చేయలేకపోవడంతో పాటు నాణ్యత ప్రమాణాలు పాటించడం లేదనే పిర్యాదులతో కాంట్రాక్టర్ ను గత జనవరిలో తొలగించడంతో పాటు కోటి 70 లక్షలు జప్తు చేశామని చెప్పారు. రెండు సంవత్సరాలుగా గడర్స్ లను కట్టె చెక్కల మీద చాలారోజులుగా పెట్టడంతో ఒకదానిపై ఒకటి వాలి గాలికి కింద పడ్డాయని తెలిపారు. చేసిన పనులకు 20 కోట్ల వరకు బిల్లు పేమెంట్ చేశామని ఇంకా 60 లక్షల రూపాయలను సంబంధిత కాంట్రాక్టర్ కు ఇవ్వాల్సి ఉందన్నారు. జరిగిన నష్టం మొత్తం కాంట్రాక్టర్ నుంచి వసూలు చేస్తామని చెప్పారు. పిల్లర్ల నిర్మాణంలో సైతం నాణ్యత లేదంటున్నారని దాన్ని తనిఖీ చేసి నాణ్యత లోపం ఉంటే కాంట్రాక్టర్ తోనే ఆపనులకు అయ్యే ఖర్చు మొత్తం వసూలు చేయడంతోపాటు క్రిమినల్ చర్యలు చేపడుతామన్నారు.కూలిపోయిన బ్రిడ్జిని పునఃర్నిర్మించేందుకు త్వరలోనే టెండర్ పిలుస్తామని సిఈ మోహన్ నాయక్ తెలిపారు. ప్రభుత్వ అనుమతికోసం ఫైల్ పంపించామని చెప్పారు. ప్రస్తుతం పార్లమెంట్ ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున ఎన్నికల అనంతరం బ్రిడ్జి నిర్మాణపనులు చేపడుతామన్నారు. నిర్మాణ అంచనా వ్యయం 70 కోట్లకు చేరనుంది. బ్రిడ్జి డ్యామేజ్ తో మేలుకొన్న అధికారయంత్రాంగం ఇప్పటికైనా పనులు వేగవంతం చేయాలని స్థానికులు కోరుతున్నారు. ఇప్పటికే 8 ఏళ్ళుగా బ్రిడ్జి నిర్మాణం పనులు మూడు అడుగులు ముందుకు ఆరు అడుగులు వెనక్కి అన్న చందంగా సాగడంతో స్థానికులు అసహనంతో ఉన్నారు. వర్షాకాలంలోగా పనులు పూర్తి చేసేల చర్యలు చేపడితే రెండు జిల్లాల మధ్య రాకపోకలకు ఇబ్బంది ఉండదని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.

భువనగిరి కమలంలో కుమ్ములాటలు ముంచుతాయా

నల్గొండ, ఏప్రిల్ 26 (అక్షరం న్యూస్

రాష్ట్రంలోని 17 లోక్ సభా నియోజకవర్గాలో పోటీలో ఉన్న ఆ పార్టీ , తమ అభ్యర్థులు కచ్చితంగా గెలుస్తారన్నఅంచనాలో ఉన్న స్థానాలను ఏ కేటగిరీగా, కష్టపడితే గెలుస్తామన్న ధీమా ఉన్న స్థానాలను బి కేటగిరీగా, గట్టిపోటీ ఇచ్చి గౌరవ ప్రదమైన స్థాయిలో ఓటింగ్ శాతం నమోదు చేస్తామన్న నియోజక వర్గాలను సి కేటగిరీగా విభజించుకుని ఆ మేర వ్యూహాలు రచించుకుందని చెబుతున్నారు.అలాంటి వాటిలో బి కేటగిరిలో అంటే, కొద్దిగా కష్టపడితే గెలిచే అవకాశం ఉన్న సీట్లలో భువనగిరి ఒకటి. ఇక్కడి నుంచి మాజీ ఎంపీ డాక్టర్ బూర నర్సయ్య గౌడ్ అభ్యర్థిగా బరిలో ఉన్నారు. ఇపుడు అభ్యర్థికి, స్థానిక నేతల మధ్య పొసగకపోవడం సమస్యగా మారింది.భువనగిరి బీజేపీలో సీనియర్ నాయకుల మధ్య గ్రూప్ గొడవలు జరుగుతున్నాయని సమాచారం అందుతోంది. నియోజకవర్గ అభ్యర్థి డాక్టర్ బూర నర్సయ్య గౌడ్ సీనియర్లను పక్కన పెట్టి, కేవలం తన సామాజిక వర్గానికే ప్రాధాన్యం ఇస్తూ.. కుల రాజకీయాలు చేస్తున్నారన్నది పార్టీ నాయలకు ఆరోపణ.జిల్లా అధ్యక్షుడు శ్యాంసుందర్ రావు, 2023 అసెంబ్లీ ఎన్నికల్లో భువనగిరి అభ్యర్థిగా పోటీ చేసి ఓడిపోయిన గూడూరు నారాయణరెడ్డి వంటి సీనియర్ నేతలతో ఎంపీ అభ్యర్థి బూరకు పొసగడం లేదన్న విమర్శలు వస్తున్నాయి. మరో ఇరవై రోజుల్లోపే పోలింగ్ జరగనున్న తరుణంలో పార్టీ నాయకుల మధ్య జరుగుతున్న గ్రూప్ వార్ తో పార్టీ శ్రేణులు అయోమయంలో పడ్డాయి. ప్రచారంలో తమను పట్టించుకోక పోవడం, తమను పక్కన పెట్టి, ఏక పక్షంగా వ్యవహరించడం వంటి ఆరోపణలు పార్టీ నాయకుల నుంచి వస్తున్నాయి.పార్టీ నాయకులు కొందరు మరో అడుగు ముందుకేసి పార్టీ అభ్యర్థి డాక్టర్ బూర నర్సయ్య గౌడ్ బీఆర్ఎస్ కు కోవర్ట్ గా పనిచేస్తున్నారని కూడా ఆరోపిస్తున్నారు. వాస్తవానికి డాక్టర్ బూర 2014 లో బీఆర్ఎస్ నుంచి ఇదే నియోజకవర్గంలో ఎంపీగా విజయం సాధించారు.అదే బీఆర్ఎస్ నుంచి 2019 లో 5వేల ఓట్ల స్వల్ప తేడాతో ఓటమి పాలయ్యారు. మునుగోడు అసెంబ్లీ నియోజకవర్గానికి 2021 లో జరిగిన ఉప ఎన్నికల సమయంలో ఆయన బీఆర్ఎస్ ను వీడి బీజేపీ కండువా కప్పుకున్నారు. ఈ పార్లమెంటు ఎన్నికల్లో ఎంపీ టికెట్ తెచ్చుకుని పోటీలో ఉన్నారు.

కోటి దాటేసిన హైదరాబాద్ ఓటర్లు

హైదరాబాద్, ఏప్రిల26 (అక్షరం న్యూస్

గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో ఓటర్ల సంఖ్య కోటి దాటింది. తెలంగాణ మొత్తం ఓటర్లలో ఇది 30 శాతంగా ఉంది. కానీ గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో ఓటింగ్ శాతం కనిష్టంగానే నమోదు అవుతుంది. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాలో మొత్తం ఓటర్ల సంఖ్య కోటి దాటింది. వేగంగా విస్తరిస్తున్న నగరంతో పాటు ఓటర్ల సంఖ్య కూడా గణనీయంగా పెరిగింది. 2019 లోక్ సభ ఎన్నికల నుంచి ప్రస్తుతం జరగనున్న ఎన్నికల వరకు సుమారు 15 లక్షల మందికి పైగా కొత్త ఓటర్లు నమోదు అయినట్లుగా అధికారులు అంచనా వేస్తున్నారు.ఎన్నికల కమిషన్ లెక్కల ప్రకారం... ప్రస్తుతం గ్రేటర్ లోని హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల పరిధిలో ఓటర్ల సంఖ్య 1.05 కోట్లు దాటింది. మొత్తం తెలంగాణ ఓటర్లలో ఇది 30% ఉంటుందని అంచనా.ప్రధాన పార్టీల గెలుపోటములను ప్రభావితం చేసే ఓటర్ల సంఖ్య ఉన్నప్పటికీ... గ్రేటర్ హైదరాబాద్ లో మాత్రం ఓటింగ్ శాతం మాత్రం సగం దాటి ముందుకు వెళ్లడం లేదు. ఈ క్రమంలోనే నగరంలోని ఓటర్లలో అవగాహన పెంచేందుకు ఎన్నికల కమిషన్ ఇప్పటికే పలు అవగాహన కార్యక్రమాలు చేపట్టింది. ప్రధాన కూడళ్లు, బస్ స్టేషన్ ,రైల్వే స్టేషన్, తదితర ప్రాంతాల్లో సాంస్కృతిక ప్రదర్శనలు, వీధి నాటకాలు, తదితర కార్యక్రమాల ద్వారా అవగాహన కల్పించేందుకు చర్యలు చేపట్టింది. మరోవైపు కాలనీ సంక్షేమ సంఘాలు, సీనియర్ సిటిజన్ సంఘాలు, ఫారం ఫర్ గుడ్ గవర్నెన్స్ వంటి ప్రధాన సంస్థలు ఓటింగ్ శాతాన్ని పెంచేందుకు విశేషంగా కృషి చేస్తున్నాయి. ఎన్నికల గడువు సమీపిస్తున్నప్పటికీ రాజకీయ పార్టీల ప్రచారం మాత్రం ఇంకా జోరు అందుకోలేదు. గత అసెంబ్లీ ఎన్నికలకు నెల రోజుల ముందు నుంచే ప్రచారాలు మొదలు పెట్టినప్పటికీ.....ఈసారి ఎన్నికల్లో మాత్రం అలా కనిపించడం లేదు.ఎన్నికల కమిషన్ లెక్కల ప్రకారం... 2019 లోక్ సభ ఎన్నికల నాటికి గ్రేటర్ లో 90.47 లక్షల మంది ఓటర్లు ఉంటే గతేడాది నవంబర్ నాటికి ఆ సంఖ్య 99 లక్షలకు చేరింది. ప్రస్తుతం ఓటర్ల సంఖ్య 1.05 కోట్లకు చేరింది. అంటే ఈ లోక్ సభ ఎన్నికల్లో 15 లక్షల మంది కొత్తగా తమ ఓటు హక్కు వినియోగించుకోనున్నారు. ప్రస్తుతం హైదరాబాద్లో 45.7 లక్షలు, రంగారెడ్డి జిల్లాలో 31 లక్షలు, మేడ్చల్ జిల్లాలో 21.78 లక్షల మంది ఓటర్లు ఉన్నారు.ఈ మొత్తం ఓటర్లలో 54.2 లక్షల మంది పురుషులు ఉండగా..... 51.23 లక్షల మంది మహిళా ఓటర్లు ఉన్నారు. శేరిలింగంపల్లి అసెంబ్లీ నియోజకవర్గంలో అత్యధికంగా 7.4 లక్షల మంది ఓటర్లు ఉండగా... చార్మినార్ పరిధిలో అత్యల్పంగా 2.28 లక్షల మంది ఓటర్లు ఉన్నట్లు అధికారులు తెలిపారు. లోక్ సభ ఎన్నికలు జరగనున్న హైదరాబాద్, సికింద్రాబాద్, మల్కాజిగిరి ,నియోజకవర్గాల్లో ఈ ఓటర్లు ఏ పార్టీకి పట్టం కట్టనున్నారో మరికొద్ది రోజుల్లో తేలిపోనుంది. కోటికి పైగా ఓటర్లు ఉన్న గ్రేటర్ ఓటర్లను ప్రసన్నం చేసుకోవడంలో ఏ పార్టీ ముందంజలో ఉంది? నగర ఓటర్లు ఎటువైపు మొగ్గు చూపుతారు అనేది ప్రస్తుతం ఆసక్తికరంగా మారింది. గత అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్రమంతా కాంగ్రెస్)ప్రభంజనం కనిపించినా.. హైదరాబాద్ ఓటర్లు మాత్రం బిఆర్ఎస్ కే పట్టం కట్టారు.గ్రేటర్ ఓటర్ల తీరు....పేరు గొప్ప ఊరు దిబ్బ అన్నట్టుగానే మారింది. సాధారణంగానే మధ్యతరగతి, ఆపై వర్గాలు ఎన్నికల ప్రక్రియకు దూరంగా ఉంటున్నారు. వాసి కంటే రాశి ఎక్కువ అన్నట్టు...ఓటర్ల సంఖ్య ఎక్కువగా ఉన్నప్పటికీ ఓటింగ్ లో పాల్గొనేవారు తక్కువ. మరోవైపు ప్రతిసారి ఎన్నికల సందర్భంగా లక్షలాది మంది నగరవాసులు సొంతుల్లకు వెళతారు. ఈసారి కూడా అదే పరిస్థితి నెలకొనే అవకాశం ఉంది. చాలామందికి హైదరాబాద్ తో పాటు సొంత ఊళ్లలో కూడా ఓటు హక్కు ఉన్నాయి. ఊరిలో ఓటు వేయడం ద్వారా తమ ఉనికిని చాటుకునేందుకు ఎక్కువ మంది నగర వాసులు సొంతూళ్లకు వెళతారు. ఈసారి మే 13న జరిగిన లోక్ సభ ఎన్నికలకు సైతం నగరవాసులు....ఏపీలో సొంతుళ్లకూ పెద్ద సంఖ్యలో తరలి వెళ్లే అవకాశం ఉంది. దీంతో హైదరాబాద్ లో ఈసారి మునుపటి కన్నా తక్కువగా నమోదు అయ్యే అవకాశం లేకపోలేదని పలు సంస్థలు చెబుతున్నాయి.

కాంగ్రెస్ కాదు... రేవంత్ టార్గెట్

హైదరాబాద్, ఏప్రిల్ 26 (((అక్షరం న్యూస్

తెలంగాణలో లోక్ సభ ఎన్నికలు కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ మధ్య ముక్కోణపు పోరాటంలా సాగుతున్నాయి. పైకి ఇలా కనిపిస్తున్నా జరుగుతున్న రాజకీయాన్ని చూస్తే మాత్రం.. రేవంత్ వర్సెస్ బీజేపీ వర్సెస్ బీఆర్ఎస్ అన్నట్లుగా పోరాటం జరుగుతోంది. అటు భారతీయ జనతా పార్టీ, ఇటు బీఆర్ఎస్ పార్టీ కూడా పూర్తిగా కాంగ్రెస్ పార్టీని కార్నర్ చేయడం లేదు. రేవంత్ రెడ్డినే టార్గెట్ చేస్తున్నాయి. రేవంత్ రెడ్డి సీఎంగా ఉండరని ప్రభుత్వం కూలిపోతుందని హెచ్చరికలు కూడా చేస్తున్నాయి. రేవంత్ రెడ్డి కూడా తనపై బీఆర్ఎస్, బీజేపీ కలిసి కుట్ర పన్నుతున్నాయని పాలమూరు బిడ్డ సీఎం పదవిలో ఉండకుండా చేసేందుకు కలిసిపోయారని అంటున్నారు రేవంత్ రెడ్డి ఆ రెండు పార్టీలు చేస్తున్న రాజకీయాన్ని అడ్వాంటేజ్ గా తీసుకుంటున్నారు. కాంగ్రెస్ పార్టీ కన్నా రేవంత్ రెడ్డే ప్రమాదకరంగా బీజేపీ, బీఆర్ఎస్ భావిస్తున్నాయా ? హామీలు అమలు చేయకపోతే రేవంత్ రాజీనామా చేస్తారా అని హరీష్ రావు సవాల్ చేశారు. రెడీ అని రేవంత్ రెడ్డి అన్నారు. లోక్ సభ ఎన్నికల తర్వాత ప్రభుత్వం ఉంటుందో ఉండదో చెప్పలేనని కేసీఆర్ అంటున్నారు. తనతో పాతిక మంది ఎమ్మెల్యేలు టచ్ లో ఉన్నారని అంటున్నారు. కానీ తాము ప్రభుత్వాన్ని పడగొడతామని ఆయన చెప్పడం లేదు. బీజేపీ పడగొడుతుందని జోస్యం చెబుతున్నారు. అగ్రనేతలే కాదు.. కేటీయార్, హరీష్ రావు, బీజేపీలో జీ కిషన్ రెడ్డి మొదలుకుని బండి సంజయ్, లక్ష్మణ్, డీకే అరుణ, ఏలేటి మహేశ్వరరెడ్డి, రఘునందనరావుకు ప్రతిరోజు రేవంత్ ను టార్గెట్ చేస్తున్నారు. కాంగ్రెస్ పార్టీని విమర్శించడం కంటే రేవంత్ ను టార్గెట్ చేయడం ద్వారా కాంగ్రెస్ పార్టీని ఓడించాలనుకుంటున్నారు. రేవంత్ రెడ్డిని రెండు ప్రధాన పార్టీలు టార్గెట్ చేస్తున్నాయంటే.. ఆయన బలం పెరిగిందనే అర్థం. నిజానికి కాంగ్రెస్ పార్టీని టార్గెట్ చేయాలి. ఆ పార్టీపై వ్యతిరేకత పెంచాలి. కానీ రేవంత్ రెడ్డిపై వ్యతిరేకత పెంచితే చాలని విజయం వస్తుందని..ఓటర్లు మారిపోతారని బీఆర్ఎస్, బీజేపీ అనుకుంటున్నాయి. ఆయన ముఖ్యమంత్రి కాబట్టి ఆయనను టార్గెట్ చేస్తున్నారని అనుకోవడానికి లేదు. రేవంత్ రెడ్డి ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం విస్తృతంగా శ్రమిస్తున్నారు .ఓ వైపు పీసీసీ చీఫ్ గా మరో వైపు సీఎంగా రెండు బాధ్యతల్ని నిర్వర్తిస్తున్నారు. కింది నుంచి ఎదిగిన రేవంత్ రెడ్డికి ఆ సామర్థ్యం ఉంది. కష్టపడి అనేకమంది ప్రత్యర్థులను ఎదుర్కొని చాకచక్యంతో సందర్భానికి తగ్గ నిర్ణయాలు తీసుకుని ఉన్నత స్థానానికి ఎదిగారు రేవంత్రెడ్డి. గ్రూపులకు నిలయమైన కాంగ్రెస్ లో చేరిన కొద్ది కాలంలోనే ముఖ్యమంత్రి అయ్యారు. చెప్పదలచుకున్నది సూటిగా సుత్తిలేకుండా చెప్పటం, విషయ పరిజ్ఞానం ఉండటం, జనాలకు ఆకట్టుకునే వాగ్ధాటి ఉండటం రేవంత్ స్టైల్. అందుకే ఆయన ప్రజల్లో తిరుగులేని నేతగా ఎదుగుతున్నారు. తెలంగాణ ఇచ్చిన పార్టీగా కాంగ్రెస్ పై ప్రజల్లో ఆదరణ ఉన్నా .. ఏకతాటిపైకి నడిపించే నాయకుడు లేకపోవడం వల్లనే రెండు సార్లు ఓడిపోయిందన్న అభిప్రాయం ఉంది. మూడో సారి ఎన్నికలు జరిగేనాటికి ఆ లోటును రేవంత్ రెడ్డి తీర్చేశారు. తనకు పీసీసీ చీఫ్ పోస్టు ఇవ్వడంపై పార్టీలో వ్యతిరేకత వచ్చినా ఆయన సమన్వయంతో సరి చేసుకున్నారు. ముఖ్యమంత్రి పదవి వచ్చినప్పుడు కూడా ఆయన అంతే అందర్నీ కలుపుకుని వెళ్లారు. ఇప్పుడు కోమటిరెడ్డి వెంకటరెడ్డి వంటి నేతలు కూడా ఆయనే పదేళ్లుగా సీఎంగా ఉంటారని చెబుతున్నారు. రేవంత్ రెడ్డి ఇక్కడే చాణక్యం చూపిస్తూ ఉంటారు. నల్లగొండ పర్యటనకు వెళ్లి.. కోమటిరెడ్డికి కూడా ముఖ్యమంత్రి అయ్యే అర్హత ఉందని చెబుతూ ఉంటారు. ఇలా నొప్పింపక ..తానొవ్వక అన్న పద్ధతిలో రేవంత్ రెడ్డి పార్టీలో పట్టు పెంచుకుంటూ ప్రజల్లో పలుకుబడి పెంచుకుంటూ ఇతర పార్టీలకు ప్రధాన ప్రత్యర్థిగా మారారు. రేవంత్ ప్రభుత్వం ఆరు నెలల్లో కూలిపోతుందని ఒకరు, లోక్ సభ ఎన్నిక లవుతూనే రేవంత్ పతనం మొదలవుతుందని మరొకరు, ఒక ఏడాది కంటే రేవంత్ ప్రభుత్వం కొనసాగదని ఇంకొకరు రేవంత్ పతనం కాంక్షిస్తున్నారు.రేవంత్అంతకు మించి కొనసాగితే తమ ఉనికి ప్రశ్నార్థకమవుతుందని వీళ్లంతా భయపడుతున్నారన్న కాంగ్రెస్ శ్రేణులు ఆరోపిస్తున్నాయి. బీజేపీ నేతలు కిషన్, బండి, రఘునందన్ ఇలా ప్రతిఒక్కరు ప్రతిరోజు రేవంత్ జపమే చేస్తున్నారు. తమ ఆరోపణలు, విమర్శలన్నింటినీ రేవంత్ ప్రధానంగానే చేస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పడిపోతుందని, పార్టీని రేవంత్ చీల్చేస్తాడని, రేవంత్ తెలంగాణా షిండే అయిపోతాడని కాంగ్రెస్ లో ఆయనపై నమ్మకం తగ్గించే వ్యూహం అమలు చేస్తున్నారు. వీరు ఎన్ని చేసినా రేవంత్ తనదైన శైలిలో ప్రచారం చేసుకుంటున్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో పది కిపైగా పార్లమెంట్ స్థానాల్లో గెలిపిస్తే రేవంత్ ఇమేజ్ మరింత పెరుగుతుంది. అప్పుడు మరింత ఎక్కువగా రేవంత్ వర్సెస్ ఇతర పార్టీలు అన్నట్లుగానే రాజకీయం మారుతుంది. రేవంత్ నీడలోనే కాంగ్రెస్ ఉండిపోతుంది.

దుమారం రేపుతున్న నయవంచన పోస్టర్లు

26హైదరాబాద్, ఏప్రిల26 (అక్షరం న్యూస్

హైదరాబాద్ లోని అనేక బహిరంగ ప్రదేశాల్లో బీజేపీకి వ్యతిరేకంగా బ్యానర్లు వెలిశాయి. వీటిని సామాన్యులు ఆసక్తిగా తిలకిస్తున్నారు. బీజేపీకి వైఫల్యాలపై కాంగ్రెస్ పార్టీ చార్జ్ షీట్ రూపంలో వీటిని విడుదల చేసింది. గాంధీభవన్ రాష్ట్ర కాంగ్రెస్ అగ్ర నేతలు ఈ పోస్టర్లను విడుదల చేశారు. ఈ ప్రజా చార్జిషీట్ ఆవిష్కరణ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కమల్లు మాట్లాడారు. కొద్దిమంది తన స్నేహితులు, క్రోనీ క్యాపిటల్స్ కు దేశ సంపదను కట్టబెట్టేందుకు మోదీ ప్రభుత్వం ప్రయత్నం చేస్తోందని భట్టి అన్నారు. జనాభాను కులాలు మతాలుగా విభజించి మతకల్లోలాలు సృష్టించేందుకు బీజేపీ ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తుందని.. ఈస్ట్ ఇండియా కంపెనీ కాలంలో ఒక రాష్ట్రంపై మరొక రాష్ట్రం దాడి చేసి సంపదను దోచుకునేదని.. ప్రస్తుతం ఈ దేశంలో మోదీ హయాంలో అదే ధోరణి కొనసాగుతోందని భట్టి ఆరోపించారు.గత పదేళ్లుగా ఈ దేశ ప్రజలను మోదీ ప్రభుత్వం ఏ విధంగా మోసం చేస్తుందో చూశాం. రాబోయే ఎన్నికల్లో గెలుపొందేందుకు మోసపూరిత హామీలు ఇస్తోంది. తమ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తానని మోదీ గతంలో హామీ ఇచ్చారు. కానీ గత పదేళ్లలో ఈ హామీని అమలు చేయలేదు. ప్రపంచ వ్యాప్తంగా పేరుకుపోయిన భారతీయుల నల్లధనాన్ని వెలికి తీసి దేశంలోని పేదవాళ్ల అకౌంట్లో రూ.15 లక్షల చొప్పున జమ చేస్తానని హామీ ఇచ్చారు. ఈ దేశంలో ఏ ఒక్క పేదవాని అకౌంట్లో 15 లక్షలు జమ కాలేదు. పెద్ద నోట్ల రద్దుతో నకిలీ కరెన్సీని అరికడతామని చెప్పారు. పదేళ్లయినా ఈ హామీకి సంబంధించిన సమాచారం కేంద్ర ప్రభుత్వం ఇవ్వడం లేదు.ప్రధాని మోదీ తన కొద్దిమంది క్రోనీ క్యాపిటల్స్ స్నేహితుల కోసం విదేశీ సంపదను ఎలా దోచిపెడుతున్నాడో యువ నేత రాహుల్ గాంధీ కన్యాకుమారి నుంచి కశ్మీర్ వరకు పాదయాత్ర నిర్వహించి వివరంగా ఈ దేశ ప్రజలకు చాటారు. దేశ సంపదను కొద్దిమందికి కట్టబెట్టాలని చూసే మోదీ ప్రభుత్వం ఓవైపు.. కుల గణన చేసి అధిక శాతం ఉన్న జనాభాకు ఈ దేశ సంపదను పెంచాలని రాహుల్ గాంధీ మరోవైపు ఈ ఎన్నికల్లో పోరాటం చేస్తున్నారు" అని భట్టి తెలిపారు.రాజ్యాంగం, లౌకికవాదం, ఈ దేశ సంపదను కాపాడేందుకు రాహుల్ గాంధీ నిత్యం ప్రజల్లో తిరుగుతున్నారని భట్టి తెలిపారు. లౌకికవాదం ప్రజాస్వామ్యం ప్రభుత్వ ఆస్తులను కాపాడేందుకు మీడియా ముందుకు రావాలని డిప్యూటీ సీఎం విజ్ఞప్తి చేశారు. చార్జ్ షీట్ లో పేర్కొన్న ప్రతి విషయాన్ని ప్రతి పౌరునికి ఇంటికి చేరే విధంగా కాంగ్రెస్ సైన్యం కృషి చేయాలని డిప్యూటీ సీఎం విజ్ఞప్తి చేశారు.

ఓకంటోన్మెంట్ బిఆర్ఎస్ అభ్యర్థి నివేదితకు మద్దతు

హైదరాబాద్, ఏప్రిల26 (అక్షరం న్యూస్

సికింద్రాబాద్ కంటోన్మెంట్ నియోజకవర్గంలోని 1వ వార్డులో బీఆర్ఎస్ ప్రచారం విజయయాత్రను తలపించింది. బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి నివేదితన సాయన్న క్యాంపెయిన్ కు ప్రజల నుండి అద్భుత స్పందన లభించింది. శుక్రవారం కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జక్కుల మహేశ్వర్ రెడ్డితో కలిసి నివేదిత ప్రచారం చేశారు. సెవెల్ టెంపుల్, చిట్టిరెడ్డి కాలనీ, చిన్నతోకట్ట, నక్కలపల్లి బస్తీల్లో ఇంటింటికీ తిరిగి ఓట్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా జనమంతా నివేదితకు నీరాజనాలు పలికారు. జై బీఆర్ఎస్ అంటూ నినదించారు. అప్పటికీ, ఇప్పటికీ .. ఎప్పటికీ సాయన్న కుటుంబానికే సంపూర్ణ మద్దతు ఉంటుందని ప్రచారంలో స్థానికులు ప్రకటించారు. కార్యక్రమంలో పెద్ద ఎత్తున నాయకులు కార్యకర్తలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

దౌల్తాబాద్ సత్యనారాయణ దేవాలయాన్ని దర్శించుకున్న టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ పన్యాల శ్రవణ్ కుమార్ రెడ్డి

హైదరాబాద్, ఏప్రిల26 (అక్షరం న్యూస్

పట్టణ కేంద్రంలో శ్రీ స్వయంభూ శంభు లింగేశ్వర దేవాలయం ఆవరణలో పూజలు అందుకుంటున్న శ్రీశ్రీశ్రీ శ్రీరామ సహిత సత్యనారాయణ స్వామి దేవాలయ వార్షిక బ్రహ్మోత్సవాల్లో ముఖ్య అతిథిగా హాజరయ్యారు కాంగ్రెస్ పార్టీ టిపిసిసి వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ శ్రావణ్ కుమార్ రెడ్డి అనంతరం నూతన దత్తాత్రేయ విగ్రహ ప్రతిష్ట నిర్వహించడం జరిగిందని విగ్రహ దాత పన్యాల శ్రావణ్ కుమార్ రెడ్డి అని ఆలయ పెద్దలు పేర్కొన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతీ ఏట సత్యనారాయణ స్వామి వార్షికోత్సవం కనుల పండుగగా నిర్వహిస్తామని దేవాలయ ఫౌండర్ కాంగ్రెస్ సీనియర్ నేత ఆది బాలక్రిష్ణ పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో ఆది శివరములు, శ్రీరామచంద్రం డాక్టర్ కిషన్ కాంగ్రెస్ నాయకులు దుద్దెడా స్వామి, రవి మరియు బీఆర్ఎస్ సీనియర్ నాయకులు దార సత్య నారాయణ తదితరులు పాల్గొన్నారు

క్రిస్టియన్ మతస్తుల వాహనం బిజెపి ప్రచార రథం

బిజెపి మత వ్యతిరేక పార్టీ కాదు ఇదే నిదర్శనం

హైదరాబాద్, ఏప్రిల26 (అక్షరం న్యూస్

నెక్కొండ ప్రస్తుతం భారత దేశంలో భారతీయ జనతా పార్టీని ప్రతిపక్ష పార్టీలు, కొందరు వ్యక్తులు, కొన్ని సంస్థలు, ఇది ఒక మతతత్వ పార్టీ అంటూ మిగతా మతాలవారని రెచ్చగొడుతున్న దృశ్యాలు, జరుగుతున్న సంఘటనలు, నిత్యం మనం చూస్తూనే ఉన్నాము. ఈ సంఘటనలకు విరుద్ధంగా మానుకోట భారతీయ జనతా పార్టీ పార్లమెంటు సభ్యుడిగా పోటీ చేస్తున్న అజ్మీర సీతారాం నాయక్ ప్రచార రథం ఒక క్రిస్టియన్ మతానికి చెందిన వాహనాన్ని కిరాయి తీసుకుని నడిపిస్తున్న దృశ్యం వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలో కనిపించింది. దీంతో ప్రజలందరూ పరి పరి విధాలుగా చర్చించుకుంటున్నారు. ఇది కథ మతసామరస్యానికి నిదర్శనం అంటూ ఎవరండీ భారతీయ జనతా పార్టీని ఉన్నత పార్టీ అన్నది అంటూ చర్చించుకుంటున్న ప్రజలు. మతతత్వ పార్టీ అంటున్నారే ఇక్కడ లేదు కదా వేరే మతాలకు చెందిన వాహనాన్ని కిరాయి తీసుకోవడం మత సామరస్యానికి నిదర్శనం కాదా అంటూ చాలామంది ప్రజలు ప్రత్యక్షంగా పరోక్షంగా ప్రతిపక్షాలపై దుమ్ము ఎత్తిపోతున్నారు. నెక్కొండ మండలంలో సీతారాం నాయక్ కోసం విస్తృతంగా గ్రామాలలో ప్రచారం నిర్వహిస్తున్న ప్రచార రథం ఓ క్రిస్టియన్ మతానికి చెందిన వ్యక్తిది దానిపై అతను ఏసుక్రీస్తు శ్లోకాలు ముదిరించుకొని ఉన్నాడు .ఆపైన సీతారాం నాయక్ ఫోటో కమలం పువ్వు గుర్తు ఉండడం అందరిని ఆలోచనలో పడేలాగా గురిచేసింది.

మైత్రీ మూవీ మేకర్స్, ప్రైమ్ షో ఎంటర్‌టైన్‌మెంట్స్ విడుదల చేస్తున్న సత్యదేవ్ 'కృష్ణమ్మ'.. మే 10న గ్రాండ్ రిలీజ్

సత్యదేవ్.. హీరోగా, వెర్సటైల్ యాక్టర్‌గా తనకుంటూ ఓ ప్రత్యేకమైన గుర్తింపును సంపాదించుకున్నారు. పక్కా కమర్షియల్ సినిమా అయినా, ఎక్స్ పెరిమెంటల్ మూవీ అయినా సత్యదేవ్ తనదైన యాక్టింగ్‌తో అలరిస్తుంటారు. ఎలాంటి బ్యాక్‌గ్రౌండ్ లేకున్నా, ఒక్కో మెట్టూ ఎక్కుతూ తానేంటో ప్రూవ్ చేసుకుంటున్నారు హీరో సత్యదేవ్. ఆయన నటించిన లేటెస్ట్ సినిమా 'కృష్ణమ్మ'. రా అండ్ రస్టిక్ బ్యాక్‌డ్రాప్ యాక్షన్ మూవీగా తెరకెక్కుతోన్న ఈ చిత్రం మే 10న గ్రాండ్ రిలీజ్ అవుతుంది. వి.వి.గోపాలకృష్ణ ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తున్నారు. ప్రముఖ దర్శకుడు కొరటాల శివ సమర్పణలో అరుణాచల క్రియేషన్స్ పతాకంపై కృష్ణ కొమ్మలపాటి ఈ మూవీని నిర్మిస్తున్నారు. ఎన్నో సక్సెస్‌ఫుల్ చిత్రాలను ప్రేక్షకులకు అందించిన ప్రముఖ డిస్ట్రిబ్యూషన్ సంస్థలు మైత్రీ మూవీ మేకర్స్, ప్రైమ్ షో ఎంటర్‌టైన్‌మెంట్స్ సినిమాను విడుదల చేస్తున్నాయి.

'కృష్ణమ్మ' సినిమాలో సత్యదేవ్‌కి జోడీగా అతీరారాజ్ నటించారు. లక్ష్మణ్, కృష్ణ, అర్చన, రఘుకుంచె, నందగోపాల్ కీలక పాత్రల్లో నటించారు. ఇప్పటికే విడుదలైన 'కృష్ణమ్మ' మూవీ టీజర్, టైటిల్ సాంగ్, ఏమవుతుందో మనలో.., దుర్గమ్మ అనే లిరికల్ సాంగ్స్‌కు అమేజింగ్ రెస్పాన్స్ వచ్చింది. సత్యదేవ్‌ని సరికొత్త కోణంలో ఆవిష్కరించే చిత్రంగా 'కృష్ణమ్మ' నిలవనుంది. ఈ సినిమాకు కాల భైరవ సంగీతాన్ని, సన్నీ కూరపాటి సినిమాటోగ్రఫీని అందిస్తున్నారు.

నటీనటులు: సత్యదేవ్, అతీరా రాజ్, లక్ష్మణ్ మీసాల, రఘు కుంచె, నందగోపాల్, కృష్ణ, అర్చనా అయ్యర్ తదితరులు

తమన్నా భాటియా, అశోక్ తేజ, మధు క్రియేషన్స్, సంపత్ నంది టీమ్‌వర్క్స్ హై బడ్జెట్ మల్టీ-లింగ్వల్ ఫిల్మ్ 'ఒదెల 2' రెండవ షెడ్యూల్ ప్రారంభం, గూస్‌బంప్స్ తెప్పిస్తున్న వర్కింగ్ వీడియో



మధు క్రియేషన్స్, సంపత్ నంది టీమ్‌వర్క్స్ ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న చిత్రం 'ఒదెల 2'. బ్లాక్ బస్టర్ ఫిల్మ్ మేకర్ సంపత్ నంది క్రియేటర్ గా, ఓదెల రైల్వే స్టేషన్ ఫేమ్ అశోక్ తేజ దర్శకత్వం వహిస్తున్నారు. మహా శివరాత్రి నాడు విడుదలైన 'భైరవి' నాగ సాధువుగా సూపర్ స్టార్ తమన్నా భాటియా ఫస్ట్ లుక్ పోస్టర్ తో సినిమాపై హైప్, అంచనాలు ఆకాశాన్ని తాకాయి.

ఈ మల్టీ లాంగ్వేజ్ సూపర్ నేచురల్ విజువల్ వండర్ భారతదేశంలోని వివిధ అద్భుతమైన ప్రదేశాలలో తన మొదటి షూట్ షెడ్యూల్‌ని విజయవంతంగా పూర్తి చేసుకుంది. మహాదేవ్ పరమశివుని దివ్య ఆశీస్సులతో ఆయన పవిత్ర నివాసం వారణాసిలో మార్చిలో సినిమా షూటింగ్ ప్రారంభమైంది. ప్రారంభ షెడ్యూల్‌లో వారణాసి, హైదరాబాద్, భూధాన్ పోచంపల్లి, పోతారం, టంగటూర్ ప్రాంతాల్లో చిత్రీకరణ జరిపారు. రెండవ షూట్ షెడ్యూల్ ప్రస్తుతం హైదరాబాదు, చుట్టుపక్కల ప్రాంతాలలో జరుగుతోందని చిత్ర బృందం అనౌన్స్ చేసింది. ఈ షెడ్యూల్ 20-25 రోజుల పాటు జరుగుతుంది. సినిమాలోని ప్రధాన తారాగణం, కీలక సహాయ నటీనటులతో కొన్ని కీలక సన్నివేశాలను చిత్రీకరిస్తోంది యూనిట్. ఈ చిత్రంలో తమన్నా భాటియాతో కలిసి హెబ్బా పటేల్, వశిష్ట ఎన్ సింహ, మురళీ శర్మ, శ్రీకాంత్ అయ్యంగార్, ఇతర ప్రముఖ ప్రతిభావంతులతో సహా నటీనటుల నటిస్తున్నారు. కాంతార ఫేం అజనీష్ లోక్‌నాథ్ అద్భుతమైన స్కోర్‌తో తమన్నా పాత్రలోకి మారడాన్ని చూపించే వర్కింగ్ వీడియో గూస్‌బంప్‌లను అందిస్తుంది. ఓదెల మల్లన్న ఆశీస్సులతో రెండవ షూట్ షెడ్యూల్ జరుగుతుండగా, గొప్ప సినిమాటిక్ అనుభూతిని అందించే "ఒదెల 2" మేకింగ్ గురించి రెగ్యులర్ అప్‌డేట్‌లు చూస్తుంటే సినిమా విజువల్ వండర్ గా ఉండబోతుందని అర్థమౌతోంది. ప్రతి యుగంలో దేవుడు తన ప్రజలను రక్షించడానికి చెడును ఎలా గెలుస్తాడో చూపిస్తూ అనే కథాంశంతో "ఓదెల" ఒక సినిమాటిక్ ఎక్స్ పీరియన్స్ అవుతుందని హామీ ఇచ్చింది. ఈ సూపర్ నేచురల్ థ్రిల్లర్ ఉత్కంఠభరితమైన విజువల్స్, అద్భుతమైన సన్నివేశాలు, పవర్‌హౌస్ పెర్ఫార్మెన్స్ లతో వుండబోతుంది. ప్రముఖ సినిమాటోగ్రాఫర్ సౌందర్‌రాజన్ మొదటి ఎడిషన్ 'ఒడెలా రైల్వే స్టేషన్' తర్వాత మాఓదెల ఫ్రాంచైజీకి తిరిగి వచ్చారు. రాజీవ్ నాయర్ ఆర్ట్ డైరెక్టర్. ఈ చిత్రం చుట్టూ ఉన్న అంచనాలు పెరుగుతూనే ఉన్నాయి. గొప్ప సినిమాటిక్ ఎక్స్ పీరియన్స్ ఇచ్చే ఈ చిత్రం కోసం అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. యూనివర్సల్ అప్పీల్ ఉన్న ఈ సినిమా జాతీయ స్థాయిలో విడుదల కానుంది. తారాగణం: తమన్నా భాటియా, హెబ్బా పటేల్, వశిష్ట ఎన్ సింహ, యువ, నాగ మహేష్, వంశీ, గగన్ విహారి, సురేందర్ రెడ్డి, భూపాల్, పూజా రెడ్డి

పూజా కార్యక్రమాలతో లాంఛనంగా ప్రారంభమైన ఎస్ కే ఎస్ క్రియేషన్స్ 3 కొత్త సినిమా

ఎస్ కే ఎస్ ప్రొడక్షన్స్ నిర్మిస్తున్న కొత్త సినిమా ఇవాళ హైదరాబాద్ లో పూజా కార్యక్రమాలతో లాంఛనంగా ప్రారంభమైంది. హ్యూమన్ వాల్యూస్ ఉన్న ఎమోషనల్ లవ్ డ్రామాగా ఈ సినిమా తెరకెక్కనుంది. ఈ చిత్రాన్ని రాహుల్ శ్రీవాత్సవ్ ఐయ్యర్ ఎన్ నిర్మిస్తున్నారు. మురళీ అలకపల్లి దర్శకత్వం వహిస్తున్నారు. ఈ చిత్రానికి ఆంజనేయులు జక్క ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ గా వ్యవహరిస్తున్నారు.

ఈ చిత్ర ప్రారంభోత్సవ ముహూర్తపు సన్నివేశానికి దేవుడి పటాలపై సీనియర్ ఫిలిం జర్నలిస్ట్ ప్రభు క్లాప్ నిచ్చారు. మరో సీనియర్ ఫిలిం జర్నలిస్ట్ పర్వతనేని రాంబాబు కెమెరా స్విచ్ఛాన్ చేశారు. ఈ సందర్భంగా నిర్మాత రాహుల్ శ్రీవాత్సవ్ ఎన్ మాట్లాడుతూ – మా ఎస్ కే ఎస్ క్రియేషన్స్ సంస్థను 2019లో ప్రారంభించాం. మా ప్రొడక్షన్ నుంచి వస్తున్న మూడో చిత్రమిది. మా మొదటి సినిమా సక్సెస్ ఫుల్ గా కంప్లీట్ చేసుకున్నాం. రెండవ చిత్రాన్ని ఫిబ్రవరిలో మొదలుపెట్టాం. ప్రస్తుతం ఆ సినిమా రెగ్యులర్ చిత్రీకరణలో ఉంది. ఇవాళ మూడో సినిమాకు శ్రీకారం చుట్టాం. దర్శకుడు మురళి చెప్పిన కథ నచ్చి ఈ సినిమాను ప్రారంభించాం. ఇవాళ మా మూవీ పోస్టర్ కూడా రిలీజ్ చేశాం. 80 ఏళ్ల తెలుగు సినిమా చరిత్రలో ఎక్కడో ఒక దగ్గర ఈ సినిమా స్టోరీ పాయింట్ గురించి విని ఉంటారు. ఇది ఏ సినిమాకూ కాపీ కాదు. ఫ్రెష్ లవ్ స్టోరీ. ఈ కథను రెండు భాగాలుగా తెరకెక్కిస్తున్నాం. మూడు పాత్రల మధ్య సాగే టీనేజ్ లవ్ స్టోరీ ఇది. ముక్కోణపు ప్రేమ కథ అనే కంటే ప్రేమ, జీవితంలోని భావోద్వేగాలు ఆకట్టుకునేలా ఉంటాయని చెప్పవచ్చు. ఆ ప్రేమ ఎలా విజయ తీరం చేరిందనేది ఆసక్తికరంగా మా దర్శకుడు తెరకెక్కించబోతున్నారు. నటీనటులు, టెక్నీషియన్స్ వివరాలు త్వరలో వెల్లడిస్తాం. పేరున్న నటీనటులు నటిస్తారు. వారు ఎవరు అనేది ఇప్పటికి సీక్రెట్ గా ఉంచుతున్నాం. మే రెండో వారంలో రెగ్యులర్ షూటింగ్ ప్రారంభించి జూన్ జూలైలో చిత్రీకరణ కంప్లీట్ చేయాలనుకుంటున్నాం. ఆగస్టు లేదా సెప్టెంబర్ లో సినిమాను మీ ముందుకు తీసుకొస్తాం. మీ అందరి సపోర్ట్ కావాలని కోరుకుంటున్నాం అన్నారు.

ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ ఆంజనేయులు జక్క మాట్లాడుతూ – రాహుల్, మురళీ నేను కలిసి ఒక మంచి ప్రాజెక్ట్ తో మీ ముందుకు వస్తున్నాం. కొత్త కథా కథనాలతో సాగే ఎమోషనల్ లవ్ స్టోరీ ఇది. పేరున్న నటీనటులు మా సినిమాలో నటించబోతున్నారు. సినిమా ప్రారంభించిన నాలుగు నెలల్లోనే రిలీజ్ తీసుకు రావాలని ప్లాన్ చేస్తున్నాం అన్నారు.

దర్శకుడు మురళీ అలకపల్లి మాట్లాడుతూ – నేను కూడా మన మీడియా కుటుంబంలోని వ్యక్తినే. ఇవాళ దర్శకుడిగా ఇక్కడ కూర్చుని మీతో మాట్లాడుతుండటం సంతోషంగా ఉంది. గ్రామీణ నేపథ్యంగా సాగే ప్రేమ కథా చిత్రమిది. ముగ్గురు పర్సన్స్ మధ్యన జరుగుతుంది. ప్రొడ్యూసర్స్ కు ఈ కథ చెప్పగానే సబ్జెక్ట్ కొత్తగా ఉంది అని సినిమా నిర్మించేందుకు ముందుకొచ్చారు. ఒక మంచి మూవీ తో త్వరలోనే మీ ముందుకు వస్తాం అన్నారు.

అధునాతన టెక్నాలజీతో శ్రీ సారథీ స్టూడియోస్

డాల్బీ మిక్సింగ్, సౌండ్ డిజైన్ స్టూడియోలు ప్రారంభం

హైదరాబాద్ లో తెలుగు సినిమాకు ఐకాన్ గా , ఇంకా చెప్పాలంటే మొట్ట మొదటి స్టూడియోగా శ్రీ సారథీ స్టూడియోస్ కు ఓ ప్రత్యేక గుర్తింపు ఉంది. అలనాటి సినిమాలు మొదలుకుని, నేటి సినిమాల వరకు ఎన్నెన్నో సినిమాలు ఇక్కడ షూటింగ్ జరుపుకున్నవే. మారుతున్న కాలానికి తగట్టు అధునాతన టెక్నాలజీతో అన్ని రకాల హంగులతో, ఈ స్టూడియోస్ ను తీర్చిదిద్దారు. ఈ నేపథ్యంలో తెలుగు రాష్ట్రాలలోనే అధునాతన డాల్బీ మిక్సింగ్, సౌండ్ డిజైన్ స్టూడియోలను శ్రీ సారథీ స్టూడియోస్ ప్రారంభించింది. కాగా శుక్రవారం ఆహ్లాదభరిత వాతావరణంలో పలువురు సినీ ప్రముఖుల సమక్షంలో ఈ స్టూడియోలో జరిగిన కార్యక్రమంలో డాల్బీ మిక్సింగ్ స్టూడియోను ప్రముఖ సినీ సంగీత దర్శకుడు ఎం.ఎం.కీరవాణి ప్రారంభించగా, సౌండ్ డిజైన్ స్టూడియోను ప్రముఖ సినీ సంగీత దర్శకుడు శేఖర్ చంద్ర ప్రారంబించారు. ఈ సందర్భంగా శ్రీ సారథీ స్టూడియోస్ చైర్మన్ ఎం.ఎస్ ఆర్.వి. ప్రసాద్ మాట్లాడుతూ, లోగడ ఈ స్టూడియోని మల్టీప్లెక్స్ థియేటర్స్ గా మార్చాలన్న ఆలోచన చేసి, ఆ తర్వాత విరమించుకున్నాం. సినీ స్టూడియోస్ గానే కొనసాగించాలని నిర్ణయించుకున్న అనంతరం షూటింగులకు కావలసిన అన్ని రకాల హంగులు, అలాగే నేటి కాలానికి పోటీపడేవిధంగా పోస్ట్ ప్రొడక్షన్స్ కు కావలసిన అధునాతన టెక్నాలజీని మా స్టూడియోలో అందుబాటులోకి తీసుకునివచ్చాం. మేము ఈ రోజు ఆరంభించిన డాల్బీ మిక్సింగ్, సౌండ్ డిజైన్ లు చాలా చాలా అధునాతనమైనవి. ఈ టెక్నాలజీని ఉపయోగించుకుంటూ మా స్టూడియోలో మొదలైన మొదటి సినిమా యంగ్ రెబల్ స్టార్ ప్రభాస్ నటిస్తున్న క్రేజీ సినిమా "కల్కి" అని చెప్పడానికి ఎంతో సంతోషిస్తున్నాం" అని అన్నారు

శ్రీ సారథీ స్టూడియోస్ డైరెక్టర్ కె.వి.రావు మాట్లాడుతూ, మా స్టూడియోలో షూటింగ్ ప్రారంభిస్తే,, పోస్ట్ ప్రొడక్షన్స్ తో సహా సినిమా మొదటి కాపీని సిద్ధం చేసుకునేంతవరకు కావలసిన ఎక్విప్ మెంట్ అంతా ఉందని అన్నారు. సినిమా అనగానే సౌండింగ్ కు ఉన్న ప్రాధాన్యం అంతాఇంతా కాదు. అందుకే అధునాతన టెక్నాలజీని మేము ప్రవేశపెట్టామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ నిర్మాతలు కె.ఎస్.రామారావు, కె.ఎల్.నారాయణ, రచయిత విజయేంద్రప్రసాద్, తెలుగు ఫిలిం ప్రొడ్యూసర్స్ కౌన్సిల్ ప్రెసిడెంట్ దామోదర్ ప్రసాద్, సంగీత దర్శకుడు భీమ్స్, స్టూడియో జనరల్ మేనేజర్ బాలచంద్ర, ఇంకా పలువురు సినీ ప్రముఖులు, మీడియా ప్రముఖులు పాల్గొని, స్టూడియో యాజమాన్యానికి అభినందనలు తెలియజేశారు.

రెట్టింపు కాబోతున్న రంజీ క్రికెటర్ల జీతాలు

దేశవాళీ క్రికెటర్ల జీవితాలు బాగుపడనున్నాయి. రాబోయే సీజన్ నుండి ఆటగాళ్ల మ్యాచ్ ఫీజులు రెట్టింపు కాబోతున్నాయి. ప్రపంచంలోనే అత్యంత కాస్ట్లీ క్రికెట్ బోర్డుగా బీసీసీఐ కొనసాగుతుంది. ఇకపోతే అంతర్జాతీయ క్రికెటర్లు, ఐపీఎల్ కాంట్రాక్టర్ పొందిన ఆటగాళ్లు కోట్లలో సంపాదిస్తుంటే మరోవైపు ఒళ్ళు హూనం చేసిన దేశవాళీ క్రికెట్ మ్యాచ్ లాడే క్రికెటర్లకు మాత్రం లక్షల రూపాయలలో మాత్రమే సరిపెట్టింది బీసీసీఐ. కాకపోతే ఇప్పుడు ఈ విషయాన్నీ పూర్తిగా సరిదిద్దాలని బీసీసీఐ నిర్ణయం తీసుకుంది. ఈ నేపథ్యంలోనే జరగబోయే 2024 %-% 25 దేశవాళీ సీజన్ నుంచి అందులో పాల్గొనే ఆటగాళ్ల మ్యాచ్ ఫీజుల రూపంలో 75 లక్షల రూపాయల నుండి కోటి రూపాయల వరకు అందించేందుకు ప్రణాళికలను సిద్ధం చేస్తుంది. వీటికి సంబంధించిన తుది నిర్ణయాన్ని ప్రకటించాల్సి ఉంది బీసీసీఐ. ఇప్పటివరకు రంజి ట్రోఫీలో ఆటగాళ్ల సీనియారిటీని బట్టి మ్యాచ్ ఫీజులను చెల్లిస్తూ వస్తుంది బిసిసిఐ. 20 కంటే తక్కువ మ్యాచులు ఆడిన ఆటగాళ్లకి రోజుకి 30 వేల రూపాయలు, 21 నుంచి 40 మ్యాచ్లు ఆడిన ఆడవాళ్లకు రోజుకు 50 వేల రూపాయలు, 40 కి పైగా రంజీ మ్యాచ్లు ఆడిన ప్లేయర్లకు ఒక్కో రోజుకి 60 వేల రూపాయలుగా బిసిసిఐ చెల్లిస్తుంది. ఇక ఆటగాళ్లు తమ కష్టానికి తగిన ఫలితం దక్కడం లేదన్న బాధను దేశవాళి క్రికెటర్లలో లేకుండా చేసేందుకు రంజి మ్యాచులు ఫీజులు ఏకంగా 75 లక్షల రూపాయల నుండి కోటి రూపాయల వరకు చెల్లించేలా బిసిసిఐ చర్యలు చేపట్టబోతోంది. చర్యలు కేవలం రంజి మ్యాచులు ఆడే ఆటగాళ్లకు కాకుండా దేశవాళిలో జరిగే సయ్యద్ ముస్తాక్ అలీ, విజయ్ హజారే, దేవదర్, ఇరానీ ట్రోఫీ లకు సంబంధించిన మ్యాచ్ లకు ఈ కొత్త రూల్స్ ను కూడా అప్లై చేయబోతున్నారు.

టీ20 వరల్డ్ కప్ లో కీలక బాధ్యతలు చేపట్టనున్న యువీ

అతి త్వరలో మొదలుకానున్న టి20 వరల్డ్ కప్ 2024 గాను టీమిండియా మాజీ ఆటగాడు, సిక్సర్ల కింగ్ యువరాజ్ సింగ్ కీలక బాధ్యతలను పోషించబోతున్నాడు. తాజాగా ఐసీసీ యువరాజ్ సింగ్ ను టీ20 వరల్డ్ కప్ కు అంబాసిడర్ గా నియమించింది. ఇందులో భాగంగా యూనివర్సల్ బాస్ క్రిస్ గేల్, ఒలంపిక్స్ లో 8 సార్లు బంగారు పథకాలను గెలిచిన ఉసేన్ బోల్ట్ తో కలిసి యువరాజ్ సింగ్ అంబాసిడర్ గా వ్యవహరించనున్నట్లు ఐసీసీ తాజాగా పేర్కొంది. ఈ మెగా టోర్నీలో అమెరికాలో జరిగే మొత్తం మ్యాచుల ప్రమోషన్ బాధ్యతలను సిక్సర్ల కింగుకు అప్పచెప్పింది ఐసీసీ. ఇక టి20 ప్రపంచ కప్ ఐసీసీ రాయబారిగా ఎంపికైన సందర్భంగా యువరాజు స్పందించాడు. ఇందులో భాగంగా తాను ఒకే ఓవర్ లో 6 సిక్సులు కొట్టడం లాంటి ఎన్నో మరుపురాని జ్ఞాపకాలు పొట్టి ప్రపంచ కప్పుతో తనకి ముడిపడి ఉన్నాయని.. ఇలాంటి మెగా ఈవెంట్లో మరోసారి భాగం కావడం నా అదృష్టం అంటూ పేర్కొన్నాడు. అలాగే వరల్డ్ కప్ రాయబారిగా నా బాధ్యతలు నిర్వహించడానికి ఎంతో ఉత్సాహంగా ఉన్నట్లు ఆయన తెలిపారు. ఇక ఈ బడా ఈవెంట్లో టీమిండియా – పాకిస్తాన్ మ్యాచ్ పై యువరాజ్ సింగ్ స్పందిస్తూ.. ఈ ఏడాది ప్రపంచకప్ లో జరగబోయే అతిపెద్ద మ్యాచ్ గా ఆయన అభివర్ణించాడు. ఇక టి20 వరల్డ్ కప్ జూన్ 1 నుంచి 29 వరకు మొత్తం 20 జట్లు నాలుగు గ్రూపులుగా విడిపోయి పోటీ పడనున్నాయి. ఈ మెగా టోర్నమెంట్ ని కరేబియన్ దీవులు, అలాగే అమెరికా వేదికగా ఐసీసీ నిర్వహించనుంది. ఇందులో భాగంగా గ్రూప్ %ూా% లో టీమిండియా, పాకిస్తాన్, యూఎస్ఏ, కెనడా, ఐర్లాండ్ లు పోటీ పడనున్నాయి. జూన్ 9న న్యూయార్క్ వేదికగా భారత్ – పాకిస్తాన్ మ్యాచ్ జరగనుంది.

సరికొత్త రికార్డు క్రియేట్ చేసిన సన్ రైజర్స్ హైదరాబాద్

ప్రస్తుతం జరుగుతున్న ఐపీఎల్ 2024 సీజన్ లో భాగంగా సన్ రైజర్స్ హైదరాబాద్ టీం రికార్డులు మీద రికార్డులు క్రియేట్ చేస్తుంది. గురువారం నాడు జరిగిన మ్యాచ్ లో మరో అరుదైన ఘనతను ఎస్ఆర్హెచ్ టీం సొంతం చేసుకుంది. ఇప్పటికే అనేక రికార్డులను సొంతం చేసుకున్న జట్టు తాజాగా ఒక్క సీజన్ లో అత్యధిక సిక్స్ లు బాదిన జట్టుగా రికార్డును క్రియేట్ చేసింది. అది కూడా లీగ్ దశలో కేవలం ఎనిమిది మ్యాచ్ లోనే ఈ రికార్డును అందుకుంది. ఇక ఈ రికార్డు సంబంధించి పూర్తి వివరాలు వెళ్తే ప్రస్తుతం సీజన్ లో ఎనిమిది మ్యాచ్లో 100 సిక్స్ లు బాదేసింది సన్ రైజర్స్ హైదరాబాద్ జట్టు. అంటే ఒక మ్యాచ్లో సగటున 12.5 సిక్సులు కొట్టడం. ప్రస్తుతం జరుగుతున్న ఐపిఎల్ 2024 సీజన్లలో రెండు మ్యాచ్ లలో ఎస్ఆర్హెచ్ బ్యాటర్స్ 22 సిక్స్ లు కొట్టారు. గురువారం నాడు జరిగిన రాయల్ చాలెంజర్స్ బెంగళూరుతో జరిగిన మ్యాచ్ లో 9 సిక్సులు కొట్టడంతో ఒక్క సీజన్ లో 100 సిక్స్ లు మార్క్ ను అందుకున్న మొదటి జట్టుగా ఎస్ఆర్హెచ్ రికార్డ్ సృష్టించింది. ప్రస్తుతం బలమైన బ్యాటింగ్ ఆర్డర్ లో ట్రావిస్ హెడ్, అభిషేక్ శర్మ, హెన్రిచ్ క్లాసెన్ ఉన్న ఆటగాళ్లు ఈ విధ్వంసానికి కారకులయ్యారు. ఎదురుగా ఎంత పెద్ద అనుభవమైన బౌలర్ ఉన్న సరే సిక్సర్లు మోత మోగిస్తున్నారు. సిక్సర్ల లిస్టులో దరిదాపుల్లో కూడా ఏ టీం లేదంటే నమ్ముతారా.. లీగ్ స్టేజ్ లోనే ఇంకా ఆరు మ్యాచ్లు మిగిలి ఉండగానే సన్ రైజర్స్ హైదరాబాద్ టీం ఈ అరుదైన రికార్డును అందుకోవడంతో ఇంకా మిగిలి ఉన్న మ్యాచులలో ఎన్ని సిక్స్ లు కొడతారో వేచి చూడాలి మరి.



వేడెక్కిన తెలంగాణ రాజకీయం

- రాజీనామా డ్రామాలకు తెరతీసిన హరీష్ రావు
- గన్‌పార్క్ వద్ద లేఖతో హల్‌చల్
- సిఎం రాజీనామాతో రావాలని సవాల్

హైదరాబాద్,ఏప్రిల్26(అక్షరం న్యూస్

ఎన్నికల వేళ ఎండలకు తోడు రాజకీయ ప్రచారం కూడా వేడెక్కిస్తోంది. తాజాగా బిఆర్ఎస్ మరో డ్రామాకు తెరతీసింది. పదేళ్లపాటు అధికారంలో ఉండి అప్పులు చేసిన దానికి సమాధానం చెప్పకుండా, కాళేశ్వరం అవినీతిపై మాట్లాడకుండా..ఫోన్ ట్యాపింగ్ దుర్మార్గాలపై పెదవి విప్పకుండా మిన్నకుండా కొత్త డ్రామాలు చేస్తోంది. తాజాగా రైతురుణమాఫీ చేయాలంటూ ఇదిగో నా రాజీనామా అంటూ బిఆర్ఎస్ సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు బయలుదేరారు. గత నాలుగు నెలలుగా అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్‌ను నిలదేయడమే లక్ష్యంగా.. చేసిన తప్పులను కప్పిపుచ్చుకునే ఎత్తుగడలతో సాగుతోంది. ఈ క్రమంలో కాంగ్రెస్ పార్టీ హామీలు అమలు చేయకుండా ప్రజలను పార్టీ మోసగించిందని సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. బాండు పేపర్లు, సోనియా పేరుతో లేఖ ఇచ్చి మాట తప్పారని ఆగ్రహం వ్యక్తంచేశారు. రాజీనామా పత్రంతో హైదరాబాద్ కోకాపేటలోని తన నివాసం నుంచి అసెంబ్లీ ఎదురుగా ఉన్న గన్‌పార్క్‌లోని అమరవీరుల స్థూపం వద్దకు చేరుకున్నారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ.. బాండ్లకు కాలం చెల్లిందని సీఎం రేవంత్ రెడ్డి దేవుడిపై ప్రమాణాలు చేస్తున్నారని విమర్శించారు. తన ఎమ్మెల్యే పదవి కంటే ప్రజలకు మేలు జరిగితే మంచిదేనని చెప్పారు. ఆగస్టు 15లోగా రుణమాఫీ, 6 గ్యారంటీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఆరులో ఐదు గ్యారంటీలు అమలు చేశామని చెప్పడం బోగస్ అని విమర్శించారు. తాను రాజీనామా పత్రంతో అమరుల స్తూపం వద్దకు వస్తున్నాని, సీఎం రేవంత్ రెడ్డి .కూడా వచ్చి తన చిత్తశుద్ధిని చాటుకోవాలన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆగస్టు 15 లోపు రైతు రుణమాఫీ చేస్తామని సీఎం రేవంత్ ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఆగస్టు 15 లోపు రుణమాఫీ, ఆరు హామీలు అమలు చేయాలన్నారు. అలాచేసినట్లయితే తన పదవికి రాజీనామా చేస్తానని, రుణమాఫీ చేయకపోతే సీఎం పదవికి రేవంత్ రాజీనామా చేయాలని సవాల్ విసిరారు. ఈ నేపథ్యంలో గన్‌పార్క్‌కు బీఆర్ఎస్ కార్యకర్తలు, నేతలు పెద్ద సంఖ్యలో చేరుకున్నారు. అయితే గన్‌పార్క్ వద్ద ఎక్కువ మంది గుమికూడ వద్దంటూ పోలీసులు వారిని అక్కడి నుంచి బయటకు పంపివేసారు. దీంతో పోలీసులు, బీఆర్ఎస్ కార్యకర్తలకు మధ్య తీవ్ర వాగ్వాదం చోటుచేసుకున్నది. గన్‌పార్క్‌కు వద్దకు తమను అనుమతించకపోవడంతో అసెంబ్లీ వద్ద ఆందోళన చేసేందుకు బీఆర్ఎస కార్యకర్తలు సిద్ధమయ్యారు. దీంతో అక్కడి నుంచి కూడా వారిని బలవంతంగా పంపించివేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సవాల్‌ను స్వీకరించి తన రాజీనామా పత్రంతో అమరుల స్తూపం వద్దకు వచ్చానని సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. దేవుళ్లపై ప్రమాణాలు చేసి ప్రజలను మోసంచేసేందుకు సీఎం రేవంత్ ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. ప్రజలకు ఇచ్చిన హామీలు నిజమైతే గన్‌పార్క్ వద్దకు ముఖ్యమంత్రి రావాలని డిమాండ్ చేశారు. మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్, ఎమ్మెల్యేలు కాలేరు వెంకటేశ్, వివేకానంద, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజుతో ఆయన హరీశ్ రావు అసెంబ్లీ ఎదురుగా ఉన్న గన్‌పార్క్ వద్దకు వచ్చారు. అనంతరం అమరవీరులకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఇద్దరి రాజీనామా పత్రాలను మేధావుల చేతుల్లో పెడదామన్నారు. ఆగస్టు 15లోగా రుణమాఫీ, ఆరు గ్యారంటీలు అమలు చేయాలన్నారు. హామీలు అమలు చేస్తే తన రాజీనామా లేఖను స్పీకర్‌కు ఇవ్వాలని చెప్పారు. అమలు చేయకపోతే రేవంత్ రెడ్డి తన రాజీనామా లేఖను గవర్నర్‌కు ఇవ్వాలన్నారు. రాజీనామాకు ముందుకు రావట్లేదంటే ప్రజలను మోసగించినట్లేనని విమర్శించారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయించడమే తమ కర్తవ్యమని వెల్లడించారు. ఆరు గ్యారంటీలపై తొలి సంతకం పెడతామని మోసగించారని చెప్పారు. ప్రజలను మోసం చేసినందుకుగాను బేషరతుగా క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు.

హరీష్ రావు డ్రామాలు కట్టిపెట్టు

- ఇదో కొత్త అగ్గిపెట్టె డ్రామా తప్ప మరోటి కాదు
- రాజీనామాను స్పీకర్ ఫార్మాట్‌లో ఇవ్వు
- రుణమాఫీ చేసి తీరుతాం..నీ రాజీనామాను తీసుకుంటాం
- హరీష్‌రావు సవాల్‌పై ఘాటుగా స్పందించిన మంత్రి కోమటిరెడ్డి

హైదరాబాద్,ఏప్రిల్26((అక్షరం న్యూస్

పదేళ్లుగా ఆడిన నాటకాలు రక్తి కట్టాయని, ఇప్పుడు మరో కొత్త నాటకానికి బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీష్ రావు తెరతీసారని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఎద్దేవా చేశారు. రాజీనామా ఎలా చేయాలో కూడా తెలియకుండా డ్రామాలు ఆడారాని అన్నారు. హరీష్ వ్యాఖ్యలపై స్పందించిన మంత్రి కోమటిరెడ్డి శుక్రవారం మాట్లాడుతూ.. హరీష్ రావు బీఆర్ఎస్ పార్టీలో చిన్న ఎమ్మేల్యే అని, ఆయన స్వేచ్ఛగా అమరవీరుల స్థూపం దగ్గరికి వచ్చారంటే ప్రజాస్వామ్య తెలంగాణ వచ్చినట్లు అర్థమని అన్నారు. హరీష్ రాజీనామా స్పీకర్ ఫార్మాట్ లో లేదని.. అగ్గిపెట్టె నాటకం లాగా ఆయన ఇంకో నాటకానికి తెర లేపారని విమర్శించారు.ఆగస్టు 15వ తేదీలోపు రైతుల రుణమాఫీ చేస్తామని మంత్రి కోమటిరెడ్డి స్పష్టం చేశారు. బీఆర్ఎస్ పార్టీలో హరీష్ రావు ఓ గుమాస్తా అని, మాట్లాడాల్సింది ఆయన కాదని, కేసీఆర్ మాట్లాడాలని అన్నారు. హరీష్ రావు వాఖ్యలకు విలువ లేదని.. మేము రుణమాఫీ చేస్తే బీఆర్ఎస్‌ను రద్దు చేస్తారా? అని మంత్రి కోమటిరెడ్డి ప్రశ్నించారు. హరీష్ రావు అమరవీరుల స్తూపం వద్దకు రావడంతో అపవిత్రం అయిందన్నారు. కాంగ్రెస్ చేసేదే చెబుతుందని.. చెప్పిందే చేస్తుందని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి స్పష్టం చేశారు. ఆగస్టు 15వ తేదీ లోపు ఏకకాలంలో రైతు ఋణమాఫీ చేసి, ఆరు గ్యారెంటీలు అమలు చేస్తే తాను తన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తానని.. మళ్ళీ ఎన్నికల్లో పోటీ చేయనని.. తనకు పదవులు ముఖ్యం కాదని హరీష్ రావు అన్నారు. రైతు రుణమాఫీ, ఇచ్చిన హామీలు చేయకపోతే రేవంత్ రెడ్డి సీఎం పదవికి రాజీనామా చేస్తారా..? ప్రశ్నించారు. ఈ విషయాలపై తాను శుక్రవారం అసెంబ్లీ ముందు ఉన్న అమరుల స్థూపం వద్దకు చర్చకు వస్తానని.. సీఎం రేవంత్ కూడా రావాలని హరీష్ రావు అన్నారు. ఈ క్రమంలో రాజీనామా లేఖ ఎలా ఉంటుందో హరీశ్ కు తెలియదా అని మంత్రి ప్రశ్నించారు. హరీశ్ మాటలు జనం నమ్మడం లేదని బీఆర్ఎస్ హయాంలోనే హరీశ్ మాటలు చెల్లలేదని విమర్శించారు. రుణమాఫీ చేస్తామని స్వయంగా సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారని చెప్పారు. యూపీఏ హయాంలో దేశ వ్యాప్తంగా రుణమాఫీ అయ్యిందని తెలిపారు. పేదలకు ఉపయోగపడాలని ఉపాధి హామీ పథకం తెచ్చారని చెప్పారు. చెప్పిన మాటకు కట్టుబడి సోనియా గాంధీ తెలంగాణ ఇచ్చిందని అన్నారు. ఆ విషయం కేసీఆర్ అసెంబ్లీ సాక్షిగా ఒప్పుకున్నారని తెలిపారు. బీఆర్ఎస్ హయాంలో హోం మత్రినే సెక్రటేరియట్ లోకి రానివ్వలేదని ఆరోపించారు హరీశ్ కు దమ్ముంటే మెదక్ లో డిపాజిట్ తెచ్చుకోవాలని సూచించారు. కామెన్ సెన్స్ లేకుండా 10 ఏండ్లు పాలించారని విమర్శించారు. కేసీఆర్ ది నోరా మోరా మానసికంగా ఇబ్బందికి గురయ్యి మాట్లాడుతున్నారని విమర్శించారు. దళితులను కేసీఆర్ మోసం చేశారని కొమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఆరోపించారు.

పేపర్ బ్యాలెట్ ఎన్నికల నిర్వహణ అసాధ్యం

- వందశాతం వివిప్యాట్ల లెక్కింపు కుదరదు
- ఇవిఎలను గుడ్డిగా వ్యతిరేకించరాదు
- అనుమానాలుంటే వారంరోజుల్లో ఫిర్యాదు చేయాలి
- ఇంజనీర్ల సమక్షంలో అనుమానాలు నివృత్తిచేయాలి
- సుప్రీం ధర్మాసనం కీలక ఆదేశాలు

న్యూఢిల్లీ,ఏప్రిల్ 26((అక్షరం న్యూస్ వ్యవస్థలో మార్పు తీసుకొచ్చిన వాటిని గుడ్డిగా వ్యతిరేకించవద్దని సుప్రీం కోర్టు అభిప్రాయపడింది. వీవీప్యాట్లపై పిటిషన్ విచారణ సందర్భంగా శుక్రవారం కోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. వీవీప్యాట్లపై దాఖలైన అన్ని పిటిషన్లను కొట్టేసింది. ఈవీఎం ద్వారా పోలయిన ఓట్లను వీవీ ప్యాట్‌లతో సరిపోల్చాలన్న పిటిషనర్ల వాదనతో కోర్టు ఏకీభవించలేదు. జస్టిస్ సంజీవ్ ఖన్నా నేతృత్వం లోని ధర్మాసనం ఈ మేరకు తీర్పు వెలువరించింది. చిన్న మార్పులతో న్యాయమూర్తులు జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ దీపాంకర్ దత్తాలు ఒకే అభిప్రాయంతో రెండు తీర్పులు వెలువరించారు. పేపర్ బ్యాలట్ రూపంలో ఎన్నికలను నిర్వహించాలన్న పిటిషన్‌ను కూడా సుప్రీం తోసిపుచ్చింది. ఈవీఎంలతో వీవీప్యాట్ స్లిప్‌లు పోల్చిచూడాల్సిన అవసరం లేదు. స్లిప్‌లను తీసుకుని ఓటరు బాక్స్‌లో వేయాల్సిన అవసరం లేదు. ఈవీఎం సాంకేతిక అంశాలను క్షుణ్ణంగా పరిశీలించి.. వాటి పనితీరుపై అధికారులను అడిగి తెలుసుకున్నాం. సింబల్ లోడింగ్ పక్రియ పూర్తయిన తర్వాత యూనిట్‌ను సీల్ చేయాలి. ఓట్ల లెక్కింపు పూర్తి అయిన తర్వాత కనీసం 45 రోజుల పాటు ఈవీఎంలు, వీవీప్యాట్‌లను భద్రపరచాలి. అభ్యర్థులకు అనుమానం వస్తే... ఫలితాల ప్రకటన తర్వాత ఇంజినీర్ల బృందం ఈవీఎం మెమరీని తనిఖీ చేస్తుంది. ఎన్నికల ఫలితాలు వచ్చాక 7 రోజులలోపు అభ్యర్థులు తమ అభ్యంతరాలను తెలియజేయాలి. అందుకు అయ్యే ఖర్చులను అభ్యంతరాలు లేవనెత్తిన అభ్యర్థులే భరించాలి. ఒకవేళ ఇవిఎంలు ట్యాంపరింగ్ జరిగినట్లు తేలితే... అభ్యర్థుల ఖర్చులు తిరిగి ఇవ్వాలి. ఒక వ్యవస్థను గుడ్డిగా వ్యతిరేకించాల్సిన అవసరం లేదు. అది అనవసర అనుమానాలకు దారి తీస్తుందని జస్టిస్ దీపాంకర్ దత్తా తీర్పు సందర్భంగా పేర్కొన్నారు. ఈ సందర్భంగా జస్టిస్ దీపాంకర్ దత్తా కీలక వ్యాఖ్యలు చేశారు. ఒక వ్యవస్థను గుడ్డిగా అపనమ్మకంతో చూడటం.. అనవసర అనుమానాలకు దారి తీస్తుందని అభిప్రాయపడ్డారు. ఇక, కౌంటింగ్ సమయంలో పేపర్ స్లిప్‌లను లెక్కించేందుకు ఎలక్ట్రానిక్ మెషిన్‌ను ఉపయోగించాలన్న పిటిషనర్ల సూచనను పరిశీలించాలని జస్టిస్ ఖన్నా ఈసీకి తెలిపారు. అంతేగాక, ప్రతి పార్టీ పక్కన గుర్తుతో పాటు బార్‌కోడ్ కూడా ఏర్పాటు చేసే అంశాన్ని పరిశీలించాలని సూచించారు. ప్రస్తుతం ఓ అసెంబ్లీ స్థానంలో ఐదు ఈవీఎంలలోని ఓట్లను వీవీప్యాట్ స్లిప్పులతో వెర్గి÷ చేస్తున్నారు. అలా కాకుండా మొత్తం స్లిప్పులను సరిపోల్చాలని పిటిషనర్లు డిమాండ్ చేస్తున్నారు. అయితే, ఈసీ మాత్రం అది సులభం కాదని చెబుతోంది. ఈవీఎంలను ట్యాంపరింగ్ చేసే అవకాశం లేదని కోర్టుకు వివరించింది.

ప్రజాస్వామ్యానికి ఎంతో శుభదినం

పాట్నా,ఏప్రిల్ 26(అక్షరం న్యూస్

ఈవీఎం-వీవీప్యాట్ పై సుప్రీంకోర్టు బలమైన తీర్పు ఇచ్చిందని, పేపర్ బ్యాలెట్ రూపంలో పాత పద్ధతిలో ఎన్నికలు నిర్వహించాలన్న వాదనను తోసిపుచ్చిందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. ఈరోజు ప్రజాస్వామ్యానికి ఎంతో శుభ దినమని అన్నారు. భారత రాజ్యాంగాన్ని కాంగ్రెస్, ఆర్జేడీ ఎప్పుడూ గౌరవించలేదని విమర్శలు గుప్పించారు. బీహార్ లోని అరారియాలో శుక్రవారంనాడు జరిగిన ఎన్నికల ప్రచార సభలో ప్రధాని మాట్లాడుతూ, బీహార్‌లో గత పాలకుల హయాంలో బూత్ క్యాప్చరింగ్ అనేది సర్వసాధారణ విషయంగా ఉండేదన్నారు. కాంగ్రెస్ పార్టీ ఓబీసీ కోటా కిందకు బీహార్ ముస్లింలను తీసుకురావాలనే యోచనలో ఉందని కూడా ప్రధాని ఆరోపించారు.రాజ్యాంగాన్ని కానీ, ప్రజాస్వామాన్ని కానీ కాంగ్రెస్, ఆర్జేడీ ఎప్పుడూ లెక్కచేయలేదు. దశాబ్దాలుగా ప్రజలను ఓటు హక్కు వినియోగించుకోనీయలేదు. బూత్ క్యాప్చరింగ్ అనేది సర్వసాధారణ విషయంగా ఉండేది. ప్రజలను ఓటు వేయడానికి బయటకు కూడా రానిచ్చే వారు కాదు. ఇప్పుడు ఆలా కాదు. పేదలు, నిజాయితీ ఓటర్ల బలం ఈవీఎంలు. ఆ కారణంగానే ఈవీఎంలను వదిలించుకోవాలని కాంగ్రెస్, ఆర్జేడీ ప్రయత్నాలు చేశాయి. అయితే, ఇవాళ సుప్రీంకోర్టు చాలా స్పష్టంగా తీర్పు చెప్పింది. పాత పద్ధతిలో బ్యాలెట్ పత్రాల ఓటింగ్‌ను వెనక్కి తెచ్చే ప్రసక్తే లేదని తేల్చిచెప్పింది' అని ప్రధాని అన్నారు.ఆ।రెతి: వీవీప్యాట్లపై పిటిషన్లను కొట్టేసిన సుప్రీం కోర్టు.. వ్యవస్థను గుడ్డిగా వ్యతిరేకించవద్దని హితవుకర్ణాటక తరహాలోనే ఓబీసీ రిజర్వేషన్ పరిధిలోకి ముస్లింలను తీసుకురావాలని కాంగ్రెస్ కోరుకుంటోందని ప్రధాని ఆరోపించారు. ఎస్‌సీలు, ఎస్టీలు, ఓబీసీల హక్కులను కొల్లకొట్టేందుకు కాంగ్రెస్ కుట్ర చేస్తోందని ఆరోపించారు. ఈ విషయాన్ని తాను ఎంతో బాధ్యతాయుతంగా చెబుతున్నానని వివరణ ఇచ్చారు. మతఆధారిత రిజర్వేషన్లు ఉండరాదని బాబాసాహెబ్ భీమ్‌రావ్ అంబేద్కర్ చాలా స్పష్టంగా చెప్పారని గుర్తుచేశారు. కానీ, కాంగ్రెస్ పార్టీ మత ఆధారిత రిజర్వేషన్ల అమలుకు ప్రయత్నిస్తోందన్నారు. కర్ణాటకలో ఓబీసీ కమ్యూనిటీని కాంగ్రెస్ వంచించిందని, ఓబీసీ జాబితాలో ఆర్థిక స్థోమతతో నిమిత్తం లేకుండా ముస్లింలను చేర్చిందని అన్నారు. దీంతో ప్రస్తుతం ఓబీసీల వాటాలోని 27 శాతం రిజర్వేషన్ ముస్లింల ఖాతాలోకి వెళ్లిపోయిందన్నారు. బీహార్‌తో పాటు దేశంలోని ఇతర ప్రాంతాల్లోనూ ఇదే పద్ధతి అమలు చేయాలని కాంగ్రెస్ కోరుకుంటోందని మోదీ ఆరోపించారు.

ఛార్జిషీట్‌లో వైఎస్సార్ పేరు చేర్పించిందే జగన్

- పొన్నవోలుతో ఛార్జిషీటు వేయించింది నిజం కాదా
- వైఎస్ వ్యతిరేకులంతా జగన్ వెన్నంటే ఉన్నారు
- వైఎస్‌ను తిట్టిన వారే ఇప్పుడు నీకు చెల్లెమ్మలు
- మరోమారు ఘాటు విమర్శలు చేసిన వైఎస్ షర్మిల

విజయవాడ,ఏప్రిల్ 26((అక్షరం న్యూస్

: ఛార్జిషీట్‌లో వైఎస్సార్ పేరు చేర్పించింది మా అన్న జగన్ మోహన్ రెడ్డేనని ఏపీ పీసీసీ అధ్యక్షురాలు షర్మిల సంచలన ప్రకటన చేశారు. తన తండ్రి పేరును స్వార్థం కోసం ఇరికించారని అన్నారు. ఇప్పటి వరకూ కాంగ్రెస్ పార్టీ హైకమాండ్ పై జగన్ ఆరోపణలు చేస్తూ వస్తున్నారు. తాజాగా పులివెందులలో నామినేషన్ వేసిన సభలోనూ చనిపోయిన వైఎస్ఆర్ పేరును సోనియా చార్జిషీటులో పెట్టించారని జగన్ ఆరోపించారు. ఈ క్రమంలో ఎన్నికల ప్రచార సభల్లో కీలక వ్యాఖ్యలు చేశారు. అయితే వైఎస్ పేరును చార్జీ షీట్ లో చేర్చలేదు .. ఇవ్వాళ అసలు విషయాలు చెప్తున్నానన్నారు. చేర్పించింది జగన్ మోహన్ రెడ్డి లాయర్ అని షర్మిల బాణం వేశారు. కేసు నుంచి జగన్ ను బయట పడేసేందుకు దివంగత వైఎస్ పేరును చార్జిషీట్ లో చేర్పించాడన్నారు. పొన్నవోలు సుధాకర్ రెడ్డి అనే లాయర్ తో హై కోర్టులో చేర్పించాడని.. పిటీషన్ వేసి మరి చేర్పించాడని ఆరోపించారు. ప్రతిఫలంగా అదే సుధాకర్ రెడ్డికి అడ్వకేట్ జనరల్ పదవి ఇచ్చాడని షర్మిల గుర్తు చేశారు. ప్రస్తుతం ఆ పిటిషన్ వేసిన పొన్నవోలు సుధాకర్ రెడ్డి ఏ ఏజీగా ఉన్నారు. ఇది వాస్తవం కాదా జగన్ రెడ్డి సమాధానం చెప్పాలని షర్మిల డిమాండ్ చేశారు. చూసుకుంటూ రాసిచ్చిన స్క్రిప్ట్ చదివేది జగన్ రెడ్డినేనన్నారు.మక్కీకి మక్కీ చదివేది జగన్ రెడ్డేనని మండిపడ్డారు. నేను వైఎస్ఆర్ బిడ్డను..నాకు మోకరిల్లె అవసరం లేదన్నారు. మీ కుక్క బిస్కెట్లు తిని ఎంతో మంది నాపై తప్పుడు ప్రచారం చేసినా పట్టించుకోలేదని గుర్తు చేశారు. బీజేపీ దగ్గర మోకరిల్లింది మీరు.. మోడీకి దత్తత పుత్రుడు జగన్ రెడ్డన్నారు. జగన్ రెడ్డి వైఎస్ వారసుడు కాదు...మోడీ వారసుడన్నారు. క్రైస్తవులను చంపుతుంటే మోడికి మద్దతు పలికాడన్నారు. అయ్యా మీకు ఇవ్వాళ బందువులు ఎవరు అని ప్రశ్నించారు. మీకోసం పరితపించిన వాళ్ళు ఇవ్వాళ మీ వెనకా ముందు ఉన్నారో చూస్కోండి అని సలహా ఇచ్చారు. జగన్ రెడ్డితో చెల్లెల్లు ఎవరు లేరు.. వైఎస్‌ను తిట్టిన రోజా,రజినీ ఇప్పుడు జగన్ కి చెల్లెల్లు ..అసెంబ్లీ వేదికగా వైఎస్‌ను తిట్టిన వాళ్ళు ఈయనకు బంధువులు అని ఎద్దేవా చేశారు. మమ్మల్ని తిట్టిపోసే మీరు ఆలోచన చేసుకోవాలని షర్మిల సూచించారు. సౌభాగ్యమ్మ లెటర్ రాస్తే కనీసం స్పందన లేదన్నారు. హంతకులను రక్షిస్తూ వాళ్ళకే ఎంపీ టిక్కెట్లు ఇచ్చారన్నా?. వివేకా ప్రజా నాయకుడు అని గానీ ...వైఎస్‌కి తమ్ముడు అని ఎందుకు చెప్పలేదని ఆమె ప్రశ్నించారు. సంక్రాంతి వచ్చినప్పుడల్లా జాబ్ క్యాలెండర్ అన్నారని, ఏమైందని, ఐదు సంక్రాంతిలొచ్చాయని, కానీ జాబ్ క్యాలెండర్ రాలేదు కానీ కోడిపందేలు జరిగాయని ఎద్దేవా చేశారు. ఐదు సంవత్సరాలు ఉద్యోగాలు ఇవ్వకుండా ఇప్పుడు మేల్కొంటారా .. కుంభకర్ణుడైనా ఆరు నెలలకు లేస్తారని, జగన్ ప్రభుత్వం ఎందుకు మేల్కోలేదని షర్మల విమర్శలు గుప్పించారు. మూడు రాజధానులన్నారని, ఒక్కటీ లేకుండా చేశారని, ఎపి రాజధాని ఏదంటే చెప్పలేని పరిస్థితికి తీసుకొచ్చారని, మీ చేతిలో ఉన్న ఓటు అనే ఆయుధాన్ని సరైన వ్యక్తికి వేయాలని, జగన్‌ను నమ్మి గెలిపిస్తే నట్టేట ముంచుతారని షర్మిల విమర్శించారు. జగన్ పాలనలో రైతులంతా అప్పులపాలయ్యారని, రూ.3 వేల కోట్లతో ధరల స్థిరీకరణ నిధి అన్నారని, ఏమైందని, ఒక్క ఏడాదైనా రైతుల కోసం రూ.3 వేల కోట్ల పక్కన పెట్టారా? అని ప్రశ్నించారు. పంట నష్టపోయిన రైతులను ఆదుకున్న పరిస్థితి లేదన్నారు. పూర్తి మద్యపాన నిషేధమన్నారని, సర్కారే మద్యం అమ్ముతోందని, నాసిరకం మద్యం తాగి కిడ్నీలు పాడైపోయి చనిపోతున్నారని, బటన్ నొక్కితే వచ్చేది వంద రూపాయిలు కానీ జగన్ లాక్కుంటుంది వెయ్యి రూపాయలు అని ఆమె మండిపడ్డారు.

రాజకీయ లబ్ధికోసం షర్మిల బురద

- వైఎస్‌పై కేసు వేసిందే ఆనాటి ఎమ్మెల్యే శంకర్ రావు
- తానే ఒంటరిగా వైఎస్ పక్షాన పోరాడాను
- షర్మిల వ్యాఖ్యలపై పొన్నవోలు ఆవేదన

విజయవాడ,ఏప్రిల్ 26(అక్షరం న్యూస్ (

ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల రాజకీయ లబ్ది కోసం తనపై అసత్య ఆరోపణలు చేశారని ఏఏజీ పొన్నవోలు సుధాకర్ రెడ్డి అన్నారు. షర్మిల పచ్చి అబద్దాలు చెబుతున్నారని మండిపడ్డారు. తన వ్యక్తిగత ప్రతిష్టకు భంగం కలిగేలా ఆమె మాట్లాడారని విమర్శించారు. ఈ మేరకు తనపై షర్మిల చేసిన ఆరోపణలపై పొన్నవోలు స్పందిస్తూ.. కాంగ్రెస్ ఎమ్మెల్యే శంకర్రావు వల్లే వైఎస్సార్ పేరు ఎఫ్ఐఆర్‌లో చేర్చారని గుర్తు చేశారు. వైఎస్సార్‌పై ఆరోపణలు చేస్తూ శంకర్రావు హైకోర్టుకు లేఖ రాశారని ప్రస్తావించారు. దీనిపై హైకోర్టు విచారణకు ఆదేశించిందని తెలిపారు. టీడీపీ నేతల ఎర్రన్నాయుడు ఈ కేసులో ఇంప్లీడ్ అయ్యారని పేర్కొన్నారు. 2011 ఆగస్టు 17న వైఎస్ రాజశేఖర్‌రెడ్డి, జగన్ పేరు ఎఫ్ఐఆర్‌లో చేర్చారని తెలిపారు. వైఎస్సార్‌ను ఆనాడే ముద్దాయిని చేసింది నిజం కాదా.. అని ప్రశ్నించారు. మహానుభావుడైన వైఎస్సార్ మీద ఆరోపణలు చేస్తుంటే. అన్యాయంగా కేసులలో ఇరికిస్తుంటే అన్యాయమని భావించాను. అందుకే కేసులు వేశాను. అంతేగానీ నాతో ఎవరూ కేసులు

అసంఘటిత కార్మికుల జీవో నెంబర్ 22 విడుదల చేయాలి

జ్యోతి నగర్ ఏప్రిల్ 26 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్: రాష్ట్రంలోని అసంఘటిత రంగ కార్మికుల కనీస వేతనాలను సవరించాలని, జీవో నెంబర్ 22 విడుదల చేయాలని, ఈ విషయాలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని కోరుతూ సిఐటియు అనుబంధ రామగుండం ఇండస్ట్రియల్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో శుక్రవారం రామగుండం గౌరవ శాసనసభ్యులు మక్కాన్సింగ్ రాజ్ ఠాకూర్ కి మెమోరండం ఇచ్చారు.అనంతరం యూనియన్ అధ్యక్ష,కార్యదర్శి గిట్ల లక్ష్మారెడ్డి, నాంసాని శంకర్ మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వం గడచిన పదేళ్లలో రాష్ట్రంలో కార్మిక రంగంలో జరిగిన అనేక సమ్మెలు, ఉద్యమాలు, పోరాటాలను ఉక్కు పాదంతో అన్చివేసిందని, కనీస వేతన జీవోల కాల పరిమితి ముగిసినప్పటికీ, ప్రభుత్వం కార్మికుల పట్ల నిర్లక్ష్య వైఖరి అవలంబించిందని, దీంతో కార్మిక కుటుంబాలు చాలీచాలని వేతనాలతో గత 10 సంవత్సరాలుగా దుర్భర జీవితాన్ని గడుపుతున్నారని,కార్మిక రంగాన్ని నిర్లక్ష్యం చేసిన బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారం కోల్పోవడం జరిగిందని, ప్రజా పాలన అని అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణమేకనీస వేతన జీవోలపై ప్రభుత్వం ఇచ్చిన ప్రీలిమినరీ నోటిఫికేషన్ రద్దుచేసి గత ప్రభుత్వం ఇచ్చిన జీవో నెంబర్ 22 ను గెజిట్ చేసి పెరుగుతున్న ధరలకు అనుగుణంగా 26,000/- లు కనీస వేతనం ఉండేల స్థానిక శాసనసభ్యులు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లీ, జీవో విడుదలకు కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు.

గర్భస్థ లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తే కఠిన చర్యలు

- జిల్లా వైద్య ఆరోగ్య శాఖ

భద్రాద్రి జిల్లా/ భద్రాచలం/ ఏప్రిల్.26/ అక్షరం న్యూస్: గర్భస్థ లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు స్కానింగ్ సెంటర్ల వైద్యులను హెచ్చరించారు. శుక్రవారం వైద్య ఆరోగ్య శాఖ అధికారులు పి.ఓ ఎంసిహెచ్ ఆర్.డాక్టర్ చైతన్య మరియు డిప్యూటీ డెమో ఎం.డి.ఫైజ్ మోహిఉద్దీన్ భద్రాచలం లో జాబిల్లి హాస్పిటల్ ,సరోజిని హాస్పిటల్, సురక్షా హాస్పిటల్, మిమ్స్ హాస్పిటల్, జె.కెలిస్టర్ హాస్పిటల్ లను సందర్శించి పలు రికార్డులను పరిశీలించారు. అనంతరం అక్కడి వైద్యులకు 'ఎఫ్' ఫార్మ్ ను ఆన్ లైన్ చేసే విధానం మరియు స్కానింగ్ నిర్ధారణ పరీక్షల పై పలు సూచనలు చేశారు. గర్భస్థ లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు. ఈ తనిఖీల్లో హెల్త్ ఎడ్యుకేటర్ టి.విజయ్ కుమార్ పాల్గొన్నారు.

బొడ్రాయి ఉత్సవ వేడుకల్లో పాల్గొన్న డిసిసి అధికార ప్రతినిధి : తక్కలపల్లి

వరంగల్ జిల్లా /ఖానాపూర్ మండలం/ ఏప్రిల్ 26 అక్షరంన్యూస్: బొడ్రాయి ఉత్సవ వేడుకల్లో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ కన్వీనర్ వరంగల్ డీసీసీ అధికార ప్రతినిధి తక్కల్లపల్లి రవీందర్ రావు

అశోక్ నగర్ గ్రామంలో నూతన బొడ్రాయి ఉత్సవ కార్యక్రమంలో భాగంగా చివరి రోజు అయిన బొడ్రాయి ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ కన్వీనర్ డీసీసీ అధికార ప్రతినిధి తక్కల్లపల్లి రవీందర్ రావు ఈ కార్యక్రమంలో నర్సంపేట సొసైటీ చైర్మన్ బొప్పాల రమణారెడ్డి మండల పార్టీ నాయకులుపార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

నేడు ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం మండల స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశం

కరీంనగర్/సైదాపూర్,ఎప్రిల్26(అక్షరం న్యూస్): శనివారం ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం మండల స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశం ఉందని, అందే వెంకటేశ్వరరావు అంబేద్కర్ యువజన సంఘం ఉపాధ్యక్షులు తెలిపారు.ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు అందే వెంకటేశ్వరరావు సైదాపూర్ కొత్త బస్టాండ్ ఆవరణలో అన్ని గ్రామాల బంధుమిత్రులు, శనివారం ఉదయం10:30 గంటలకు మండల కేంద్రంలోని కొత్త బస్టాండ్ ఆవరణలో జరిగే ముఖ్య కార్యకర్తల సమావేశంకు అంబేద్కర్ వాదులు,ప్రజా సంఘాల నాయకులు,కుల సంఘాల నాయకులు,మేధావులు పాల్గొనాలని తెలిపారు. ఈ సమావేశంలో నూతన కమిటీల ఏర్పాటు గురించి,సంఘం యొక్క నిర్మాణం విధివిధానాలు చర్చించనున్నామని,అందరూ పాల్గొని సమావేశాన్ని విజయవంతం చేయాలని తెలిపారు.

పి.హెచ్.సిలలో వైద్యులు, సిబ్బంది సమయపాలన పాటించకుంటే కఠిన చర్యలు

- కొమ్రూరం, రొంపేడు పి.హెచ్.సి లను ఆకస్మికంగా తనిఖీ నిర్వహించిన డిఎం.హెచ్.ఓ డా.శిరీష

భద్రాద్రి జిల్లా/ఇల్లందు /ఏప్రిల్.26 /అక్షరం న్యూస్ : వేసవి తీవ్రత దృశ్యా వైద్యులు ప్రజలకు అందుబాటులో ఉండాలని ,అన్ని పి.హెచ్.సి లలో వైద్యులు, సిబ్బంది సమయపాలన పాటించకుంటే కఠిన చర్యలు తప్పవని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి డాక్టర్ జేవీఎల్. శిరీష స్పష్టం చేశారు. శుక్రవారం ఇల్లందు మండలంలోని కొమ్రూరం, రొంపేడు గ్రామాల్లోని పి.హెచ్.సి లను జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి డాక్టర్ జేవీఎల్. శిరీష ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. తనిఖీల్లో భాగంగా అక్కడి సిబ్బంది హాజరు పట్టిక ను పరిశీలించారు. ఈసందర్భంగా డిఎం.హెచ్.ఓ శిరీష మాట్లాడుతూ అన్ని ఆరోగ్య కార్యక్రమాలను 100శాతం ఖచ్చితంగా అమలు చేయాలని స్పష్టం చేశారు. వేసవి తీవ్రత దృశ్యా అన్ని పి.హెచ్.సి ఎండ దెబ్బ నివారణకు అన్ని చర్యలు తీసుకోవాలని ,ఎండ దెబ్బ నివారణ, వైద్యం పై గ్రామ ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు. అనంతరం ఇల్లందు లోని సి.హెచ్.సి నందు డాక్టర్ సుకృత .డి.డి.ఎం ఓ తో కలిసి సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రోగ్రాం ఆఫీసర్ డా.బాలాజీ నాయక్, వైద్యాధికారి మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ప్రజల తరపున ప్రశ్నించే గొంతుకగా పోరాటాలు నిర్వహిస్తాం

- కాంగ్రెస్ పార్టీ హామీలు మోసపూరిత హామీలు
- పెద్దపల్లి అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ గెలుపు కోసం కృషి చేయాలి.
- పెద్దపల్లి బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్

పెద్దపల్లి ప్రతినిధి ఏప్రిల్ 26 అక్షరం న్యూస్: ప్రజల తరుపున ప్రశ్నించే గొంతుకగా పోరాటాలు నిర్వహిస్తామని,ప్రతి ఒక్కరు పెద్దపల్లి ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ గెలుపే లక్ష్యంగా పని చేయాలని మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ పిలుపునిచ్చారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా రామగుండం కార్పొరేషన్ పరిధిలోని 41, 42వ డివిజన్ లో బీఆర్ఎస్ పార్టీ పెద్దపల్లి అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ గారు ఇంటింటికి తిరుగుతూ బీఆర్ఎస్ పార్టీని గెలిపించాలని ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మాజీ మంత్రి, పెద్దపల్లి బీఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ గారి గెలుపు కోసం నాయకులు, కార్యకర్తలు ప్రతీ ఒక్కరు కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ మాట్లాడుతూ...తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ హయాంలో ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేసి రాష్ట్ర ప్రజలకు భరోసా కల్పించారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీల పేరుతో సాధ్యం కానీ హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేసారని విమర్శించారు. దేవుళ్ల మీద ఓట్లు వేసి మాయమాటలు చెప్పుతూ అబద్దాపు ప్రచారాలను కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తోందని ఆరోపించారు. ఇప్పటికే కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ప్రజలు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ఇప్పటికైనా ప్రజలను ఇచ్చిన హామీలను కాంగ్రెస్ పార్టీ అమలు చేయకపోతే ప్రజల తరపున పోరాటాలు నిర్వహిస్తామని తెలిపారు. ఇప్పటికే రైతు బంధు... రైతు రుణమాఫీ చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని విమర్శించారు. రైతులకు సాగునీరు అందక పోవడంతో ఎంతో మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్న పరిస్థితులు కాంగ్రెస్ ప్రభుత్వంలో చోటు చేసుకున్నాయని పేర్కొన్నారు. మరో సారి బీఆర్ఎస్ పార్టీ కోసం మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ చేపట్టిన బస్సు యాత్రకు ప్రజల్లో మంచి స్పందన వస్తోందని అన్నారు. మళ్ళీ కేసీఆర్ వల్లే అభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు. కనీస అవగాహన లేని అభ్యర్థుల వల్ల పెద్దపల్లి అభివృద్ధి కుంటు పడిపోతుందని తెలిపారు. స్థానిక నాయకుడు, సింగరేణి కార్మికుడిగా పెద్దపల్లి ఎంపీ అభ్యర్థిగా కొప్పుల ఈశ్వర్ గారికి ఒక్క అవకాశం కల్పించాలని ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి భారీ మెజారిటీతో గెలిపించాలి

జ్యోతి నగర్ ఏప్రిల్ 26 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్: స్థానిక అయాన్స్ బ్యాంకెట్ హాల్ లో పార్లమెంట్ ఎన్నికల కమిటీ ఆధ్వర్యంలో చీఫ్ క్లస్టర్లు, ప్రత్యేక ఆహ్వానితులు, జోనల్ క్లస్టర్లు, డివిజన్ అధ్యక్షులు, డివిజన్ సోషల్ మీడియా కోఆర్డినేటర్లు, సోషల్ మీడియా క్లస్టర్ల ముఖ్య సమావేశ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ హాజరై, కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ,. ముందుగా నూతనంగా నియమించబడిన క్లస్టర్లకు శుభాకాంక్షలు తెలియజేసి, రానున్న పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ పెద్దపల్లి ఎంపీ అభ్యర్థి గడ్డం వంశీ కృష్ణ గారి గెలుపు కొరకు అనుసరించాల్సిన కార్యక్రమ విధివిధానాలను తెలిపారు. మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో నా గెలుపు కొరకు ఏ విధంగానైతే పనిచేసారో అంతకు రెట్టింపు పనిచేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి భారీ మెజారిటీతో గెలిపించాలని సూచించారు. అదేవిధంగా నా గెలుపులో కీలకంగా పనిచేసిన సోషల్ మీడియా కోఆర్డినేటర్లను, క్లస్టర్లను అభినందిస్తూ, రానున్న ఎన్నికల్లో మరింత ఉత్సాహంగా పనిచేయాలని కోరుతూ, మీలో ఒకడిగా, మీ కుటుంబ సభ్యుడు రాజ్ ఠాకూర్ ఎమ్మెల్యే గా ప్రజాపాలనను అందిస్తున్నామని, ఏ ఒక్కరికీ కష్టమొస్తే రక్షకుడిగా ఉంటానని హామీ ఇస్తూ, కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన ఆరు గ్యారెంటీ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని, అదేవిధంగా కేంద్రంలో అధికారంలోకి వస్తే అమలుపరిచే ఐదు న్యాయాలైన రైతు, మహిళా, కార్మిక, యువ, సమ న్యాయలను ప్రజలకు తెలియజేసేలా పనిచేసి, మన ప్రియతమ నాయకుడు రాహుల్ గాంధీ గారిని ప్రధానమంత్రిని చేసి ప్రజాస్వామ్య పాలనను అందించేలా కృషి చేయాలని కోరారు అనంతరం కార్పోరేషన్ సోషల్ మీడియా డివిజన్ కోఆర్డినేటర్లు క్లస్టర్లు గౌరవ రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ ని శాలువాతో సత్కరించారు.

ఈ కార్యక్రమంలో మహంకాళి స్వామి బొంతల రాజేష్ మారెల్లి రాజిరెడ్డి ఫక్రుద్దీన్ కాంగ్రెస్ పార్టీ చీఫ్ క్లస్టర్లు, ప్రత్యేక ఆహ్వానితులు, జోనల్ క్లస్టర్లు, డివిజన్ అధ్యక్షులు, సోషల్ మీడియా డివిజన్ కోఆర్డినేటర్లు క్లస్టర్లు పాల్గొన్నారు.

కార్మిక వ్యతిరేక విధానాలపై పోరాడండి..

- 138వ మేడేను జయప్రదం చేయండి
- 138వ మే డే పోస్టర్ ఆవిష్కరణ

జ్యోతి నగర్ ఏప్రిల్ 26 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్: రోజున. పెద్దపల్లి జిల్లా కాంట్రాక్టు కార్మికుల సంఘం పెద్దపల్లి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో 138వ మేడే విజయవంతం కోసం రాష్ట్ర కమిటీ ప్రచురించిన వాల్ పోస్టర్ ను ఎన్టీపీసీ ఐ ఎఫ్ టీ యు కార్యాలయంలో శుక్రవారం ఆవిష్కరించారు. అనంతరం లిపెద్దపల్లి జిల్లా కాంట్రాక్టు కార్మికుల సంఘం జిల్లా ప్రధానకార్యదర్శి కా? చిలుక శంకర్లి మాట్లాడుతూ నరేంద్ర మోడీ ప్రభుత్వం దేశంలో 10 సంవత్సరాల పాలనలో పరిశ్రమల మూతపడి కార్మికులు బజార్నపడి కాంట్రాక్ట్ కార్మికులకు కనీస వేతనాలు కరువై కోర్టు తీర్పులను పక్కనపెట్టి ఎన్నో పోరాటాలు చేసి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను నాలుగు కోడులు గా కుదించి కార్మికులను కట్టు బానిసలుగా చేసే కుట్రకు పూనుకుందన్నారు. రైతు వ్యతిరేక చట్టాలను తీసుకొచ్చి రైతులను మోసం చేశాడన్నారు. బిజేపి ప్రభుత్వం పాలనలోకి వచ్చిన నాటినుండి నేటి వరకు ప్రజలు నిత్యావసర వస్తువుల ధరలతో, కార్మికులు చాలీ చాలని వేతనాలతో, విద్యార్థులు ప్రభుత్వ విద్యాసంస్థలు లేక, యువకులు నిరుద్యోగులుగా అనేక ఇబ్బందులు పడుతున్న విషయం మీ ముందు కనపడుతుంటే కులం పేరుతో మతం పేరుతో కనబడనటువంటి రాముడు దేవుడి మందిరాల పేరుతో ప్రజల్ని మరొకసారి మోసం చేయడానికి అనేక మాయ మాటలు చెబుతూ మన ముందుకు వస్తున్నారు ఇలాంటి మోసపూరితమైన బిజెపి నరేంద్ర మోడీ మాటలు ప్రజలు కార్మికులు రైతులు నమ్మవద్దని అన్నారు. దేశంలో మత విద్వేషాలను రెచ్చగొడుతూ ప్రజల మధ్య ఐక్యతను శ్రమజీవుల మధ్య ఐక్యత పై దాడి చేస్తుందన్నారు కార్మిక వర్గం ఇటువంటి విభజన విధానాలను తిప్పికొట్టాలని బిజెపి కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఐక్యంగా పోరాడాలని బిజెపి మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక చట్టాల రద్దు ప్రభుత్వ రంగ సంస్థల ను ప్రవేట్కరణ వంటి కార్మిక వ్యతిరేక విధానాలపై, మరియు కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్, స్కీం రంగాలలో కార్మికులను రెగ్యులరైజ్ చేయాలని, కార్మిక వర్గం ఐక్యతను విస్తృతం చేసి బలమైన కార్మిక పోరాటాలు నిర్వహించాల్సిన అవసరం ఎంతైనా ఉందని కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు. ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా కాంట్రాక్టు కార్మికుల సంఘం బ్రాంచ్ కార్యదర్శి బి. బుచ్చన్న, సంఘం నాయకులు ఆర్ రాయమల్లు, ఓ సుధాకర్, జి. కుమార్, డి. రవిందర్, పెర్క వెంకటస్వామి, యు. వసంత్, డి. రమేష్,కె. మహెందర్, డి. నర్సయ్య. లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

పదేండ్లు ప్రజలకు బీజేపి చేసింది ఏమీలేదు

- కరీంనగర్ ఎంపిగా వెలిచాల రాజేందర్ రావును గెలిపిద్దాం
- మంత్రి పొన్నం ప్రభాకర్

కరీంనగర్/సైదాపూర్,ఎప్రిల్26(అక్షరం న్యూస్): పదేండ్లు ప్రజలకు బీజేపి చేసింది ఏమీలేదని,కరీంనగర్ ఎంపిగా వెలిచాల రాజేందర్ రావును గెలిపిద్దామని,బిసి సంక్షేమ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు.శుక్రవారం హుస్నాబాద్ నియోజకవర్గంలోని వెన్కేపల్లి- సైదాపూర్ మండల కేంద్రంలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న మంత్రి పొన్నం ప్రభాకర్,మానకొండురు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ,కరీంనగర్ పార్లమెంట్ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావు,మాజీ ఎమ్మెల్యే ఆరేపల్లి మోహన్,ఇతర ముఖ్య నేతలతో వెన్కేపల్లి సైదాపూర్ మండల కేంద్రంలో భారీ ర్యాలితో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న మంత్రి పొన్నం ప్రభాకర్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్నర్ మీటింగ్ లో పాల్గొని మాట్లాడారు. మీ ఆశీర్వాదం తో ఎమ్మెల్యే అయ్యాను,మే13 న జరిగే ఎన్నికల్లో రాహుల్ గాంధీ ప్రధాని కావాలంటే రాజేందర్ రావుని గెలిపించాలని, బీజేపీ,బీఆర్ఎస్ లకు ఏ ఊరుకు వెళ్ళిన బుద్ధి చెప్పాలని,పది సంవత్సరాల్లో ఏం చేశారని,సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామన్నారని,ఏమైందని మల్ల ఓట్లు ఎట్లా అడుగుతున్నారని బీజేపీని ప్రశ్నించారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రైతుల ఆదాయం రెట్టింపు చేస్తామని చెప్పారు.స్వతంత్రం వచ్చి ఇన్ని సంవత్సరాల కాలంలో కాంగ్రెస్ పార్టీ హిందువులకు ఎప్పుడైనా అన్యాయం చేసిందా, పేద ప్రజల సంపద అంతా ఆధానీ అంబానీల కు అప్పగించింది బిజేపి అని అన్నారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తె అదానీ అంబాణీలకు ఇచ్చిన ఆస్తులు గుంజుకొని పేదలకు పంచే బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వందని అన్నారు.ఆగస్టు15 లోపు రైతులకు 2 లక్షల రుణమాఫీ చేస్తామని,వచ్చే వానాకాలం పంట లోపు వరికి బోనస్ ఇస్తామని,మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అందిస్తున్నామని,బిఆర్ఎస్ పిల్లి శాపనార్థాలు పెడుతుందని అన్నారు మహిళలకు,ఆటో కార్మికులను రెచ్చగొడుతున్నారని, మా మేనిఫెస్టో లో చెప్పిన విధంగా సంవత్సరానికి 12 వేలు ఎన్నికల్లో చెప్పిన విధంగా ఆటో కార్మికులకు ఇస్తామని అన్నారు. సైదాపూర్ లో మొన్న జరిగిన శ్రీరామనవమి కి కళ్యాణం కాకముందే అక్షింతలు పెట్టరా మరి బీజేపీ వాళు ్ళ రాముడి కళ్యాణం కాకముందే అక్షింతలు పెడుతున్నారని, రాముడి పేరు చెప్పి ఓట్లు అడుగుతున్నారని, మీ ఆశీర్వాదం తో ఎమ్మెల్యే అయ్యాను,మంత్రి అయ్యానని నాలుగు నెలల్లోనే మీకు ఎంతో చేశామని, రోడ్లు తెచ్చామని,ప్రతి సమస్య పరిష్కారం చేస్తున్నామని,అభివృద్ధి చేస్తున్నామని, సైదాపూర్ బిడ్డగా హుస్నాబాద్ అని చెబితే మీ గౌరవం పెంచిన,నియోజకవర్గ అభ్రివృద్ధి చేస్తా,రాజేందర్ రావు చదువుకున్న వ్యక్తి అని, నియోకవర్గానికి ఎంతో అభివృద్ధి చేస్తారని, రాజేందర్ రావు నీ పార్లమెంట్ కి పంపించాలనిమీ బిడ్డనుమీ ఆశీర్వాదం తో హుస్నాబాద్ నీ నంబర్ వన్ గా తీర్చి దిద్దే ప్రయత్నం చేస్తున్నాని, సైదాపూర్ కి నేను పార్లమెంట్ అభ్యర్థి గా ఉన్నప్పుడు నేను చేసిన అభివృద్ధి ఆ ఇద్దరు ఎంపిగా ఉన్నప్పుడు చేసిన అభివృద్ధి పై చర్చకు సిద్ధమా అని బండి సంజయ్,వినోద్ కుమార్ లకు సవాల్ విసిరారు. ఆగస్టు 15 లోపు రైతులకు రుణమాఫీ చేస్తామని,హరీష్ రావు రాజీనామా తో సిద్ధంగా ఉండు అగ్గిపెట్టె లాగా రాజకీయం చేయకు అని అన్నారు.ఇక్కడ హుస్నాబాద్ ప్రచార కమిటీ సభ్యులు బత్తిని శ్రీనివాస్ గౌడ్,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దొంత సుధాకర్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గుండారపు శ్రీనివాస్,ఊసకోయిల రాఘవులు,మిట్టపల్లి కిష్టయ్య,ముత్యాల మల్లేష్,మల్లయ్య,కొండల్ రెడ్డి,రవీందర్,రాజిరెడ్డి,రమేశ్,యాదగిరి, రఘు,కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు,నాయకులు,కార్యకర్తలు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఆడబిడ్డల పెళ్లికి సహాయం

రామగిరి (పెద్దపల్లి జిల్లా) ఏప్రిల్ 26 అక్షరం న్యూస్: రామగిరి మండలం కల్వచర్ల గ్రామంలోని నిరుపేద కుటుంబానికి చెందిన కంది సారయ్య నాగమణి ల కూతురు హర్షిత, ఇరుగురాళ్ల రాజేశ్వర్ శంకర్ ల కూతురు లక్ష్మి వివాహం వేర్వేరుగా శుక్రవారం కల్వచర్లలో జరుగుతుండగా వారి యొక్క ఆర్థిక పరిస్థితిని మాజీ జడ్పిటిసి గంట వెంకటరమణారెడ్డి, లైన్స్ క్లబ్ ప్రెసిడెంట్ మొలుమూరి శ్రీనివాస్ దృష్టికి తీసుకెళ్లగా వెంటనే స్పందించి లైన్స్ క్లబ్ మెంబర్ తో మాట్లాడి వారి సహకారంతో ఇద్దరికీ 5500, పట్టుచీర వేరువేరుగా అందించడం జరిగింది. కుటుంబ సభ్యులు లైన్స్ క్లబ్ సెంటినరీకాలనీ వారికి కృతజ్ఞతలు తెలపడం జరిగింది. ఈ సందర్భంగా లైన్స్ క్లబ్ అధ్యక్షుడు శ్రీనివాస్ మాట్లాడుతూ లైన్స్ క్లబ్ ఎప్పుడు సహాయం చేయడంలో ముందుంటుందని తెలుపుతూ దాతలు స్పందించినట్లయితే మరింత మందికి సహాయం చేసేలా చర్యలు తీసుకుంటామని తెలుపుతూ దాతలు ఎవరైనా ఉన్నట్లయితే లైన్స్ క్లబ్ ని సంప్రదించాలని కోరారు.. తెలుపగానే సహాయ సహకార అందించిన లయన్స్ క్లబ్ సభ్యులకు అధ్యక్షులు ప్రత్యేకంగా తెలిపారు...ఈ కార్యక్రమంలో లెన్స్ క్లబ్ డైరెక్టర్ డాక్టర్ శరణ్యమారుతి యాదవ్,దొడ్ల శ్రీనివాస్,తీగల శ్రీధర్, దొంతుల సురేష్,కంది సతీష్, కంది రమేష్, దొడ్డిపాటి సారయ్య,ఇరుగురాల సంతోష్ లు తదితరులు పాల్గొన్నారు..

నూతన వధూవరులను ఆశీర్వదించిన జడ్పీటీసీ

జనగామ జిల్లా/రఘునాథపల్లి/(అక్షరం న్యూస్) ఏప్రిల్ 26: రఘునాథపల్లి మండలం ఖిలాషాపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ యూత్ అధ్యక్షులు రంగు సంతోష్ గౌడ్ రేఖా దంపతుల వివాహ వేడుకలకు లింగాలఘనపూర్ జడ్పీటీసీ గుడి వంశీధర్ రెడ్డి హాజరయ్యారు. శుక్రవారం మండలకేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదురుగా ఎల్ బిబి ఫంక్షన్ హాల్ లో రంగు రేవతి ఆంజనేయులు దంపతుల పెద్ద కుమారుడు రంగు సంతోష్ కుమార్ గౌడ్ రేఖా వివాహ వేడుకలకు గుడి వంశీధర్ రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈకార్యక్రమంలో జనగామ వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ భూషిగంపల ఆంజనేయులు గౌడ్, నాయకులు కొత్తకొండ గంగాధర్, గోపాల్ దాస్ ఉపేందర్, క్రాంతి. నక్క పవన్, సురేష్, అల్లిబిల్లి రమేష్ తదితరులు పాల్గొన్నారు

శంకరపట్నంలో ఘనంగా యువ నాయకుడి వివాహం

శంకరపట్నం/కరీంనగర్/ ఏప్రిల్ 26(అక్షరం న్యూస్): శంకరపట్నం మండలం ముత్తారం గ్రామానికి చెందిన జనగాం ప్రణయ్ కుమార్ వివాహము ఐశ్వర్య తో మొలంగూర్ గ్రామ శివారులోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్లో ఘనంగా జరిగింది.ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త గాజుల శ్రీనివాస్ కుమారుడు గాజుల నందన్ (చోటు)చిత్రపటాన్ని ప్రణయ్ కుమార్ కు మిత్ర బృందం వివాహంలో బహుకరించారు.ఈ వివాహ వేడుకల్లో శంకరపట్నం సీనియర్ జర్నలిస్టులు తాళ్లపెల్లి సాగర్,బూర్ల వెంకటేష్,చింతం వెంకటేష్,బిజెపి మండల అధ్యక్షుడు,ఎంపిటిసి టు ఏనుగుల అనిల్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.

రెండు ఇసుక ట్రాక్టర్లు పట్టివేత

జనగామ జిల్లా /రఘునాథపల్లి/(అక్షరం న్యూస్), ఏప్రిల్ 26: మండల కేంద్రంలోని కానుగుల వాగు నుండి ఎలాంటి అనుమతులు లేకుండా ఆక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న రెండు ట్రాక్టర్లను శుక్రవారం పట్టుకొని సీజ్ చేశామని ఎస్ఐ డి.నరేష్ తెలిపారు. ఆక్రమ ఇసుక రవాణాకు పాల్పడుతున్న సుమన్, దండ్ల ఐలయ్యను వారి ఇసుక ట్రాక్టర్లతో పోలీస్ స్టేషన్ కు తరలించి వారిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు

పోలింగ్ సిబ్బంది రెండవ దశ ర్యాండమైజేషన్ పూర్తి

- ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలు ప్రకారం అదనంగా సిబ్బంది కేటాయింపు జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ : ప్రియాంక అల

భద్రాద్రి జిల్లా/ పాల్వంచ /ఏప్రిల్.26/ అక్షరం న్యూస్: జిల్లాలో జరిగే పార్లమెంట్ ఎన్నికల నిర్వహణకు పోలింగ్ సిబ్బంది రెండవ దశ ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి చేసామని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ ప్రియాంక అలా తెలిపారు. శుక్రవారం ఐడిఓ సి వీడియో కాన్ఫరెన్స్ హాలులో ఎన్నికల వ్యయ అధికారి రామ్ కుమార్ గోపాల్ ఐ ఆర్ఎస్ తో కలిసి ఎన్ఐసి వారు రూపొందించిన సాఫ్ట్ వేర్ వినియోగిస్తూ ఆన్లైన్ లో పోలింగ్ సిబ్బంది రెండవ దశ ర్యాండమైజేషన్ ప్రక్రియ నిర్వహించారు.జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ ప్రియాంక అల మాట్లాడుతూ జిల్లాలోని కొత్తగూడెం , ఇల్లందు, పినపాక, భద్రాచలం మరియు అశ్వరావుపేట అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో 962 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని,9 ఆక్సిలరీ పోలింగ్ స్టేషన్లు ప్రపోజల్ నిమిత్తం రాష్ట్ర ఎన్నికల అధికారికి పంపడం జరిగినది. రెండవ రాండమైజేషన్ ప్రక్రియలో భాగంగా1162 ప్రిసైడింగ్ అధికారులు,1162 సహాయక ప్రిసైడింగ్ అధికారులు, 2324 ఓపిఓలు ను కేటాయించడం జరుగుతుందన్నారు. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలు ప్రకారం అదనంగా సిబ్బంది కేటాయింపు ప్రక్రియ చేపట్టామని తెలిపారు. ఈ సమావేశంలో ఎలక్షన్స్ సూపరింటెండెంట్ ధారా ప్రసాద్, ఎన్ఐసి డిఐఓ సుశీల్ కుమార్, డిఎల్ఎంటి పి .సాయి కృష్ణ మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

మతోన్మాద బిజేపీని ఓడించి కాంగ్రెస్‌ను అధికారంలోకి తీసుకురావాలి

- దేశంలో ధరలు మరోవైపు నిరుద్యోగం తాండవం చేస్తుంది
- కార్పొరేట్ సంస్థల చేతిలో మోదీ కీలుబొమ్మలా మారారు
- కాంగ్రెస్ కు మద్దతుగా సిపిఐ పార్టీ.కామ్రేడ్ చాడ వెంకటరెడ్డి

పెద్దపల్లి టౌన్ ఏప్రిల్ 26 అక్షరం న్యూస్: దేశంలో బిజెపిని ఓడించి కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావాలని మతాల మధ్య చిచ్చుపెట్టే పార్టీలను ప్రజలు దూరం పెట్టి కాంగ్రెస్ కి పట్టం కట్టాలని అలాగే బిజెపి హటావో దేశ్ కు బచావో అనే నినాదంతో మతతత్వ పార్టీ బిజెపిని బొంద పెట్టాలని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే కామ్రేడ్ చాడ వెంకటరెడ్డి పిలుపునిచ్చారు శుక్రవారం రోజున పెద్దపెల్లి జిల్లా కేంద్రంలోని రుచి గ్రాండ్ హోటల్ లో పెద్దపెల్లి జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం అధ్యక్షతన ఏర్పాటు చేసిన పెద్దపెల్లి నియోజకవర్గ పార్లమెంటరీ సమావేశంలో ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ దేశంలో బిజెపి ప్రభుత్వం నియంతత్వ పోకడలతో పదేళ్లు పరిపాలించి దేశాన్ని భ్రష్టు పట్టించిందని కార్పొరేట్ సంస్థల చేతిలో మోదీ ప్రభుత్వం కీలుబొమ్మగా మారిందని రాజస్థాన్ ఎన్నికల సభలో మోదీ వాడిన భాషతో దేశం అల్లకల్లోలం అవుతుందని కాబట్టి రానున్న ఎన్నికల్లో బిజెపికి తగిన గుణపాఠం ఓటు ద్వారా చెప్పి దేశాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మన అందరిపై ఉందని అన్నారు అనంతరం చెన్నూరు శాసనసభ్యులు మాజీ ఎంపీ గడ్డం వివేక్ పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు సిపిఐ జాతీయ కార్యదర్శి వర్గ సభ్యులు కలవైన శంకర్ సిపిఐ జిల్లా కరీంనగర్ కార్యదర్శి వెంకట స్వామి లతో కాంగ్రెస్ పార్టీ కు తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని కాకా వారసుడిగా పోటీ చేస్తున్న గడ్డం వంశీకే తమ మద్దతు అని తెలిపారు అనంతరం చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు లు మాట్లాడుతూ కాకా హయాంలో పెద్దపల్లికి నల్ల బంగారం అయినా సింగరేణి సంస్థకు 400 కోట్లు కేటాయించి సింగరేణి బొగ్గు గనులను కార్మికులను ఆదుకున్నది కాంగ్రెస్ ప్రభుత్వమేనని ఈరోజు దళితుల అభ్యున్నతికి అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా నడుచుకునేది కాకా కుటుంబం మాత్రమేనని ఎవరి అన్ని ఆరోపాలు చేసిన తాము ప్రజల కోసమే పాటు పడతామని కాంగ్రెస్ ప్రభుత్వంలోనే దేశ అభ్యున్నతి జరిగిందని రాష్ట్రంలో టిఆర్ఎస్ పార్టీని ఓడించిన విధంగానే బిజెపి ప్రభుత్వాన్ని కేంద్రంలో నుంచి వెలివేయాలని పిలుపునిచ్చారు అనంతరం సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కరమైన శంకర్ కరీంనగర్ జిల్లా కార్యదర్శి వెంకటస్వామి పెద్దపెల్లి జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందంలో మాట్లాడుతూ దేశంలో ఓవైపు ధరలు మరోవైపు నిరుద్యోగం తాండవం చేస్తుందని నిరుద్యోగ సమస్య పోవాలంటే కాంగ్రెస్ ను భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా నాయకులు కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పరిదిదాటి ప్రవర్తించడం అటవీశాఖ అధికారులకు తగదు

- రహదారిని మూసివేసి అర్హత అటవిశాఖకు ఎక్కడిది....?
- ప్రజల ఇబ్బందుల దృష్ట్యా రహదారిని తక్షణమే పునరుద్ధరించాలి సీపీఐ రాష్ట్రసమితి సభ్యులు: ముత్యాల విశ్వనాథం
- బారి గేట్లు తొలగించకపోతే ప్రత్యక్ష ఆందోళనకు సిపిఐ సిద్ధం
- అటవీశాఖ తీరుపై మున్సిపల్ కమిషనరుకు ఫిర్యాదు చేసిన సీపీఐ నేతలు

భద్రాద్రి జిల్లా /పాల్వంచ/ ఏప్రిల్.26/ అక్షరం న్యూస్: పాల్వంచ నడిబొడ్డున పలు కాలనీలు బ్యాంకులు ,ప్రభుత్వ కార్యాలయాలు, ఆసుపత్రులను కలిపే ప్రధాన రహదారిని మూసివేసే అర్హత అటవీశాఖకు ఎక్కడదని సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల విశ్వనాథం ప్రశ్నించారు. శుక్రవారం స్థానిక ఫారెస్ట్ రోడ్డులో అటవీశాఖ అక్రమంగా బారి గేట్లు తో రహదారి మూసివేసిన విషయం తెలుసుకున్న సీపీఐ నాయకులు రహదారిని పరిశీలించి స్థానికులతో కలిసి మున్సిపల్ కమిషనర్ ను కలసి సమస్యను తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాల్వంచ పంచాయితీ కాలం నాటి నుండి ప్రజలు నిత్యం తమ పనుల మీద ఈ రహదారిగుండానే రాకపోకలు సాగిస్తూ ఉంటారని, అటవీశాఖ అధికారులు తమ ఇష్టానుసారంగా రహదారిని మూసివేయడంతో ప్రజలు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారని , తమ పరిదిదాటి అటవీశాఖ అధికారులకు ప్రవర్తించడం తగదుని, తమ ఇష్టానుసారం వ్యవహరిస్తున్న అటివిశాఖ అధికారుల తీరుపై జిల్లా కలెక్టర్ స్థానిక శాసనసభ్యులకు ఫిర్యాదు చేయబోతున్నట్లు తెలిపారు. మున్సిపల్ శాఖ అధికారులు ప్రజల ఇబ్బందుల దృష్ట్యా రహదారిని తక్షణమే పునరుద్ధరించాలిని లేనిపక్షంలో పోరాటం తప్పదని హెచ్చరించారు. అటవీశాఖ అధికారుల తీరులో మార్పు రాకుంటే ప్రజలు చూస్తూ ఊరుకోరని అన్నారు. అనంతరం స్థానిక ప్రజలతో కలిసి మున్సిపల్ కమిషనర్ స్వామికి వినత్పత్రం అందించారు. 24 గంటల్లో అటవీ శాఖ అధికారులు పెట్టిన బారి గేట్లు తొలగించకుంటే ప్రత్యక్ష ఆందోళనకు సిపిఐ సిద్ధంగా ఉందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి వీశంశెట్టి పూర్ణచంద్రరావు, పట్టణ కార్యదర్శి అడుసుమల్లి సాయిబాబు, జిల్లా సమితి సభ్యులు బండి నాగేశ్వరరావు, ఉప్పుశెట్టి రాహుల్, దుర్గిరాల సుధాకర్, వీ పద్మజ, శనగారపు శ్రీనివాసరావు, నరహరి నాగేశ్వరరావు, అన్నారపు వెంకటేశ్వర్లు, గాలి పద్మ, లక్ష్మీ, ఎస్. కె. పాషా, జకరయ్య, వైఎస్ గిరి, వెంకటేశ్వర్లు, సత్యనారాయణ, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

గ్రామీణ వైద్యులపై దాడి చేయడం శోచనీయం

- గ్రామీణ వైద్యులపై దాడులను తెలంగాణ గ్రామీణ వైద్యుల సమాఖ్య తీవ్రంగా ఖండిస్తోంది.
- గ్రామీణ వైద్యుల వ్యవస్థాపకులు ఎస్ఎన్ఆర్ బాబు

వరంగల్ జిల్లా/నర్సంపేట డివిజన్ /ఏప్రిల్ 26 అక్షరం న్యూస్/ డివిజన్ లోని గ్రామీణ వైద్యుల అత్యవసర సమావేశం డివిజన్ కార్యాలయంలో ఏర్పాటు చేయడం జరిగింది. సమావేశానికి ముఖ్య అతిథులుగా గ్రామీణ వైద్యుల వ్యవస్థాపకులు ఎస్ఎన్ హరిబాబు మాట్లాడుతూ, వైద్య రంగాన్ని పూర్తిగా వ్యాపారం రంగంగా మార్చిన కార్పొరేట్ సంస్థలు, వైద్య వృత్తిని వ్యాపారంగానే చూస్తున్న చాలా మంది క్వాలిఫైడ్ డాక్టర్స్ ఆశయ సిద్ధి కోసం కంకణం కట్టుకున్న తెలంగాణ మెడికల్ కౌన్సిల్ ఆర్ఎంపీ వ్యవస్థను నిర్వీర్యం చేయడానికి పూనుకుంది. అందుకే ఏ ప్రభుత్వ హయాంలోనూ జరిగని విధంగా ప్రస్తుతం ఆర్ఎంపీల పైన దాడులు జరుగుతున్నాయి. ఆర్ఎంపి వ్యవస్థ దశాబ్దాల కాలం నుండి ప్రజల అవసరం కొరకు ప్రజల ఆదరణతో వర్ధిల్లుతున్నది. ప్రజలకు అందుబాటులో వైద్య సేవలు లభించడం ప్రాథమిక హక్కు, వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ నియమావళి ప్రకారం ప్రతి 1000 మంది జనాభాకు ఒక డాక్టర్ అందుబాటులో ఉండి వైద్య సేవలు అందించాలి. ఈ విషయాన్ని పరిగణలోకి తీసుకోకుండా కార్పొరేట్ వైద్య సంస్థలకు మద్దతుగా ఆర్ఎంపీలు మీద వైద్యాధికారులు దాడి చేయడం శోచనీయం. ఆర్ఎంపి వృత్తి ఆర్ఎంపీల బతుకు తెరువు కోసమే కాకుండా ప్రజలకు అవసరమైన వృత్తిగా భావించాలి. ఆర్ఎంపీ వ్యవస్థ నిర్వీర్యమైతే మధ్యతరగతి ప్రజలు, పేద ప్రజలు చిన్న చిన్న వ్యాధులకు కూడా పెద్ద పెద్ద హాస్పిటలకు, కార్పొరేట్ హాస్పిటల్కు వెళ్ళవలసి వస్తుంది. ఆ ఖర్చులు భరించలేక అప్పుల పాలై అగచాట్లు పడవలసి వస్తుంది. నిరుపేదలు ఆత్మహత్యలు చేసుకోవలసిన దుస్థితి కూడా ఏర్పడుతుంది. ఇది అభూత కల్పన కాదు. జరగబోయే వాస్తవం. చిన్న మొత్తంలో డబ్బులు తీసుకుని చిన్న చిన్న వ్యాధులకు రాత్రి పగలు అందుబాటులో ఉండి డబ్బులు ఇచ్చినా ఇవ్వకున్నా కుటుంబంలో ఒక్కరిలా మెదులుతూ వైద్య సేవలు అందిస్తున్న ఆర్ఎంపి వ్యవస్థను ప్రజలే కాపాడుకోవాల్సిన అవసరం ఉంది. అందుకుగాను ఆర్ఎంపీలు వారి వృత్తి పరిరక్షణ కొరకు చేయబోయే ఆందోళన కార్యక్రమాలకు ప్రజలు మద్దతు ఇవ్వవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాము, గ్రామీణ వైద్యులు కూడా మితిమీరిన వైద్యం చేయరాదని, ప్రథమ చికిత్స కేంద్రమని బోర్డు పెట్టుకోవాలని, స్కానింగ్ సెంటర్లు నిర్వహించరాదని ప్రథమ చికిత్స మాత్రమే చేయాలని, ఈ సందర్భంగా గ్రామీణ వైద్యులకు తెలిపారు,ఈ కార్యక్రమంలోవరంగల్ జిల్లా ఉపాధ్యక్షులు పి సదానందం, జిల్లా ప్రధాన కార్యదర్శి పి రమేష్ డివిజన్ అధ్యక్షులు టి స్వామినాథ,జనరల్ సెక్రెటరీ కె భరత్ కుమార్,వర్కింగ్ ప్రెసిడెంట్ సిరాజుద్దీన్ డివిజన్ కోశాధికారి నరేష్ వివిధ మండలాల అధ్యక్షులు ఐలయ్య హనుమయ్య కుమారస్వామి శ్రీనివాస్ చక్రపాణి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు .

మీ ప్రభుత్వం ఉన్నప్పుడు చేసిన పాపాలే ఈ పరిస్థితి

- ప్రేమ్ సాగర్ రెడ్డి

ఓదెల/పెద్దపల్లి ఏప్రిల్ 26 (అక్షరం న్యూస్) ఓదెల మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ప్రేమ్ సాగర్ రెడ్డి ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ప్రేమ్ సాగర్ రెడ్డి మాట్లాడుతూ నిన్న బిఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ పార్టీ పై ఎమ్మెల్యే విజయ రమణారావు పై అవాకులు చవాకులు మాట్లాడడం సరైన పద్ధతి కాదని బిఆర్ఎస్ నాయకులకు కాంగ్రెస్ను విమర్శించే హక్కు లేదని అన్నారు అదేవిధంగా మీరు అధికారంలో ఉన్నప్పుడు చేసిన పాపాలే ఈ కరువు పరిస్థితి అన్నారు అదేవిధంగా అక్రమ ఇసుక రవాణా చేస్తూ గ్రామాలలో రోడ్లను విధ్వంసం చేసిన పరిస్థితి ప్రతిఒక్కరికు తెలుసని దొంగే దొంగ దొంగ అన్నట్టు మీరే చేసి మళ్ళీ ఎమ్మెల్యే విజయ రమణారావు పై కాంగ్రెస్ పార్టీపై నిందలు వేయడం సరైనటువంటి పద్ధతి కాదని అన్నారు అదేవిధంగా గ్రామాలలో దాన్యం కొనుగోలు కేంద్రాలలో ఎక్కడన్నా రెండు కిలోలు మూడు కిలోలు పెట్టిన దాఖలాలు కనపడితే నిరూపించమనండి దేనికంటే దానికి సిద్ధమని సవాల్ విసిరారు మీకు గనుక చిత్తశుద్ధి ఉంటే గతంలో చేసిన దుర్మార్గాలను గుర్తు చేసుకోవాలని అని సవాల్ విసిరారు అదేవిధంగా గురువారం బిఆర్ఎస్ పార్లపెట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఓదెల గ్రామంలో సమావేశంలో కొంతమంది నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీపై అదేవిధంగా ఎమ్మెల్యే విజయరమణ పై అనుచిత వ్యాఖ్యలు చేస్తూ మాట్లాడిన నాయకులకు సవాల్ విసిరారు గత పది సంవత్సరాలుగా అధికారంలో ఉండి మానేరు ఇసుకను విచ్చలవిడిగా అడ్డగోలుగా అధికలోడుతో దొంగ చాటుగా అమ్ముకొని గుంపుల నుండి గుండ్లపల్లి వరకు రోడ్డు మొత్తం విధ్వంసం చేసిన సంగతి మర్చిపోయారా ఆ చరిత్ర మీది కాదా అన్నారు అదేవిధంగా వరి కొనుగోలు కేంద్రాలకు వద్దకు వచ్చి ఏ ఒక్కరోజు కూడా చూసిన దాఖలాలు కనబడ్డాయా అన్నారు మీరు అధికారంలో ఉన్నప్పుడే కదా ఒక లారీకి ఐదు క్వింటాల నుండి 10 వరకు తరుగు తీసిన ఘనత మీది కాదని అన్నారు అదేవిధంగా మా ప్రభుత్వం వచ్చిన తర్వాత గింజ కూడా తరుగు లేకుండా కేవలం 41 కిలోలు పెడుతూ ఎలాంటి ఇబ్బంది లేకుండా కొనుగోలు చేస్తున్నామని ఆ చరిత్ర మాదని అన్నారు మీరు అధికారంలో ఉన్నప్పుడు ఒక్కొక్క బస్తా కి 43 నుండి 46 కిలోల జోకి రైతులను అడ్డగోలుగా దోసుకున్నారని అన్నారు అదేవిధంగా ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ మాట్లాడుతూ కాంగ్రెస్ అభ్యర్థి వంశీ స్థానికుడు కాదని తనకు ఓటు వేయవద్దని అన్నారు మంత్రిగా మీరు 10 సంవత్సరాలు ఉండి నియోజకవర్గానికి ఏం అభివృద్ధి చేశారు చెప్పాలని అదేవిధంగా జిల్లాలోనే అతిపెద్ద దేవస్థానమైన శ్రీ మల్లికార్జున స్వామి ఆలయానికి మీ మంత్రి హోదాలో ఎలాంటి అభివృద్ధి చేశారో ప్రజలందరికీ తెలుసా అని అన్నారు అదేవిధంగా కొందరు బిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాతనే కరువు వచ్చిందని పచ్చి అబద్దాలు చెబుతున్నారు మీ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అధికారంలో ఉన్నప్పుడు వర్షాకాలం వచ్చిందని అప్పుడే సరియైన అటువంటి వర్షాలు కురవక ఇబ్బందికరమైన వాతావరణం ఏర్పడిందని నవంబర్ 30న ఎన్నికలు జరుగుతాయి డిసెంబర్ 3న లెక్కింపు జరిగిందని మరి మూడు నెలల కాలంలోనే రైతులకు కరువు వచ్చిందని రాష్ట్రప్రభుత్వం వైఫల్యమని మొత్తుకుంటున్నా ఈ నాయకులకు తెలియదా వారి ప్రభుత్వ ఉన్నప్పుడే ఇలాంటి పరిస్థితులు ఉన్నాయని ఎమ్మెల్యే విజయ రమణారావు ప్రతిరోజు రైతుల కోసం ఆరాటపడుతూ తను ఎమ్మెల్యేలను అనే విషయం మరిచిపోయి కెనాల్ వెంట రాత్రనక పగలనక తిరిగి రెండు మండలాలకు నీళ్లు అందించిన ఘనత విజయ రమణారావు కి చెందుతుందని అన్నారు మీ ఎమ్మెల్యే గనుక ఉంటే రెండు మండలాలు పూర్తిగా ఎండిపోయే పరిస్థితి ఏర్పడేదని కోసమే అప్పుడు ఇప్పుడు ఎమ్మెల్యే విజ్ఞన్న ఎప్పుడు ప్రజల మనిషి రైతుల మనిషి అని అన్నారు తప్పకుండా రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో ఎంపీ అభ్యర్థి అయిన గడ్డం వంశిని మన మండలం నుండి అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని కార్యకర్తలకు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మూల ప్రేమ్ సాగర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ జిల్లా జనరల్ సెక్రెటరీ బైరి రవి గౌడ్ సింగిల్ విండో చైర్మన్ ఆళ్ల సుమన్ రెడ్డి ఉపాధ్యక్షుడు తాళ్లపల్లి సదయ్య మాజీ సర్పంచ్ అంకం రమేష్ సింగిల్ విండో డైరెక్టర్ బొంగోని శ్రీనివాస్ మాజీ సర్పంచ్ సామ శంకర్ అల్లం సతీష్ బోడ కుంటి శంకర్ సింగిల్ విండో డైరెక్టర్ చింతం కుమారస్వామి ఉప సర్పంచ్ నిమ్మ నాయక్ ఎంపీటీసీరాగిటి రవీందర్ రెడ్డి క్యాతం వెంకన్న కొత్తిరెడ్డి రాజిరెడ్డి పిట్టల నరసింహ బ్రహ్మచారి బొంగోని సదయ్య కటుకూరి సమ్మిరెడ్డి గట్టు యాదవ్ తో పాటు వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

రామగుండం ఎన్టిపిసి సందర్శించిన టీఎస్ఎన్పిడిసిఎల్ సిఅండ్ఎండి

జ్యోతి నగర్ ఏప్రిల్ 26 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్: తెలంగాణ రాష్ట్ర నార్త్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ యొక్క చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ కె వరుణ్ రెడ్డి, శుక్రవారం రామగుండం ఎన్ టి పి స సందర్శించారు. రామగుండం తెలంగాణ ప్రాజెక్టుల ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కేదార్ రంజన్ పాండు ఘన స్వాగతం పలికారు. సిఎండి వరుణ్ 100 మెగావాట్ల ఫ్లోటింగ్ సోలార్ ప్లాంట్‌ను సందర్శించారు, ఇందులో నిర్మాణ మరియు నిర్వహణ పనితీరు వివరాలను అందించిన ముఖ్యమైన లక్షణాలు మరియు సవాళ్లను ప్రదర్శించారు. అతను పడవ ద్వారా తేలియాడే సోలార్ సైట్‌ను కూడా సందర్శించాడు %డ% ప్రాజెక్ట్ చాలా ప్రశంసించబడింది.

తరువాత, అతను తెలంగాణ సూపర్ థర్మల్ పవర్ ప్రాజెక్ట్ కంట్రోల్ రూమ్‌ను సందర్శించి, ఆపరేషన్ అండ్ మెయింటెనెన్స్ బృందంతో సంభాషించారు మరియు విద్యుత్ ఉత్పత్తి ప్రక్రియ, సూపర్ క్రిటికల్ టెక్నాలజీ మరియు ప్లాంట్ యొక్క ముఖ్య లక్షణాలపై క్లుప్త ప్రదర్శనను అందించారు, తరువాత యూనిట్-1 బాయిలర్ యొక్క వివిధ ఎత్తులు/స్థానాలను సందర్శించారు. జ్యోతి నగర్ టౌన్షిప్ లోని విఐపి గెస్ట్ హౌస్ లో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో జనరల్ మేనేజర్లు పాల్గొన్నారు.

స్కోప్ బిజినెస్ క్విజ్ బోనాంజ లో ఎన్టిపిసికి ప్రథమ స్థానం

జ్యోతి నగర్ ఏప్రిల్ 26 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్: న్యూఢిల్లీలోని స్కోప్ కన్వెన్షన్ సెంటర్‌లో ఈనెల 23 న జరిగిన ప్రతిష్టాత్మక స్కోప్ బిజినెస్ క్విజ్ బొనాంజా లో ఎన్టిపిసి లిమిటెడ్ ప్రథమ బహుమతిని గెలుచుకుంది. ప్రభుత్వ రంగ దినోత్సవ వేడుకల్లో భాగంగా వివిధ మహారత్న, నవరత్న, మినీరత్న పిఎస్‌యులకు చెందిన 100కు పైగా జట్లు ఈ పోటీల్లో పాల్గొన్నాయి. కేఎం ప్రశాంత్, జనరల్ మేనేజర్, అన్నుమన్ శ్రీవాస్తవ, డీజీఎం సిపి ద్వారా ప్రాతినిధ్యం వహించిన ఎన్టిపిసి బృందం ఈవెంట్ అంతటా అసాధారణమైన జ్ఞానం మరియు నైపుణ్యాన్ని ప్రదర్శించింది. వారి అంకితభావం వారిని ప్రారంభ స్క్రీనింగ్ రౌండ్, రెండు సెమీ-ఫైనల్ రౌండ్‌లు మరియు చివరకు గ్రాండ్ ఫినాలే వరకు నడిపించింది. అక్కడ వారు స్టీల్ అథారిటీ ఆఫ్ ఇండియా నుండి మూడు జట్లతో పోటీ పడ్డారు. క్విజ్ మేనేజ్‌మెంట్ కాన్సెప్ట్‌లు, ప్రస్తుత వ్యాపార ఈవెంట్‌లు, బ్రాండ్‌లు మరియు పబ్లిక్ సెక్టార్ కంపెనీల వారసత్వంతో సహా అనేక అంశాల శ్రేణిని కవర్ చేసింది, జట్ల జ్ఞానం మరియు వ్యూహాత్మక ఆలోచన యొక్క విస్తృతిని పరీక్షించింది. నాలుగు తీవ్రమైన రౌండ్‌ల క్విజ్‌ల తర్వాత, ఎన్టిపిసి బృందం విజయం సాధించి, వారి శ్రేష్ఠతకు నిబద్ధతను ప్రదర్శించింది. బహుమతులను సెయిల్ సిఎండి

అమరేందు ప్రకాష్, స్కోప్ డీజీ అతుల్ సోబ్తి, , ఎన్ హెచ్ పి సి హెచ్ ఆర్ , ఉత్తమ్ లాల్, డైరెక్టర్ , స్కోప్ నుండి ఇతర ప్రముఖులు పంపిణీ చేశారు.ఎన్‌టీపీసీ డైరెక్టర్ (హెచ్ఆర్) డీకే పటేల్ కూడా జట్టు సభ్యుల అద్భుతమైన ప్రదర్శనకు అభినందనలు తెలిపారు.

పోలింగ్ సిబ్బంది రెండవ ర్యాండమైజేషన్ పూర్తి

- కలెక్టర్, పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ముజమ్మిల్ ఖాన్

- ఎన్నికల పరిశీలకులతో కలిసి రెండవ దశ పోలింగ్ సిబ్బంది ర్యాండమైజేషన్ నిర్వహించిన జిల్లా కలెక్టర్

పెద్దపల్లి, ప్రతినిధి ఏప్రిల్ -26 అక్షరం న్యూస్: జిల్లాలో జరిగే పార్లమెంట్ ఎన్నికల నిర్వహణకు పోలింగ్ సిబ్బంది రెండవ దశ ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి చేసినట్లు కలెక్టర్, పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ముజమ్మిల్ ఖాన్ తెలిపారు.

శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్, పెద్దపల్లి పార్లమెంట్ రిటర్నింగ్ అధికారి ముజమ్మిల్ ఖాన్ పార్లమెంట్ ఎన్నికల సాధారణ పరిశీలకులు రావీష్ గుప్తా, అదనపు కలెక్టర్ లు జే.అరుణశ్రీ, జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్ లతో కలిసి పోలింగ్ సిబ్బంది రెండవ దశ ర్యాండమైజేషన్ ప్రక్రియను నిర్వహించారు.

లికలెక్టర్, పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ,లి ధర్మపురి అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించిన ధర్మారం మండలంలోని 53 పోలింగ్ కేంద్రాల సిబ్బందిని ఇక్కడి నుండి కేటాయించడం జరుగుతుందని అన్నారు.

పెద్దపల్లి రెవెన్యూ జిల్లాలో మొత్తం 763 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని , వీటికి ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్ అధికారి, ఓపిఓ లను కేటాయించడం జరుగుతుందని అన్నారు. ఎన్నికల కమీషన్ మార్గదర్శకాలు ప్రకారం 20 శాతం అదనంగా సిబ్బంది కేటాయింపు ప్రక్రియ చేపట్టామని తెలిపారు. పెద్దపల్లి అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలోని 290 పోలింగ్ కేంద్రాలకు 342 పోలింగ్ బృందాలను, రామగుండం అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో ఉన్న 260 పోలింగ్ కేంద్రాలకు 306

పోలింగ్ బృందాలను, మంథని అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో ఉన్న 160 పోలింగ్ కేంద్రాలకు 188 పోలింగ్ బృందాలను, ధర్మపురి అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలోని ధర్మారం మండలంలో ఉన్న 53 పోలింగ్ కేంద్రాలకు 62 మంది పోలింగ్ బృందాలను పారదర్శకంగా ఎన్.ఐ.సి. సాఫ్ట్వేర్ వినియోగిస్తూ ఆన్లైన్లో ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి చేసామని తెలిపారు. ఈ ర్యాండమైజేషన్ కార్యక్రమంలో రెవెన్యూ డివిజన్ అధికారులు హనుమా నాయక్ , బి.గంగయ్య, మ్యాన్ పవర్ మేనేజ్మెంట్ నోడల్ ఆఫీసర్, డీఈవో మాధవి, ఎన్ఐసి ఉపసంచాలకులు అనిల్, సిబ్బంది అజీమ్, ఈడియం కవిత, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

వాసవి కళ్యాణ మండపం ఫంక్షన్ హాల్ రీ మోడలింగ్ పనులకు పూజలు..

- పాల్గొన్న ఆర్యవైశ్య నాయకులు ..

- పూజలు నిర్వహించిన పెరుమళ్ళ క్రిష్ణామూర్తి పద్మావతి దంపతులు

ఖమ్మం/ వైరా ఏప్రిల్ 26 (అక్షరంన్యూస్): వైరా లో వాసవి కళ్యాణ మండపం లో జరిగే ఫంక్షన్లకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు వాసవి కళ్యాణ మండపం ఏ సి ఫంక్షన్ హాల్ ను రీ మోడలింగ్ చేయనున్నట్లు పలువురు ఆర్యవైశ్య ప్రముఖులు తెలిపారు. శుక్రవారం వైరా మున్సిపాలిటీ లోని ఆర్యవైశ్య కళ్యాణ మండపం ఫంక్షన్ హాల్ గ్రౌండ్ ఫ్లోర్ భాగాన్ని రీ మోడలింగ్ చేసి ప్రజలకు మరిన్ని సౌకర్యాలతో మెరుగైన వసతులు అందించేందుకు పనులు ప్రారంభం చేయడానికి గాను పూజ కార్యక్రమం నిర్వహించారు .ఈ పూజా కార్యక్రమంలో ఆర్యవైశ్య వైశ్య సత్రం అధ్యక్ష కార్యదర్శులు సభ్యులు తో పాటు పలువురు ఆర్యవైశ్య ప్రముఖులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య మండపం అధ్యక్షులు డాక్టర్ పెరుమాళ్ళ కృష్ణమూర్తి పద్మావతి దంపతులు పూజా కార్యక్రమం నిర్వహించారు. అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి పనులు ప్రారంభం చేసినందుకు ముహూర్తాన్ని ఖరారు చేశారు. త్వరలోనే రీ మోడలింగ్ పనులు ప్రారంభమై అన్ని రకాల వసతులతో ప్రజలకు ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో అందుబాటులో కి తిసుకురానున్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య నాయకులు వనమా విశ్వేశ్వరరావు, ఆర్యవైశ్య సత్రం కార్యదర్శి నూకల వాసు, మిట్టపల్లి నాగి ,మిట్టపల్లి సత్యంబాబు, నూకల ప్రసాదు, వజినేపల్లి చక్రవర్తి, కొమ్మిశెట్టి శ్రీధర్ ,రాయల జగదీష్, మిట్టపల్లి రమణ తదితరులు పాల్గొన్నారు.

కృష్ణవేణి విద్యార్థుల ఔదార్యం

రామగిరి (పెద్దపల్లి జిల్లా) ఏప్రిల్ 26 అక్షరం న్యూస్: రామగిరి మండలం కలవచర్ల గ్రామం లోని స్థానిక కృష్ణవేణి టాలెంట్ పాఠశాల లో చదువుతున్న విద్యార్థుల తండ్రి కన్నాల రమేష్ ప్రాంక్రియాటిస్ బాధపడుతూ నిమ్స్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకొని కృష్ణవేణి విద్యార్థులు, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు మరియు మేనేజ్మెంట్ తరుపున సేకరించిన రూ. 15,000 రూపాయలన కన్నాల రమేష్ సోదరుడు అయిన కన్నాల సంపత్ కి అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ చందుపట్ల.తిరుపతి రెడ్డి, ప్రధానోపాధ్యాయుడు బర్ల.శ్రీనివాస్, డైరెక్టర్స్ శ్రీధర్ బాబు, అనిల్ కుమార్ రెడ్డి, రంజిత్ రెడ్డి మరియు ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీకి మద్దతు ప్రకటించిన సి.పి.ఐ

పెద్దపల్లి ప్రతినిధి ఏప్రిల్ 26 అక్షరం న్యూస్: పెద్దపల్లి పట్టణంలోని రుచి ఫంక్షన్ హాల్ లో శుక్రవారం రోజున ఏర్పాటు చేసిన సిపిఐ పార్టీ పెద్దపల్లి నియోజకవర్గ స్థాయి మీడియా సమావేశ కార్యక్రమంలో పాల్గొని పెద్దపల్లి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ గారి గెలుపు కోసం సిపిఐ పార్టీ మద్దతుగా నిలిచినందుకు ప్రత్యేకమైన ధన్యవాదములు అలాగే కాంగ్రెస్ పార్టీకి భారీ మెజారిటీ వచ్చేలా కృషి చేయాలని కోరిన గౌరవ పెద్దపల్లి శాసనసభ్యులు శ్రీ. చింతకుంట విజయరమణ రావు ఈ కార్యక్రమంలో చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి గారు, సిపిఐ జాతీయ కార్యదర్శి వర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి గారు,రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు, కల వేణి శంకర్ మరియు తదితరులు పాల్గొన్నారు..

అక్రమ నగదు,మద్యం రవాణాను అరికట్టాలి

భద్రాద్రి జిల్లా/ లక్ష్మీదేవిపల్లి /ఏప్రిల్.26/ అక్షరం న్యూస్బీ ఓటర్లను ప్రభావితం చేసే అక్రమ నగదు,మద్యం రవాణాను అరికట్టాలని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు అన్నారు. శుక్రవారం ఇల్లందు క్రాస్ రోడ్డు వద్ద గల చెక్పోస్ట్ ను ఆకస్మికంగా సందర్శించి చెక్పోస్ట్ వద్ద విధులు నిర్వర్తించే అధికారులు మరియు సిబ్బందికి జిల్లా ఎస్పీ పలు సూచనలు చేశారు. ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలని అధికారులకు సూచించారు.

అంబెడ్కర్ జయంతిలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే షిండే

మద్నూర్ /ఏప్రిల్ 26 (అక్షరం న్యూస్ - కామారెడ్డి): మద్నూర్ మండలం మెనూర్ గ్రామంలో అంబెడ్కర్ యువజన సంఘం సభ్యులు, గ్రామస్థులు అంబెడ్కర్ జయంతి ఘనంగా నిర్వహించడం జరిగింది. అంబెడ్కర్ జయంతి ఉత్సవాల్లలో మాజీ ఎమ్మెల్యే హన్మంత్ షిండే, బి. ఆర్. ఎస్. పార్టీ మండల ప్రధాన కార్యదర్శి గోవింద్, సొసైటీ మాజీ చైర్మన్ పాకాల్వార్ విజయ్ కుమార్, మద్నూర్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సంగమేశ్వర్ తదితరులు పాల్గొని అంబెడ్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి జయంతి నిర్వహించడం జరిగింది. అంబెడ్కర్ జయంతి ఉత్సవాల్లలో పాల్గొన్న ఆయా పార్టీల నాయకులకు గ్రామస్థులు అభినందనలు తెలిపారు. సాయంత్రం పూట అంబెడ్కర్ జయంతి ఉత్సవం భక్తి శ్రద్ధ తో నిర్వహించడం జరిగింది.

14 మంది అభ్యర్థుల నామినేషన్ పత్రాలు తిరస్కరణ

- పెద్దపల్లి పార్లమెంటు రిటర్నింగ్ అధికారి ముజమ్మిల్ ఖాన్



పెద్దపల్లి ప్రతినిధి, ఏప్రిల్ -26 అక్షరం న్యూస్: 2024 లోక్ సభ ఎన్నికలలో 02-పెద్దపల్లి (ఎస్.సి.) పార్లమెంటు స్థానంలో 14 మంది అభ్యర్థుల నామినేషన్ పత్రాలను తిరస్కరించడం జరిగిందని పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ శుక్రవారం తెలిపారు. నాల్గవ విడతలో పోలింగ్ జరుగనున్న పెద్దపల్లి పార్లమెంటు నియోజకవర్గంలో ఏప్రిల్ 18 నుంచి ఏప్రిల్ 25 వరకు 63 మంది అభ్యర్థులు 109 సెట్ల నామినేషన్ పత్రాలు సమర్పించారని రిటర్నింగ్ అధికారి తెలిపారు. ఏప్రిల్ 26న శుక్రవారం రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో పెద్దపల్లి పార్లమెంట్ స్థానానికి నమోదైన నామినేషన్ పత్రాలను పరిశీలించి భారత ఎన్నికల కమీషన్ నిర్దేశించిన నిబంధనల ప్రకారం అన్ని వివరాలు పూర్తిగా సమర్పించిన 49 మంది అభ్యర్థుల నామినేషన్ పత్రాలను ఆమోదించామని, వివరాలు అసంపూర్తిగా ఉండి, ఈసి నిబంధనలు పాటించని కారణంగా 14 మంది అభ్యర్థుల నామినేషన్ పత్రాలను తిరస్కరించినట్లు పెద్దపల్లి పార్లమెంటు ఎన్నికల రిటర్నింగ్ అధికారి ముజమ్మిల్ ఖాన్ తెలిపారు.

వడ్డదెబ్బకు వ్యక్తి మృతి

మహబూబాబాద్ జిల్లా/గంగారం/మార్చి 10 (అక్షరం న్యూస్): గంగారం మండలం మామిడి గూడెం గ్రామంలో నేతకానీ కాలనీ చెందిన జనగం హన్మయ్య వయస్సు 80వడ్డ దెబ్బ కు శుక్రవారం ఉదయం 7 గంటలసమయలో మృతి చెందారు దింతో వారి కుటుంబలో విషాదచేయాల అలుముకున్నాయి

రైతులు భారత ఆహార సంస్థ నిర్దేశించిన నాణ్యత ప్రమాణాలు పాటించాలి

- అడిషనల్ కలెక్టర్

ఓదెల/పెద్దపల్లి ఏప్రిల్ 26 (అక్షరం న్యూస్): శుక్రవారం ఓదెల మండలంలోని కొలనూరు వరి కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేసిన పెద్దపల్లి అడిషనల్ కలెక్టర్ జీ. వి శ్యాం ప్రసాద్ లాల్ ఈ సందర్భంగా కొనుగోలు కేంద్రాల్లో ఉన్నరైతుల తోటి పలు సమస్యలపై మాట్లాడారు ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ శ్యాం ప్రసాద్ మాట్లాడుతూ రైతులు నాణ్యమైన ధాన్యాన్ని రైతులు కొనుగోలు కేంద్రాలకు తీసుకుని రావాలి అని అన్నారుధాన్యం కొనుగోలు కేంద్రాలకు రైతులు నాణ్యమైన ధాన్యాన్ని తీసుకుని రావాలని .. భారత ఆహార సంస్థ నిర్దేశించిన నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ రైతులు ధాన్యాన్ని తీసుకుని వస్తే వెంటనే మద్దతు ధరపై కొనుగోలు చేయడం జరుగుతుందని అన్నారు. ధాన్యం నాణ్యత ప్రమాణాలపై వ్యవసాయ విస్తరణ అధికారులతో విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించామని, రైతులు దానికి అనుగుణంగా 17 శాతం తేమ లోపల, చెత్త, తాళ్ళు లేకుండా ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకుని రావాలని, ధాన్యాన్ని శుభ్రపర్చుకునేందుకు కొనుగోలు కేంద్రాల వద్ద ఏర్పాటు చేసిన ప్యాడి క్లీనర్ లను వినియోగించుకోవాలని సూచించారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు కేంద్రాల నుంచి సంబంధిత మిల్లులకు తరలించాలని, రైస్ మిల్లు వద్ద ఎట్టి పరిస్థితుల్లో ధాన్యం కోత కాకుండా చర్యలు తీసుకోవాలని, కొనుగోలు చేసిన ధాన్యం వివరాలను ఎప్పటికప్పుడు ట్యాబ్ లలో నమోదు చేసి రైతులకు సకాలంలో చెల్లింపులు జరిగేలా చూడాలని అన్నారు.అకాల వర్షాల కారణంగా ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వచ్చిన ధాన్యం తడిసిపోకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని, ధాన్యం కొనుగోలు కేంద్రాలవద్ద అవసరమైన మేర టార్పాలిన్ కవర్లు అందుబాటులో పెట్టుకోవాలని, కొనుగోలు చేసిన ధాన్యాన్ని మిల్లులకు తరలించే వరకు పూర్తి బాధ్యత ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహకులకే ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై జిల్లా మేనేజర్ శ్రీకాంత్ రెడ్డి, తాసిల్దార్ బి యాకన్న రెవిన్యూ ఇన్స్పెక్టర్ బి రాజేందర్ ఐకెపి ఏపీఎం లతా మంగేశ్వరి సంబంధిత శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు

ద్విచక్రవాహన దొంగలు అరెస్టు

కరీంనగర్, తిమ్మాపూర్ ఏప్రిల్ 26 (అక్షరం న్యూస్): తిమ్మాపూర్ మండలం రేణికుంట గ్రామానికి చెందిన బోయిని చంద్రబాబు,గోనెల శంకర్ అనే ఇద్దరు వ్యక్తులు జల్సాలకు అలవాటు పడి ఎలాగైనా డబ్బులు సంపాదించాలనే దురుద్దేశంతో కరీంనగర్ తో పాటు వివిధ ప్రాంతాల లో ద్విచక్ర వాహనాలను దొంగలిస్తుండగా శుక్రవారం ఇద్దరిని కరీంనగర్ వన్ టౌన్ పోలీసులు పట్టుకున్నారు. వివరాల్లోకి వెళితే.....గత కొంతకాలంగా కరీంనగర్ లో వివిధ ప్రాంతాల నుంచి బైకులు చోరీలకు గురవుతున్నాయని కంప్లైంట్ రావడంతో కరీంనగర్ 1 టౌన్ పోలీసులు నిఘాపెట్టి పక్కసమాచారంతో నిందితులను గుర్తించి శుక్రవారం ఉదయం రేణికుంట గ్రామంలో నిందితుల ఇండ్లకు వెళ్లి విచారించగా, బైక్ లను దొంగలించమని నిజాన్ని ఒప్పుకోవడంతో నిందితుల నుండి 20 కి పైగా బైక్ లను స్వాధీనం చేసుకుని పోలీస్ స్టేషన్ కు తరలించారు.

శ్రీ చైతన్య ఫార్మసీ కళాశాలలో "మేడికో" కంపెనీ ప్రాంగణ నియమకాలు

కరీంనగర్, తిమ్మాపూర్ ఏప్రిల్ 26 (అక్షరం న్యూస్): తిమ్మాపూర్ మండలంలోని శ్రీ చైతన్య ఫార్మసీ కళాశాలలో శుక్రవారం మేడికో కంపెనీ బృందం ఆధ్వర్యంలో ప్రాంగణ నియామకాలు నిర్వహించారు. ఈ నియామకాలలో ప్రాథమిక రాత పరీక్ష, సాంకేతిక పరీక్ష వ్యక్తిత్వ పరీక్ష అనే మూడు విడుతలుగా అభ్యర్థులకు పరీక్షలు నిర్వహించారు. ఈ నియామక పరీక్షలకు శ్రీచైతన్య ఫార్మసీ కళాశాల బీ ఫార్మసీ, ఎం ఫార్మసీ చివరి సంవత్సరం చదువుతున్న విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొనగా 34 మంది విద్యార్థులు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా శ్రీచైతన్య కళాశాల చైర్మన్ ముద్దసాని రమేష్ రెడ్డి మాట్లాడుతూ...మెడికో కంపనీ నిర్వహించిన నియామక పరీక్షలకు ఫార్మసీ కళాశాల విద్యార్థులు ఎంపిక కావడం పై హర్షం వ్యక్తంచేస్తూ విద్యార్థులు తమ నైపుణ్యాలను మెరుగు పరుచుకుంటూ మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. అనంతరం నియామకాల్లో ఎంపికైన విద్యార్థులను, వారి ఎంపికకు కృషి చేసిన అధ్యాపక బృందాన్ని ప్రత్యేకంగా అభినందించారు. కళాశాల ప్రిన్సిపాల్ డా.ఎ. రామ నరసింహారెడ్డి మాట్లాడుతూ...తమ విద్యార్థులు ప్రాంగణ నియామకాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి 2.1లక్షల వార్షిక వేతనాలతో నియామకాలకు ఎంపికయ్యారని తెలిపారు. భవిష్యత్తులో తమ కళాశాలకు మరిన్ని ప్రాంగణ నియామకాలు తీసుకువస్తామని , విద్యార్థులు అవకాశాలు అందిపుచ్చుకుని తమ నైపుణ్యాలను మెరుగు పరుచుకోవాలని సూచించి ఎంపికైన విద్యార్థిని, విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో హెచ్ ఓ.డిలు డా.రవీందర్ రెడ్డి, డా.చంద్రమౌళి, రాంప్రసాద్, ధనుంజయ్ పాల్గొన్నారు.

ఘనంగా గ్రాడ్యుయేషన్ డే

- అంగన్వాడీ నుండి బయటికి వస్తున్న పిల్లలందరిని ప్రభుత్వప్రాథమిక పాఠశాలలో మాత్రమే చేర్పించాలి: ఎంపిడిఓ నాగ శేషాద్రి

కొడకండ్ల,ఏప్రిల్26(అక్షరం న్యూస్): కొడకండ్ల మండలం ఏడు నూతుల గ్రామంలోని అంగన్వాడీ సెంటర్లో శుక్రవారం రోజున పూర్వ ప్రాథమిక విద్య పూర్తి చేసుకున్న పిల్లలకు గ్రాడ్యుయేషన్ డేను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి నాగ శేషాద్రి,సూపర్ వైజర్ సరళ, డాక్టర్ వర్షిని,గ్రామ కార్యదర్శి ఉపేందర్,అంగన్వాడీ టీచర్లు శోభారాణి,ఉమారాణి,లక్ష్మీ,ఉపేంద్ర, పద్మ,ఆశా కార్యకర్తలు,అంగన్వాడీ ఆయాలు పిల్లల తల్లి దండ్రులు పాల్గొన్నారు.అనంతరం ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎంపిడిఓ నాగ శేషాద్రి మాట్లాడుతూ పూర్వ ప్రాథమిక విద్య పూర్తి చేసుకొని ప్రాథమిక పాఠశాలలో చేరే విద్యార్థులకు ఈవిధంగా గ్రాడ్యుయేషన్ డే జరిపి వారికి సర్టిఫికేట్ ఇవ్వడం చాలా మంచి కార్యక్రమమని,ఈ కార్యక్రమం వల్ల చిన్న పిల్లలకు ఎంతో ఆనందం కల్గుతుందని వారు భవిష్యత్ లో మంచి విద్యావంతులు కావాలని అభినందించారు.అదేవిధంగా అంగన్వాడీ నుండి బయటకు వస్తున్న పిల్లలందరినీ ఇదే ఆవరణలో ఉన్న ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో మాత్రమే చేర్పించేలా తల్లి దండ్రులను కోరారు.

ఉపరాష్ట్రపతికి స్వాగతం చెప్పిన ప్రభుత్వ సలహాదారు

జ్యోతి నగర్ ఏప్రిల్ 26 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్: రాష్ట్ర పర్యటనకు వచ్చిన ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్కర్ కు బేగంపేట విమానాశ్రయంలో శుక్రవారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు హర్కర వేణుగోపాల్ రావ్ ఘనంగా స్వాతం పలికారు...: ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్కర్ తెలంగాణ పర్యటన సందర్భంగా బేగంపేట విమానాశ్రయంలో తెలంగాణ రాష్ట్ర గవర్నర్ శ్రీ సి.పి. రాధాకృష్ణన్ మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీమతి శాంతికుమారి, డిజిపి శ్రీ రవి గుప్తా, హైదరాబాద్ సీపీ శ్రీనివాస రెడ్డి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు శ్రీ హర్కార వేణుగోపాల్ రావ్ పాల్గొన్నారు.

ఇంటర్ ఫలితాలో ప్రతిభ చాటిన విద్యార్థిని గాయత్రి

మద్నూర్ /ఏప్రిల్ 26 (అక్షరం న్యూస్ - కామారెడ్డి): మద్నూర్ కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల యొక్క వెలువడిన ఇంటర్ ఫలితాలలో మెనూర్ గ్రామానికి చెందిన గంగపుత్ర సమాజానికి చెందిన గాయత్రి సి ఈ సి విభాగంలో కాలేజీ లో అత్యధిక మార్కులతో ఉత్తిర్ణం కావడం జరిగింది. రెండు రోజుల క్రితం ఇంటర్ మార్కులు ఫలితాలు వెలువడటంతో కామారెడ్డి జిల్లా ఇంటర్ ఫలితాలు పూర్తి స్థాయిగా పడిపోవడం గమనార్హం. ఇంటర్ మొదటి సంవత్సరం సి.ఈ.సి. గ్రూప్ లో గాయత్రి ప్రతిభతో అత్యధికం గా 349 మార్కులు సాధించడం విశేషం. గాయత్రి ఇంటర్ లో లెక్చరర్లు చెప్పినటువంటి పాఠ్య పుస్తకా జ్ఞానం ఆధారంగా ప్రతి రోజు ఇంటి వద్ద ఇంటి పనులు చేస్కుంటూ చదువుకు కొంత సమయం తీసి చదవడం మొదలు పెట్టడం తో కాలేజీ లో ఆమె సి. ఈ. సి. గ్రూప్ లో కాలేజీలో అత్యధిక మార్కులు సాధించి ప్రతిభ చాటుకోవడం జరిగింది. ఈ కాలేజీలో ఇంటర్ మొదటి సంవత్సరంలో మొత్తం 94 విద్యార్థులు పరీక్షలు రాయడం జరిగింది. ఇందులో కేవలం 9 మంది విద్యార్థులు ఉత్తిర్ణత సాధించడం విశేషం. మెనూర్ గ్రామానికి చెందిన గంగపుత్ర వర్గానికి చెందిన పేదింటి కుటుంబంలో ఉండి చదువు పేదరికం కు అడ్డురాదని చదువు ప్రతిభ తో కాలేజీలో మొదటి స్థానంలో రావడం తో గ్రామస్థులు హర్షం వ్యక్తం చేస్తూ కుటుంబ సభ్యులకు అభినందనలు తెలిపారు. గాయత్రి కుటుంబ సభ్యులు ఉన్నటువంటి నాలుగు మ్యాకలతో జీవనం కొనసాగిస్తూ పిల్లలకు పోషణ, చదువు బాధ్యతలు నిర్వహించడం జరుగుతుంది. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుతూ చదువుకు వెనకడుగు వేయక ఇష్టం తో కష్టపడి చదువు (అబ్యాసం) చేయడంతో ప్రతిభను చాటుకోవడం జరిగింది. గాయత్రి మాట్లాడుతూ లెక్చరర్లు చెప్పినటువంటి పాఠ్య పుస్తకా జ్ఞానం క్రమ శిక్షణ తో వింటే పాఠాలు తొందరగా అర్థం కావడం తో పాటు ఇంటి వద్ద కొంత సమయం తీసి అబ్యాసం చేయడం, లెక్చరర్లు పెట్టినటువంటి స్లిప్ టెస్టులు రాయడం తో సబ్జెక్టు పై పట్టు సాధించి ఇంటర్ బోర్డు పరీక్షలు భయపడకుండా ప్రశాంతమైన వాతావరణం లో రాసి సి. ఈ. సి. గ్రూప్ లో మంచి మార్కులు సాధించడం జరిగిందని తెలిపారు. ఇంటర్ సెకండ్ ఇయర్ లో కష్టపడి ఇంకా ఎక్కువ మార్కులు సాధించి ఆదర్శంగా నిలువ బడుతనని తెలిపారు. భవిష్యత్తులో లక్ష్య సాధనకై చదివి ప్రభుత్వ ఉపాధ్యాయునిగా కొలువు సాధించి ప్రభుత్వ పాఠశాలలో చదువే విద్యార్థులకు పాఠ్య పుస్తకా జ్ఞానం కల్పించి విద్యార్థుల యొక్క ఉజ్వల భవిష్యత్తుకు సహకారం అందించడం జరుగుతుందని తెలిపారు. ఇంటర్ కాలేజీలో మంచి మార్కులతో ఉత్తిర్ణత సాధించిన గాయత్రికి మద్నూర్ ప్రభుత్వ జూనియర్ కళశాల లెక్చరర్ల బృందం సభ్యులు, తోటి విద్యార్థులు, విద్యార్థినియులు శుభాకాంక్షలు తెలిపి అభినందనలు తెలుపడం జరిగింది.

జిల్లా పోలీసుల ఎదుట లొంగిపోయిన నిషేధిత మావోయిస్టు పార్టీ సభ్యులు

- జిల్లా ఎస్పీ చేపట్టిన ఆపరేషన్ చేయూత కార్యక్రమానికి ఆకర్షితులై పోలీసుల ఎదుట లొంగిపోతున్న మావోయిస్టులు
- నిషేధిత సిపిఐ మావోయిస్ట్ పార్టీ ప్రజలలో ఆదరణ కోల్పోయింది : జిల్లా పోలీసులు

భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ ఏప్రిల్.26/ అక్షరం న్యూస్: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ చేపట్టిన ఆపరేషన్ చేయూత కార్యక్రమానికి ఆకర్షితులై గత కొంతకాలం నుండి సిపిఐ మావోయిస్ట్ పార్టీకి చెందిన ముఖ్య నాయకులు మరియు దళ సభ్యులు భద్రాద్రి కొత్తగూడెం పోలీసుల ఎదుట స్వచ్ఛందంగా లొంగిపోతున్నారని జిల్లా పోలీసులు పేర్కొన్నారు. శుక్రవారం సుక్మా జిల్లా ,నెమలగూడ గ్రామానికి చెందిన నిషేధిత మావోయిస్ట్ పార్టీకి చెందిన ఒక మిలీషియా కమాండర్ పోడియం ఇడుమయ్ అలియాస్ హరీష్ నెమలగూడ, కిష్టారం, ఉయికే ముత్యాలక్క నెమలగూడ, సుక్మా జిల్లా కు చెందిన ఇరువురు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పోలీసులు ఎదుట స్వచ్ఛందంగా లొంగిపోవడం జరిగింది. నిషేధిత సీపీఐ మావోయిస్ట్ పార్టీకి చెందిన నాయకులు మరియు దళసభ్యులు ఆదివాసీ ప్రజలను బెదిరిస్తూ, ఆదివాసీ యువతీ యువకులను, మైనర్ బాలబాలికలను మిలీషియాలో మరియు దళాల్లో బలవంతంగా చేర్చుతూ, ఆదివాసీ గ్రామాల అభివృద్ధికి అడ్డుపడుతున్నారని,ఇప్పటికే అనేకమంది నిషేధిత సిపిఐ మావోయిస్ట్ పార్టీ నాయకులు, సభ్యులు తమ పార్టీ ప్రజలలో ఆదరణ కోల్పోయిందని గ్రహించి ఈ సిద్ధంతాలు విజయం సాదించలేవని తెలుసుకొని, ప్రశాంత జీవితం గడపాలని నిర్ణయించుకొని అనేకమంది పోలీసు వారి సమక్షంలో లొంగిపోవడం జరుగుచున్నదని, మావోయిస్టు పార్టీ నుండి బయటికి వచ్చి జనజీవన స్రవంతిలో కలవాలనుకునేవారు స్వచ్ఛందంగా గానీ, బంధుమిత్రుల ద్వారా గాని తమ దగ్గరలోని పోలీస్ స్టేషన్లో గాని లేదా జిల్లా పోలీసు ఉన్నతాధికారులను గానీ సంప్రదించగలరని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పోలీసులు విజ్ఞప్తి చేస్తున్నారు.

క్రికెట్ టోర్నీ విజేతలకు బహుమతుల ప్రదానం

- ప్రదానం చేసిన కాంగ్రెస్ ఖమ్మం లోక్ సభ అభ్యర్థి రామ సహాయం రఘురాం రెడ్డి

ఖమ్మం/ తల్లాడ ఏప్రిల్ 26 (అక్షరంన్యూస్): ఖమ్మం : నగరంలోని అల్లె సాయికిరణ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉమ్మడి ఖమ్మం జిల్లా స్థాయి టీబీపీఎల్ క్రికెట్ టోర్నీ విజేతలకు కాంగ్రెస్ ఖమ్మం లోక్ సభ అభ్యర్థి రామ సహాయం రఘురాం రెడ్డి బహుమతులు ప్రదానం చేశారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తాను
ఓ మంచి క్రికెటర్ నేనని , కాలేజ్ సమయంలో బాగా ఆడేవాడినని , హెచ్ సీ ఏ లో ప్యాటరన్ గా చేశానని గుర్తుచేశారు . 36 టీములతో ఆడించడం పట్ల నిర్వాహకులను అభినందించారు . ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పువ్వాల దుర్గాప్రసాద్ , నగర అధ్యక్షులు మహమ్మద్ జావిద్ , జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య , మాజీ కార్పొరేటర్ నాగండ్ల దీపక్ చౌదరి , నాయకులు యడ్లపల్లి సంతోష్ , బోజెడ్ల సత్యనారాయణ , లక్ష్మీ , కొప్పుల చంద్రశేఖర రావు , కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు మొక్కా శేఖర్ గౌడ్ , మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ కంకిపాటి శ్రీనివాసరావు , సయ్యద్ హుస్సేన్ , ఉపేందర్, నవీన్ , లక్ష్మణ్ , జహీర్ , ఆసీఫ్ తదితరులు పాల్గొన్నారు .

పిల్లలను వేసవి సెలవుల్లో ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దుదాం

- దివ్య ఖురాన్ మరియు ప్రవక్త (స.అ.స) బోధనలను పిల్లలకు పంచుదాం ....
- జామియా మస్జిద్ కొత్తగూడెం లో 30 రోజుల పాటు ఇస్లామిక్ సమ్మర్ క్యాంప్
- 30 రోజుల పాటు మీ 7సం పిల్లల నుంచి ఆపై యువతి, యువకులకు ఇస్లామిక్ సమ్మర్ క్యాంప్ తర్ఫీదు

భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ ఏప్రిల్.26/ అక్షరం న్యూస్: దివ్య ఖురాన్ మరియు ప్రవక్త (స.అ.స) బోధనలను ,నమాజ్ చదవడం, తదితర అంశాలపై 30 రోజుల పాటు 7సం పిల్లల నుంచి ఆపై యువతి, యువకులకు మే.01 నుండి మే.30 వరకు ఇస్లామిక్ సమ్మర్ క్యాంప్ కు కొత్తగూడెం 3వ పట్టణ పోలీస్ స్టేషన్ వద్దగల జమియా మస్జిద్ వేదికైంది . విద్యార్థుల,యువతీ, యువకుల వేసవి సెలవులను ఉత్తమంగా ఉపయోగించుకోవడానికి ఇది ఒక పెద్ద అవకాశాన్ని ఇస్తుంది. ఈ ఇస్లామిక్ సమ్మర్ క్యాంపు లో ఇస్లామిక్ వ్యక్తిత్వాల గురించి , ఇస్లామిక్ బోధనను అర్థం చేసుకోవడం, విద్యా...పిల్లలు ఇస్లామిక్ వాతావరణం యొక్క గొప్పతనాన్ని, ఉత్సాహాన్ని నింపడం ముఖ్య ఉద్దేశ్యం .ముస్లిం క పవిత్ర రోజు శుక్రవారం జుమా కుద్బా సందర్భంగా జమియా మస్జిద్ ఇమాం ముఫ్తి యాకుబ్ మౌలానా మాట్లాడుతూ దైవప్రవక్త (స.అ. సం) కి జిబ్రాయిల్ దైవ దూత దైవప్రవక్త ముహమ్మద్ (స.అ.స) హిరా గుహలో దైవారాధనలో నిమగ్నమై ఉన్నప్పుడు వచ్చి అన్నారు: చదువు! ప్రవక్త అన్నారు : నాకు చదువురాదు! అప్పుడు జిబ్రీల్ (అ.స.) అతనిని గట్టిగా పట్టుకుని గట్టిగా అదిమి అన్నారు: చదువు! దైవప్రవక్త (సఅస) తిరిగి అదే వినిపించారు.
" ఇక్రా బిస్మీ రబ్బికా అల్లాజీ ఖల్క్ చదవండి! (అన్నిటినీ) సృష్టించిన నీ ప్రభువు పేరిట. సూరా అల్అలాక్ 96:1"
ఈ వాక్యం యొక్క ఉద్దేశ్యం ఇస్లామిక్ కోణం నుండి వ్యక్తిగత అభివృద్ధి ప్రక్రియలో విద్య యొక్క ప్రాముఖ్యతను ప్రతిబింబించడం అని, సృష్టికర్త అల్లాహ్ నుండి మన ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం)కి వెల్లడించిన మొదటి పదం "ఇక్రా" అంటే చదవడం! జ్ఞానాన్ని వెతకడానికి! మీరే చదువుకోండి! విద్యావంతులుగా ఉండండి. ప్రతిబింబించడం మరియు పరిశోధించడం యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెబుతుందని మరియు ఇది ముస్లింలందరికీ సూచించబడిన ఆజ్ఞ అని ఇస్లాం బోధనలను తల్లిదండ్రులు తమ పిల్లలకు విధిగా నేర్పించాల్సిన అవసరం బాధ్యత అని పేర్కొన్నారు.
అందుకే జమియా మస్జిద్ లో మే.01 నుండి మే.30 వరకు జరుగు ఇస్లామిక్ సమ్మర్ క్యాంపు ను ప్రతి తల్లిదండ్రులు తమ పిల్లలకు బాధ్యతగా ఇస్లామిక్ బోధనలను అందించేందుకు కృషి చేయాలని కోరారు.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609